Registered No. 1118

నిడివత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO,

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 13-12-41 శనివారము MADRAS, SATURDAY DECEMBER 13, 1941 ★ No. 251

టెండరులు

అనకాపల్లి - చిట్టివలసరోడు 47/0

నుండి 55/0 వరకు 2 అం॥ముల మందమున బిటుమెన్ సెమిగ్రౌట్ వేయుటకు సీల్డు టెండర్లు 6-1-1942 సాయంత్రము 5 గం॥ల వరకు దిగువ సంతకము చేసినవారిచే తీసికొనబడును. అంచనా మొత్తము రు 96,000/-లు. మిగతా వివరములకు టెండరు డాక్యుమెంట్లకు వ్రాయుడు.

డిస్ట్రిక్టుబోర్డు యింజనీర్,
విశాఖపట్టణము-సౌత్, మహారాణిపేటపోస్టు

గుంటూరుజిల్లాబోర్డు ఇంజనీరు ఆఫీసు

కర్నూలు-గుంటూరు రోడు, గ్రేటు నార్తరన్ ట్రంకు రోడులకు 1942-43 సం॥కు మెయింటెనెన్స పనులకుగాను రిజిస్టర్డు కంట్రాక్టరుల నుండి 22-12-1941 మధ్యాహ్నము 2 గంటలవరకు దిగువ సంతకముచేసినవారిచే సీల్డు టెండర్లు తీసికొనబడును. వివరములకు, గుంటూరు డిస్ట్రిక్టు బోర్డు యింజనీర్ ఆఫీసు మేనేజరుగారికి వ్రాసుకొని ఆఫీసు పని రోజులలో ఆఫీసునందు తెలిసికొనవచ్చును.

(సం) పి. యస్. బార్బోజ,
డిస్ట్రిక్టుబోర్డు యింజనీర్, గుంటూరు.

అనంతపూరు మునిసిపాలిటి

ఈ మునిసిపాలిటీలో సుమారు 77,600 చదరపు టడుగులుగల పోస్టు ఆఫీసురోడు, రైల్వే క్రాసురోడు, రైల్వే ఫీడర్‌రోడ్లకు బిటుమెన్ సెమిగ్రౌట్ పై భాగమున వేయుటకు 5-1-42 సాయంత్రము 4 గం॥ లోగా కమీషనరుకు చేరులాగున సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అంచనా మొత్తము రు 11,700/- లు. స్పెసిఫికేషనులు వగైరా ఆఫీసు పనిచేయు దినములలో ఆఫీసునందు మధ్యాహ్నము 2 గం॥ల నుండి 4 గం॥లకు వరకు చూచుకొనవచ్చును. టెండరు డాక్యుమెంట్లు సెట్టు 1 కి రు 5/- ల వంతున సప్లయిచేయబడును. సదరు మొత్తము యే సందర్భములందును వాపసు యివ్వబడదు.

అనంతపురం
మునిసిపల్ ఆఫీసు, } కమీషనరు.
12-12-1941.

గోదావరిజిల్లాకు చెందిన నూజివీడు, యేలూరు, గుడివాడ, కైకలూరు, భీమవరము సెక్షనుల పర్మనెంటు వే సెక్షనులతో చేరి బెజవాడ - మచిలీపట్టణము, గుడివాడ - భీమవరము, నిడదవోలు - నరసాపురం బ్రాంచీ తో సహా బెజవాడ (మినహా) నుండి తాడేపల్లిగూడెం (సహా) వరకు గల దూరమునకు మెయిన్ టెనెన్సు కాంట్రాక్టుకుగాను ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీర్ గారిచే టెండర్లు కోరబడుచున్నవి.

2. ఒక్కొక పర్మనెంటు వే సెక్షనుకు విడివిడిగా రేట్లు తెలుపవలెను. అయితే యావత్తు దూరమునకు రేట్లు ఒక కంట్రాక్టుగా పంపవచ్చును. పైన తెలిపిన సదరు దూరములో ఒక భాగమునకు మాత్రమే పంపు టెండర్లు విచారింపబడవు.

3. టెండర్లు నిర్ణీత ఫారములపై పంపవలెను. సదరు ఫారములు ప్రతి పూర్తి టెండరు ఫారమునకు రు. 5/- (అయిదు రూపాయలు) వంతున చెల్లించి చీఫ్ యింజనీరుగారి ఆఫీసులో తీసికొనవచ్చును. టెండరులు యీ ఆఫీసులో 7-1-1942 మధ్యాహ్నము 12 గం॥ల లోపుగా చేరునట్లు పంపుకొనవలెను. నిర్ణీత ఫారము మీద లేని టెండర్లు విచారింపబడవు.

ఇంకను యుద్ధంపూర్వపుధరలే

సర్వర్, వారం దినములలో తిరిగి పంపినచో డబ్బు వాపసు. స్విస్ మేడ్ 5 సంవత్సరములు గ్యారంటీ. సరియైన టైము నూపును. నికెలిన్ లేక బైల్వే రజస్ లేటర్ గడియారము రూ. 3/8- శ్రేష్ఠమైనది. రూ. 4/8- మేలైనరకపు చేతి గడియారము రూ. 5/8- 18 కార్టు గోల్డు ప్లేటెడ్ రూ. 6/8- లేడీ వైజు రూ. 7-0-0. రోల్డుగోల్డు రూ. 8/- టాన్నీపేష్ రూ. 9/8- శ్రేష్ఠమైనది. రూ. 10-8-0 ; 10 సంవత్సరములు గ్యారంటీ 7 జాయిల్సు గల, రోల్డుగోల్డు రూ. 12/-శ్రేష్ఠమైనది. రూ. 14-0-0 పోస్టేజి-/10/- యే మూడింటికైనా ఒకేసారి ఆర్డరిచ్చిన పోస్టేజి ఉచితము. వ్యాపారులకు ఉచితము.

H. DAVID & Co.
P. B. No 11424 (A. D.) Calcutta

అమ్మకము

రాజమండ్రి తాలూకా, కొత్తపల్లి, కృష్ణుని పాలెం గ్రామములలోని య॥ 60 ల పల్లపు, మెట్టభూములు అమ్మబడును. వివరములకు బాక్సు నెం. 1262, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

బహిష్టు-

గర్భధారణము ఏకారణంవల్లనైనను ఆగిపోయిన "కుమారి" బాగుగా పని చేయును. కొలదిగంటలలోనే గుణమిచ్చును. పోస్టేజితో రూ. 3/- ఇంగ్లీషులో వ్రాయుడు.

MRS. P. DEVI, F. D. S. (A P.) Chandikolla (Russa) Tollygunge, Calcutta.

-:జాతక ఫలములు:-

జననతేది జననకాల ఘడియలుగాని యించుమించుగా ప్రస్తుత వయస్సుతో 2అర చేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు; కళత్ర సుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదను. ప్రశ్నలకుగాని 1 సం॥ వరకు మాసవారీ ఫలములకుగాని రు 1/4 అగును.

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము.
(వయా) తణుకు. తూర్పుగోదావరిజిల్లా.

టి. జి. మార్కు- ఇంగువ

కుటుంబము లన్నియు విందుమాదిరి ఆనందముగా భోజనములను చేయుచున్నారు. మీరుగూడ యేల చేయగూడదు ? నేటినుండియే వాడుడు.

మైసర్ TG యింగువ

1 కా, ½ కా, ¼ కా, 1 శేరు, 1 పలం ప్యాకింగులలో వర్తకు లందరివద్ద దొరకును.

వల్లభదాస్ తేజ్‌పాల్,
మద్రాసు.

బ్లడ్ - విటా

శ్రేష్ఠమైన టానిక్
రక్తము శుద్ధపరచును
∴

వెలలు :
8 ఔన్సులబుడ్డి రూ. 1-8-0
16 ఔ॥ల బుడ్డి రూ. 2-12-0

అధ్యక్షు మధురబాబూస్
మెడికల్ రీసర్చి లేబొరేటరీ,
పి. 23, సెంట్రల్ ఆవెన్యూ,
కలకత్తా.

ఇమిస్టులు, డ్రగ్గిస్టు లందరివద్దను దొరకును.
మద్రాసు ప్రసిడెన్సీ, హైదరాబాదు, మైసూరు, తిరువాన్‌కూరు, కొచ్చిన్, పుదుక్కోట, స్వదేశ సంస్థానములకు, సోల్ రిప్రజంటేటివ్‌లు.
కె. రాంసన్ అండ్ కో., (1916), మద్రాసు.
పోష్టు బాక్సు నెం. 535, మద్రాసు.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ది సౌత్ ఇండియా కార్పొరేషన్, (మద్రాసు), లిమిటెడ్.
80, తంబుచెట్టి వీధి,
మద్రాసు.

ప్రకటన

ఆనంద్ బ్రదర్సు,

334, తంబుచెట్టివీధి, జి. టి. మదరాసు.

సంతోషపూర్వముగా తెలియపరచు నదేమన, వారు

మెట్టూర్ కెమికల్ అండ్ యిండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్.

మెట్టూర్ డాం,

వారిచే తయారుచేయబడు ప్రొడక్టులకు ఆంధ్రజిల్లాలలో సోల్ డిస్ట్రిబ్యూటరులుగా నియమింప బడియున్నారు.

"కావేరి" బ్రాండ్, కాస్టిక్ సోడసాలిడ 96% శుభ్రమైనది, బ్లీచింగ్ పౌడరు స్టాండర్డు క్వాలిటీ (27-30% క్లోరీను కలది) దొరకును.

"కోటా" పద్ధతిలో సరుకు సప్లయిచేయబడును.

ఆనంద్‌బ్రదర్సు, 334, తంబుచెట్టివీధి, మద్రాసు.

ఫౌలర్ - శాండర్స్ హెవీ డ్యూటీ డీసెల్ ఇంజను

బలిష్ఠమైనవి
వరుసగా హెవీ డ్యూటీకి
పనికివచ్చునట్లు ప్రత్యేకముగా
తయారు చేయబడినవి.
తక్కువ ఖర్చుతో
పనిచేయును.
యెక్కువ శ్రద్ధ
తీసుకొనవలసిన
అవసరము లేదు.



పంపింగు ప్లాంటులు
రైస్ మిల్లు
పిండి మిల్లు
ఆయిలు మిల్లు
వగైరా
నడుపుటకు
ఉపయోగపడును.

సోల్ యేజంట్లు:- మార్షల్ సన్స్ అండుకో, (ఇండియా) లిమిటెడ్.,
మార్షల్స్ బిల్డింగు మెకానికల్ అండ్ యెలెక్ట్రికల్ ఇంజనీర్లు. మదరాసు.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

మేనేజింగ్ ఏజంట్లు: మార్టిన్ అండ్ కో, 12, మెకన్ రో, కలకత్తా.
మద్రాస్ ఆఫీసు: 337, తంబుచెట్టి వీధి, బెజవాడ ఆఫీసు : బెసెంట్ రోడ్డు.

శ్రీ సంజీవనీ ఆయుర్వేద ఫార్మసి, (రిజిస్టర్డు)
హెడ్డాఫీసు:—భీమవరం.
సుప్రసిద్ధ ఆయుర్వేదబౌషధములు లభించును
క్యాటలాగు వుచితము.

యుద్ధమునకుముందు ధరలు

ఫ్యాన్సీ లివర్ గడియారం రూ. 3/8, దృఢమైన యంత్రము, సరియైన కాలమును చూపును. 6 సంలు గ్యారంటీ. నచ్చకపోయినచో గడియారం తిరిగి తీసుకొనబడును. వెల రూ. 3-8-0, శ్రేష్ఠమైనది రూ. 4-8-0, శ్రేష్ఠమైన నేటి గడియారము రూ. 5-8-0, గోల్డెన్ రూ. 6-8-0, లేడీ వేచ్ రూ. 7-12-0, రూ. 9-8-0. అలాంటివి గలవి. రు. 12, రు. 15 పోస్టేజి అ॥ 10, మూడింటికి ఒకే పద్యాయము ఆర్డరు యిచ్చిన పోస్టేజి ఉచితము.

EMPRESS TRADING CO,
(A.W.) Post Box No.6744, Calcutta

మహాఖిందార్ధకలేహ్యం

అజీర్ణము పైత్యము వాంతులు మొ॥వాటిని హరించి తీర్ణశక్తినికలిగించును. 16తు॥డబ్బి రు 1 వి. పి. రు 0-7-0 పి. శ. ఏ. అండు కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

కుష్టు, బొల్లి వగైరా

మేహ పుచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా

కంటిపొరకు, ఇతర కంటిజబ్బులకు గ్యారంటీగా పనిచేయు డిగన్స్ "బిక్యూర్" (రిజిస్టర్డు) మందుతో వాటి దూరుదును. ఎట్టి అపాయము లేదు. శస్త్రచికిత్స లేకుండా లక్షలాది ప్రజలకు నమ్మకంగా నిచ్చినది. కచ్చిత గుణమిచ్చును. పరుండల్యాలకు తగినది. ధర రు. 2/- పోస్టేజి అ. 10/-

KAMALA WORKS,
PANCHPOTA, Bengal. (A. P.)

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసి
హెడ్డాఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద బౌషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కేటలాగు ఉచితము.

ఈ సులభమార్గమున
అజీర్ణం పోగొట్టుకొనుడు

కొన్ని Bisurated Magnesia బైసురేటెడ్ మగ్నీషియా మాత్రలుగాని, పొడిగాని యీకర్కశమైన అజీర్ణవ్యాధిని కడుపు నొప్పి వాతమును త్వరగాను, సులభముగాను మాన్పును.

Bisurated Magnesia బైసురేటెడ్ మగ్నీషియా మీరు తిను ఆహారమును పులుపుజేయును మీ కడుపులు వాయువుతో నింపు అధిక ఆమ్లమును పోగొట్టును. Bisurated Magnesia బైసురేటెడ్ మగ్నీషియా మీ కడుపులోపలి ప్రక్కలను బాగుచేసి జీర్ణశక్తి నిచ్చును. Bisurated Magnesia బైసురేటెడ్ మగ్నీషియా వెంటనే సమస్తమైన కడుపునొప్పులను పోగొట్టును. ఇంకొకటి మీకు ఇదంతయు జేయదు. ఇంత త్వరలో నివారించదు. Bisurated Magnesia బైసురేటెడ్ మగ్నీషియాను నేడే మీ బజారు వర్తకులవద్దనుంచి తీసుకొనుడు.

బైసురేటెడ్ మగ్నీషియ

అమ్మకమునకు

ఆస్థిబిలువ రమారమి రు 3,000/- మాపమునకు అద్దె రు 18 లేక 20 ఏవిధమైన తాకట్లులేవు. వివరములకు బాక్సు నెం.1278 C/o ఆంధ్రపత్రిక, మదరాసు.

ఉచితము

ప్రపంచవిఖ్యాతులైన ప్రొఫెసరు "జైమిని" గారిచే మూడు ప్రశ్నలకు జవాబు ఉచితముగా వ్రాసిపంపబడును రు. 0-4-0 పో॥ బిళ్లలు జవాబుకొఱకు పంపవలెను. • •

దంతుర్తి నరసింహమూర్తి,
తుని, (M. S. M)

సి. జి. యస్. గ్యాస్ జెనరేటర్లు

ఈ మా జెనరేటరు మద్రాసు గవర్నమెంటువారిచే సర్టిఫై చేయబడి అప్రూవు కాబడియున్నది. కావలసినవారు త్వరగా మాకు ఆర్డరు యిప్పించవలయును. పూర్తివివరములకు యీ క్రింది అడ్రసుకు వ్రాయవలయును.

పి. గోవిందరాజ్ అండ్ సన్సు,
గుంటూరు (S. I)



SELLER'S LOTUS HONEY

సెల్లర్సు లోటస్ హనీ

కంటిజబ్బు లన్నింటికీ, కాటరాక్టు, పైరేసు అమోఘమైన చికిత్స. కమిష్టు లందరివద్ద దొరకును. పుస్తకము ఉచితము. అనుకరణములు జాగ్రత్త—సెల్లర్సునే కొనుడు.

స్పెన్సర్ అండ్ కో, లిమిటెడ్., మద్రాసు.

క్రొత్తకోకము - 64 చిత్రపటములతో 302 పేజీలు గల పద్దపుస్తకము ధర 1/-పోస్టుఖర్చులు అ. 5. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు గలవు.

మహారాజ బుక్ డిపో,
18, నీటు, జి. టి. మద్రాసు.

---

50 సంలుగా ప్రఖ్యాతి చెందిన

మదనమంజరి స్నాత్రులు

ధారుఢీణత, స్వప్నస్థలితము, పిటికెఉత్కృష్టమైన గుణమును ఇచ్చి రక్తమును, వీర్యమును అధికపరచును రు.1

మదనమంజరి ఫార్మసీ, సైదాబాదు, నుదకాడు.

గుంటూరు ఏజంట్లు:—లక్ష్మి మెడికలు స్టోర్సు.
గుత్తి వీరంట్లు:—పి. ఆర్. రాజులెట్టి.
కడప ఏజంట్లు:—గుప్త మెడికలు స్టోర్సు.
యుడికి : గంగవరం వెంకటరత్నంచెట్టి.

ఆంధ్ర బ్యాంకు
లిమిటెడ్.

ఫిక్సెడ్ డిపాజిట్లు

3 మా॥ నుండి 6 మా॥ 3%
7 మా॥ నుండి 12 మా॥ 3½%

వడ్డీ చొప్పున తీసుకొనబడును.

ఇతరవివరములు, హెడ్ ఆఫీసుకుగాని, బ్రాంచీలకుగాని వ్రాసిన తెలుసుకొనగలరు.

నోటీసులు

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో
శ్రీకాకుళం సబుకోర్టు S. C. 36/41,
సబుకోర్టు S. E. P. 250/41.

ప్రాముఖరు వాది:—మున్న వెంకుబాయమ్మ.
అసలు వాది:—మయిలపల్లి శ్రీరాములు.
ప్రతివాదులు:—కాశి పల్లేటయ్య వగైరాలు.
ప్రతివారులకు:—కాశి పల్లేటయ్య, 2 యం. రామస్వామి.

ఈనెంబరు అసలువాది ప్రతివాదులపైని పాండిచ డిక్రీ తాలూకు పైకం ప్రాముఖరువాదివల్ల, అసలువాది చుట్టుగారి డిక్రీ ప్రాముఖరుచేయడమైనది. సదరు డిక్రీ ప్రాముఖరువాదివారు ప్రాముఖరు భాగువర్పించుమని కోరుచూ పిటీషను దాఖలైతే 6-1-42 వ తేదీ వాయిదా గనుక అవాంతి పిటిషను అక్షేపణకు ఉత్తరువునిచ్చేటట్లు ఆజ్ఞలిచ్చుటకు తెలియచేయుచున్నాము.

శ్రీకాకుళం, 11-12-41. | M. B. S. PRASADA RAO, Advocate for T. D. H

శ్రీకాకుళం సబుజడ్జి కోర్టులో
A. S. 47/41

అప్పీలెంటు:—సురునాథ సాంత్ర.
రెస్పాండెంట్లు: దాసరథి మహాపాత్రోవగైరా (4) నిమ్మి పట్నాయకు, (5) కొంబరు పట్నాయకు

సోంపేట డి॥ము॥ కోర్టు OS 211/20 EP 690/35 E A 28/39 రు ఆర్డరు మీద అపెలంటు అను వానివల్ల అప్పీలు యిచ్చుకోబడి విమర్శనకు 12-1-42 పగలు 11 గం॥లకు యీకోర్టులో వాయిదా పడినదని తెలుసుకొనేది.

11-12-41. శ్రీకాకుళం, | N. K. PATNAIK, Vakil for appellan

రాజమండ్రి సబుకోర్టులో
S. C. 79/1941

వాది:—నిడమర్తి నరసింహుగారు సా॥ మద్రాసు.

ప్రతివాది:— అల్లూరి వెంకట్రాజుగారి కొడుకు విశ్వేశ్వరరాజు సా॥ చినకాపరి వరం శివారు. వేలూరి వెంకట్రామయ్యగారు బంగళాపద్ద.

సదరు సంబరు వాదిగారు ప్రతివాదిపైన రు. 775-10-0 లకు దావా దాఖలు చేసినారు. సదరుదావా 16-1-1942 తేదికి వాయిదా వేయబడినది. సదరు దావాలో ఆక్షేపణ వున్నయెడల సదరు వాయిదా తేదిని కోర్టుకు హాజరై కోర్టువారితో మనవి చేసుకోవలయును అట్లు హాజరు కానియెడల సదరు తేదిని ప్రతివాది పరోక్షమందు వాదిగారికి దావా ప్రకారం డిక్రీ యివ్వబడును.

నిడమర్తి వెంకట్రామయ్య,
వాదితరఫు కౌన్సెల్, రాజమండ్రి.

శ్రీ కాకుళం సబార్డినేటుజడ్జి కోర్టు
A S. 42/41

అప్పీలెంటు:—శ్రీ విజయనగరం యెస్టేటువారు.

రెస్పాండెంట్లు —గొలివి అశిరినాయుడు వగయిరా.

18 తేజోమూర్తుల వెంకటజోగమ్మ, 19 తేజోమూర్తుల సుబ్బారావు, 20 దొడ్ల సూర్యనారాయణ అనేవార్కి.

1940 సంవత్సరము, నవంబరునెల 25 తారీఖున పార్వతీపురం కోర్టువారు చేసిన O. S. 621/36 మీద అప్పీలు.

ఈ వ్యాజ్యములో పార్వతీపురం డి॥ము॥కోర్టు O.S. 621/36 రు డిక్రీమీద అప్పీలెంటు అను వానివల్ల అప్పీలు యిచ్చుకోబడి యీ కోర్టులో రిజిస్టరు చెయ్యబడిన దనిన్ని యీ అప్పీలును విమర్శచేసే కొరకు 1942 సంవత్సరము జనవరినెల 12 తారీఖున 11 గంటలకు యీ కోర్టువారు నిశ్చయించి వున్నారనిన్ని తెలుసుకోవలసినది.

నీ పక్షమయి నీవుగాని, నీ ప్లీడరుగాని, యీ అప్పీలులో నీ నిమిత్తము ప్రవర్తించేటట్టు న్యాయశాస్త్రమువల్ల అధికారము కలగచెయ్యబడ్డ మరియే మనిషిగాని, హాజరు కానియెడల, యీ వ్యాజ్యమును నీ పరోక్షమందు విమర్శచేసి తీర్పు యివ్వవచువును.

మరిన్ని సదరు తారీఖుకుముందే జారీ చేయుటకు పైవిలాసము దాఖలుచేయనియెడల, నీవు హాజరులేనటుగా యీ అప్పీలు విచారించబడి తీర్మానించబడునని తెలియచేయడమైనది.

శ్రీకాకుళం 8-12-41 } (Sd) బుర్రాశంకరశాస్త్రి అప్పీలెంటుతరపు వకీలు.

కలరు కుంకము

సరస్వతి:— లక్ష్మమ్మగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీ మొహంలో కనిపిస్తున్నదే! ఏమిటమ్మా అది.

లక్ష్మమ్మ:—ఔనమ్మా! ఏమంటారా! పెన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారి కొట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంచేత ఆకళ!

సరస్వతి:— ఆకలర్ కుంకుమ ఎక్కడ దొరకును ?

లక్ష్మమ్మ:— టి. గురుస్వామి శెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

బళ్లారి పురపాలక సంఘము

—(o)—

బడ్జెట్ సమావేశము

6 సభ్యులు లేచిపోవుట

(స్వకీయవిలేఖరి)

బళ్ళారి, డిసెంబర్ 12:—

బళ్లారి పురపాలక సంఘ సమావేశము చేర్మెన్ డి. ఎ. రవూఫ్‌గారి అధ్యక్షతన గత బుధవారము జరిగినప్పుడు, బడ్జెటు చర్చను 1 వారమువరకు వాయిదావేయవలెననెడి కోరికను చేర్మెన్‌గారంగీకరించనందున, జి. తిమ్మప్ప, ముండ్లూరి గంగప్ప మొదలగు 6 మంది సభ్యులు సభలోనుండి లేచివెళ్లిరి.

సభ్యులు బడ్జెటు అంచనాలను పరిశీలించుటకై కనీసము ఒక్క వారమైన గడువొసంగవలెనని తిమ్మప్పగారు కోరిరి.

ప్రభుత్వ ఉత్తరువు ప్రకారము డిసెంబరు 15 వ తేదీలోగా బడెటును ప్రభుత్వమునకు పంపవలెగాన, వాయిదా వేయుటకు వీలులేదని చేర్మెన్‌గారు సమాధానమిచ్చిరి.

సదరు ప్రభుత్వపు టుత్తరువును చూపవలెనని తిమ్మప్పగారు కోరిరి; దానికొరకై వెతుకుట ప్రారంభమయ్యెను కాని వెంటనే కనుపించలేదు.

ఇంతలో చేర్మెన్‌గారు బడ్జెటును ప్రవేశపెట్టిరి. తిమ్మప్పగారు బడ్జెటును వాయిదా వేయవలెనని తీర్మానమును ప్రతిపాదించిరి.

అబ్దుల్ రహీమ్‌గారు బలపరచిరి.

కాని తీర్మానమును ఓటుకుపెట్టకముందే, తిమ్మప్పగారు సభలోనుంచిలేచి అయిదుగురు ఇతర సభ్యులతో వెళ్లిరి; వీరిలో రహీంగారు లేరు.

తిమ్మట బడ్జెటు చర్చ సాగెను.

1941-42 రినైజుడు బడ్జెటులో రూ 44,010 లోటుకలిగెను. దీనిని భర్తీచేయుటకై ప్రభుత్వమువారినుండి అవ్వక్రింద రూ 45,000 లెక్కకు తెచ్చుకొనబడెను. ఇది కూడా అట్టప్రకారము చాలదుకాన, రూ 55,000 లను అప్పుగా ఇవ్వవలెనని ప్రభుత్వమువారు కోరబడిరి.

పురపాలక కోశ పరిస్థితులు చాలా శోచనీయముగా నున్నవనియు, ప్రజోపయోగకరములైన పెక్కుపనులు (రోడ్డుమరమ్మతు; మలేరియా నిర్మూలము; పరిశుభ్రత మొలి) చాల భాగము ఇందువలన సాగుటలేదనియు, కావున ముందుముందు ఖర్చు తగ్గించు, ఆదాయమును హెచ్చించు సూచనలు పరిశోధింపబడుననియు చేర్మెన్‌గారు తెలిపిరి.

పురపాలకోన్నత పాఠశాలలో కమ్మర్షియల్ తరగతులను మరల పెట్టుటకును, ఫిజిక్సు, కెమిస్ట్రీతరగతులపైనను దీనిపైనను విద్యార్థికి రూ. 2టరమునకు ప్రత్యేకరుసుము విధించుటకును తీర్మానింపబడెను.

శ్మశానవాటికలన్నిటిలో దీపములను పెట్టుటకు తీర్మానింపబడెను.

కొలుబజారులో యూనానీవైద్యశాలను తెరచుట కంగీకరింపబడెను.

పెనెప్పబడిన క్రొత్తసవరణలతో బడ్జెటంగీకరింపబడెను.

బళ్లారి రథోత్సవ సందర్భమున జరిగెడి పశుప్రదర్శనకు రూ 100 విరాళము మంజూరయ్యెను.

హిందూపురము కౌన్సిలువారి గృహనిబంధనావళి సవరణను బలపరచుచూ మరొక తీర్మానము జరిగెను.

సమావేశము ముగిసిన పిమ్మట, బడ్జెటు లేదీ నిర్ణయించెడి ప్రభుత్వ పుటుత్తరువు కనుగొనబడెను. అందులో బడ్జెటును పంపవలసిన తేదీ చేర్మెన్‌గారు సమావేశములో తెలిపినట్లు 15 వ డిసెంబరు కాక, ఆ నెల మొదటి తేదీ అని ఉండెను.

మార్కాపురం రైలుప్రయాణికుల సంఘం

(స్వకీయవిలేఖరి)

డిసెంబరు 5:— నిన్నటిసాయంకాలము 6½ గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రాతిపలకల పరిశ్రమావరణమున స్థానికరైలుప్రయాణికుల సంఘసభ్యులసమావేశము శ్రీ సన్నిధి కృష్ణయ్యశ్రేష్ఠిగారధ్యక్షతను జరిగెను. అందు జరుగు సంవత్సరమునకు జనాబు పి. యం. మహబూబ్‌జేగ్ సాహేబు (పురపాలకోపసంఘాధ్యక్షులు) గారు అధ్యక్షులుగను, శ్రీ పాలువాది వెంకటచెన్నయ్యగారు ఉపాధ్యక్షులుగను, శ్రీ సన్నిధికృష్ణయ్యగారు కార్యదర్శులుగను, శ్రీ కె. యల్. నరసయ్య గుప్తగారు సహాయకార్యదర్శులుగను శ్రీ వి. సి. అల్లూరయ్యగుప్తగారు కోశాధికారులుగ నుండుటకు తీర్మానించిరి. ఈసందర్భమున కర్నూలుజిల్లా రైలుప్రయాణికులసంఘ ప్రధానకార్యదర్శులు శ్రీ యం. వి. యస్. గుప్తగారు హాజరయిరి.

అనంతపురం మునిసిపాలిటీ

1942-43 బడ్జెటు ఆమోదము

(స్వకీయ విలేఖరి)

అనంతపురము, డిసెంబరు 12:—

అనంతపురము మునిసిపాలిటీవారి 1942-43 సంవత్సరము బడ్జెటు ఎస్టిమేటు ప్రకారము సంవత్సర ప్రారంభమున 11,808 రూపాయిలవతో ప్రారంభమై 1,30,882 ఆదాయమున్ను 1,55,250 రూపాయిల ఖర్చుతో 18,500 రూపాయిలు లోటుచూపబడి యుండెను. తత్ఫలితముగా ఇండ్లపన్నులు హెచ్చించవలెనని సూచింపబడి యుండెను. కాని కౌన్సిలువారు సుమారు నాలుగైదు మీటింగులలో ఆ విషయమును చర్చించి కడకు అనేక విధములగు ఖర్చులలో సుమారు రూ 21,228 లు తగ్గించుటకు నిన్నటిదినము జరిగినసమావేశములో తీర్మానించుకొనిరి. అందువల్ల బడ్జెటు లోటులేకుండా సుమారు మూడువేలరూపాయల నిలువ చూపబడెను.

తగ్గించిన ఖర్చులలో ముఖ్యమైనవి లెక్కసర్వే. రోడ్డుగ్రాంటులు మొదలగునవి కలవు. హైస్కూలు బీదవిద్యార్థుల కిచ్చుచుండు స్కూలుఫీజు రిమిషన్ నిల్చివేయబడెను ఇవన్నియు తగ్గించికూడ ఒకపార్కు నిర్మించుటకు మూడువేలరూపాయలు ప్రత్యేకింపబడెను.

ఇట్టి ఆర్థికపరిస్థితివల్ల, ఉద్యోగులకు ఇరువరలో మంజూరుచేసిన డియర్‌నెస్ అలవెన్సు తీర్మానము కార్యరూపములో పెట్టకుండ నిలుపుదలచేయబడెను. ఎలెక్ట్రికల్ ఎంజినియరు ఆఫీసుకు కావలసిలిబ్బందిఖర్చు కొట్టివేయబడెను. యుద్ధ పరిస్థితులవల్ల ఏర్పడిన ఆర్థికావస్థ జీవితావసరం వస్తువుల ధరలు పెరుగుటవల్లను ఏర్పడిన పరిస్థితులను గమనించి పన్నులు హెచ్చించుటకు సాధ్యములేనందున మునిసిపల్ కౌన్సిలువారు ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ బడ్జెటును అంగీకరింపవలసినదిగా ప్రభుత్వమును కోరుచు తీర్మానింపబడెను.

నెల్లూరు పరిస్థితులు

నెల్లూరు, డిశంబరు 12:—

నిన్న జిల్లాపరిషద్దు బంగారుపనిచేత పూనూరు మన్నారయను, మహమ్మదీయులు తరుముకొని తలమీద కొట్టినారని తెలియుచున్నది.

ఈదినం ఉదయము 11 గంటలప్పుడు నుడ్డలవ్యాపారంచేసే కళరరాంలాలాగారి తమ్ముడు ఈశ్వరదాసులాలాగారు నెల్లూరు కుమ్మరవీధిలోయుండే తమయిల్లును చూడడానికిపోగా అచ్చట మహమ్మదీయులు ఆతనిని బలమైన గాయములు అయ్యేటట్టుగా కొట్టినారట. అతను అస్పత్రికిపోయి చికిత్స చేయించుకుంటున్నాడు. యీవిషయం పోలీసు రిపోర్టుచేసినారట. (స్వ. వి.)

నెల్లూరు బాధితులకు సహాయము

ఆంధ్రదేశ హిందూ మహాసభ కార్యదర్శి విజ్ఞప్తి

బెజవాడ, డిసెంబరు 10:—

నెల్లూరులో హిందూ మహమ్మదీయ సంఘర్షణమువల్ల పెక్కుమంది హిందువులు ఇండ్లు ధనము కోల్పోయి పెక్కుబాధనను భవించుచున్నారనియు వారికితగు సహాయము చేసుటకు హిందువులధర్మ మనియు ఉదారవంతులు ధనరూపముగ గాని పదార్థరూపముగ గాని విరాళములను నెల్లూరు హిందువుల సహాయ కమిటి అధ్యక్షుడు శ్రీ పైడా సుబ్బరామయ్యగారి పేరట పంపవలయునని ఆంధ్రదేశ హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి పెద్దాపోలు సూర్యనారాయణరావుగారు కోరక విజ్ఞప్తి గావించుచున్నారు.

పులివెందుల తాలూకా రైతుసంఘం

ఈ సంఘమునకు అధ్యక్షుడుగ వై. బి. కొండారెడ్డిగారు ఎన్నుకొనబడిరి.

పి. పెంకటరెడ్డి కార్యదర్శిగాను, ఉపాధ్యక్షులుగ శ్రీ రామకృష్ణారెడ్డిగారును, సంయుక్త కార్యదర్శిగ నుంకు రామసుబ్బయ్య ఎట్టిగారును ఎన్నుకోబడిరి.

కార్యనిర్వాహక వర్గమును ఎన్నుకోబడెను (ఉ. వి.)

పాట్నా మాజీ మంత్రికి శిక్ష

పాట్నా, డిశంబరు 12:—

సత్యాగ్రహమునకై 1 సం॥ శిక్ష అనుభవించి యిటీవలనే వెళ్లవలికి వచ్చిన బీహారు మాజీమంత్రి చౌదరీగారు మరల సత్యాగ్రహము చేయగా ఇండియన్ డిఫెన్సు రూల్సు క్రింద అరెస్టుచేసి 1 సం॥ కఠినశిక్ష 500 రూపాయలు జరిమానా లేక మరి 4 మాసములు శిక్ష విధించిరి. (అ. ప్రె)

జెంషెడ్పూరు ఉక్కుపరిశ్రమ

వైస్రాయి పనివారలవ్రశంస

జెమ్షెడ్పూరు, డిసెంబరు 12:—

జెమ్షెడ్పూరులోని తాతా ఇనుము ఉక్కుఫ్యాక్టరీల ఉద్యోగీయుల సమావేశంలో నేడు వైస్రాయి యుపన్యసించి యీ క్రింది విషయములను చెప్పెను:—

నేడు "ఇనుము" "ఉక్కు", యీ రెండున్ను తారకమంత్రంలాగు జరిపించవలసిన మాటలుగా ఉన్నవి. వీని మూలంగానే యుద్ధంలో జయం పొందగలం. వానిమూలంగానే భారతదేశములో ఫ్యాక్టరీలు పరిశ్రమలు ఉత్తరత్ర అభివృద్ధికావలసినవై యున్నవి. ఇక్కడ యీ ఫ్యాక్టరీలో జరుగుచున్న పనులను నేను చూచినాను. ఇటువంటి గొప్ప యంత్రాగారములో పనిచేయుచున్నందుకు మీరందరూ ఉప్పొంగవలసినదే.

ఇటువంటి ఫ్యాక్టరీల విషయంలో సైనికులు ఎంత ఆస పెట్టుకొని ఉంటారో అది కూడా మనము గమనించాలి. గత ఆయిరోపా సంగ్రామంలో జర్మనులు ఆయుధాలు ఎక్కువగా తయారుచేసి చాలా తయారు మీద ఉన్నారు. మన పోల్జన ఒక్కసారి ఫిరంగి కాల్చేసరికి శత్రువులు నూరు ఫిరంగులు కాల్చేవారు. మనపటాలములు పది ఫిరంగిమోటార్లతో బయలు దేరితే శత్రువులు వంద ఫిరంగిమోటారులతో ఎదిరించేవారు. కాని యిప్పుడు ఆయుధసామగ్రిని మనం కూడా అపారంగా ఉత్పత్తిచేయగల్గుతున్నాము. మనం తయారుచేసే ఆయుధాలు ఎంత సమర్థమైనవి తయారుచేస్తామో, రణరంగంలో వానిని ఉపయోగించేసోల్జర్లు అంత ధైర్యంగా అంతసమర్థంగా పోరాడగల్గుతారు. ఈ ఆయుధాలను అతివేగంగా అత్యధికంగా మనం మనసైనికులకు సప్లయి చెయ్యాలి.

ఈయుద్ధంలో ఇప్పటికే రమారమి 10 లక్షలటన్నుల ఉక్కు సామానులను, రైలుపట్టాలను, రేకులను, ఖడ్గాలను యుద్ధావసరములకై ఇక్కడ నుంచి రవాణా చేయుచున్నాము. ఈ యుద్ధావసరములకు ప్రత్యేకమైన ఒక రకం ప్రశస్తపు ఉక్కును తయారు చేయవలసియున్నది. అటువంటిది యీ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్నారు. మీరు అందుకు కావలసిన రసాయన పరిశోధనలు చాలా దివ్యంగా చేస్తున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యంలో ఉన్న లోహపరిశోధనాలయాలలో యిది చాలా గొప్పది. అనేక యంత్రములచక్రాలు తివేగంగా తిరుగునప్పుడు అగిపోకుండా చాలా గట్టి ఉక్కుతో ఆ చక్రాలను తయారుచెయ్యాలి. అటువంటి చండవేగలోహాన్ని కూడా మీరు తయారుచేస్తున్నారు. ఉక్కు బోల్టులకు కావలసిన ఉక్కును, శస్త్రచికిత్సలకు కావలసిన శస్త్రపరికరములకు తుప్పు పట్టరకగాని ఉండకూడదు. అటువంటి ఉక్కు కూడా మీరు తయారుచేస్తున్నారు. యుద్ధం జరుగుచేడే మోటారు శకటాలు ఉక్కుతోకప్పబడి ఉండాలి. అటువంటి శకటములు ఈస్టు ఇండియను రైల్వే వర్కుషాపులలో నిర్మిస్తున్నారు. వారికి కావలసిన ఉక్కును మీరు సప్లయిచేస్తున్నారు. ద్రావకాలు హరించని ఉక్కుకూడా మీరు తయారుచేయుచున్నారు. అట్టి ఉక్కును తయారుచేసే యంత్రాలను కూడా మీరు ఇక్కడే తయారుచేసికొనుచున్నారు. భారతదేశపు అపారమైన లోహసంపదను భారతదేశమే చక్కగా స్వయంసమర్థంగా వినియోగించుకొనగల దని మీరు బుజువు చేస్తున్నారు.

విమానదాడి రక్షణలు

ఇటువంటి పెద్ద యంత్రాగారములమీద శత్రువిమానాలు దాడి పెడలినప్పుడు ఏమాత్రముగా యీ ఫ్యాక్టరీలను రక్షించవలెనో మీరు నేర్చుకొనుచున్నారు. విమాన దాడిరక్షణ భటవర్గముగా మీరందరు తర్ఫీదయితు పొందుతున్నారు. మిక్కిలినమ్రుచి ఈవిషయంలో యితరులుకూడా నేర్చుకోగలరు.

యుద్ధవిధికి జెమ్షెడ్పూర్ గోల్కొండకుండి చాలా కానుకలు సమర్పింపబడినవి. మీ పేరుతో 8 పోరాటవిమానాలు బ్రిటిషు రాయల్ విమానదళంలో చేర్చబడి ఉన్నవి. భారతదేశపు మెట్టసైన్యానికి మీరు 14 పాయుగ కవచశకటములను సమర్పించియున్నారు. మీరు యుద్ధసహాయనిధులలో రమారమి అరకోటి రూపాయాలద్రవ్యం పెట్టుబడి పెట్టినారు.

మీరందరూ యీ యుద్ధములో గెల్చి తీరవలెననే పట్టుదలతో పనిచేస్తున్నారు. మనం తప్పకుండా గెలుస్తాము. కాని, ముందుముందు చాలా కష్టించి పనిచెయ్యాలి.

ఈ ఉక్కు యినుము ఫ్యాక్టరీలలో పనిచేయు మీవల్లనే భారతదేశముయొక్క భవిష్యత్ క్షేమం భవిష్యదభ్యుదయం నిర్ణయం కావలసియున్నది. కాబట్టి మీ రందరూ యీ భాగ్యతను పూర్తిగా గ్రహించి పనిచెయ్యాలి.

యుద్ధరంగంలో ఉన్న సైనికులు మిక్కిలి సమ్ముఖంగా ఉన్నారు. మీరు యిచ్చే ఆయుధాలతోనే వారు శత్రువులను నాశనం చేయగల్గుతారు. (అ. ప్రె)

జపాను యుద్ధము

హిందువుల కర్తవ్యం

సవర్కారుగారి ప్రకటన

బొంబాయి, డిశంబరు 12:—

హిందూమహాసభాధ్యక్షులు లక్ష్మి. సవర్కరుగారు, జపాను యుద్ధంగూర్చి యిట్లు ప్రకటించిరి:—

బ్రిటను అమెరికాలపై జపాను యుద్ధం చేయడంవలన హిందూమహాసభ వైఖరి ఏమీ మారనవసరంలేదు. బ్రిటను; జర్మనీ, ఇటలీ, అమెరికా లెట్లయితే సర్వ మానవకల్యాణోద్దేశములతో కాక, స్వజాతిశ్రేయముల కొరకే యుద్ధంలో దిగినవో జపానుగూడ అట్లే యుద్ధానికి గడంగెను.

ప్రపంచంలో ప్రతీదేశం స్వార్థంకొరకు, స్వలాభంకొరకు పాటుబడుచున్నట్లే, వర్తమాన కాలమునందు భావికాలమునందుకూడ తనకు లాభకరముగనుండే విధానమునే ఇండియాకూడ అనుసరింపవలెను.

అందుచేత హిందువులకు సంబంధించినంతవరకు, దేశరక్షణ నిమిత్తం హిందువులందరు ఇండియా ప్రభుత్వం చేయుచున్న యుద్ధప్రయత్నమునందు హిందువులకు లాభించునంతవరకు రెస్పాన్సిబిలిటీసహకారం చేయవలెను. సైన్యం, నౌకాదళం, విమానదళములందు యుద్ధపరిశ్రమల కర్మాగారములందు చేరవలెను.

యుద్ధావసరము ననుసరించి హిందువులు హక్కులను కాపాడుకొనుటకు బలమునంతశక్తి సంపాదించుటకై హిందూజాతివారు సైన్యంలోను పరిశ్రమలలోనుచేరి అభివృద్ధి గాంచవలెను.

ఇండియాకు ప్రమాదం

జపాను యుద్ధంలో చేరుటవలన బ్రిటను శత్రువులు మన ఇండియాపై వెంటనే దాడి చేయుటకు అవకాశమేర్పడినది. కావున మనకు యిష్టమున్నా లేకున్నా మనయిష్టంతో యుద్ధంనుండి కాపాడుకొనవలసియున్నది. హిందూమహాసభవారు ముఖ్యంగా బెంగాలు అస్సాం హిందువులు సైనికదళాలలో వెంటనే చేరునట్లు ప్రోత్సహించవలెను. (అ. ప్రె)

ఎసెంబ్లీలో సర్దార్ జోగీంద్రసింగు స్థానము

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:—

భారతశాసనసభలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన సమావేశకర్తయగు సర్దార్ జోగీంద్రసింగుగారికి శిక్ష విధింపబడియుండెను. తరవాత ఆయనస్థానమునకు బైఎలెక్షనుగూడ జరిగెను. నేడు ప్రభుత్వమువారు గజెట్టులో నొకప్రకటన గావించుచు బైఎలెక్షను రద్దు చేయుటకుగాని, సర్దార్ స్థానమును పునరుద్ధరించుటకుగాని అధికారులకు వీలులేకపోయినను, సర్దార్‌గారు ముందు భారత శాసనసభకును, స్టేట్ కౌన్సిలు సభకును అభ్యర్థిగా నిలువవచ్చునని తెలుపుచున్నారు. (అ. ప్రె)

సరిహద్దురాష్ట్ర ఖైదీల విడుదల

పెషావరు, డిసెంబరు 11:—

జ్వాలాదాస్, రోషన్‌లాల్ అను యిద్దరు సరిహద్దురాష్ట్ర ఖైదీలను ('ఏ' తరగతివారు) డియోలీ నుండి యిచ్చటికి తీసికొనివచ్చి విడుదలచేసిరి. వీరిపై ప్రభుత్వమువారు కొన్ని నియమములు విధించిరి. ఈ రాష్ట్రమువారు యింకను ఇరువురు డియోలీలో డిటెన్యూలుగా నున్నారు. వీరిలో నొకడు హజారాజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు అబ్దుల్ సలాంగారు. రెండవవారు సరిహద్దురాష్ట్రీయ ఫార్వర్డుబ్లాకు మాజీ అధ్యక్షుడు మియా అక్బర్ షాగారు. (అ. ప్రె)

అ. భా. విద్యార్థుల సభ

పాట్నా, డిశంబరు 12:—

పాట్నాలో క్రిస్టమస్ వారమున జరుగు అ. భా. విద్యార్థులసభకు అధ్యక్షుడుగా మియా ఇష్తికరుద్దీన్‌గారు ఎన్నుకొనబడిరి. (అ. ప్రె)

రాజప్రతినిధి దంపతులు

కలకత్తా, డిసెంబరు 12:—

శ్రీరాజప్రతినిధి దంపతులు ప్రత్యేక రైలులో తాతానగరమునుండి నేటిసాయంకాలము యిచ్చటికి దయచేసిరి. స్టేషను ప్లాట్‌ఫారములో బెంగాలు గవర్నరుగారును, ఆయనసతియు ఉన్నతోద్యోగులను రాజప్రతినిధి దంపతులకు హృదయపూర్వకమగు ఆహ్వాన మొసంగిరి. (అ. ప్రె)

భారతపత్రికలపై నిషేధము

పార్లమెంటులో ఎమెరీ ప్రత్యుత్తరము

లండను, డిసెంబరు 12:—

బ్రిటెనుకు రాగూడదని ఎన్ని భారతదేశ పత్రికలపై నిషేధము విధింపబడెను? ఇండియా ప్రభుత్వమువారితో నాలోచించి ఈ నిషేధమును తొలగించెదరా? అని కామన్సు సభలో లేబర్ పార్టీ సభ్యుడగు గార్డన్ మాగ్డోనాల్డుగారడిగిరి.

ఎమెరీ ప్రత్యుత్తరము

ఇట్టినిషేధము లేవియు గావింపబడియుండలేదు. కనుక ప్రశ్నయందలి రెండవభాగము ఉత్పన్నము కాదు. అని ఎమెరీగారు ప్రత్యుత్తర మొసంగిరి.

జర్మనీపై రాత్రి పగలు దాడులు

బ్రిటిషు విమానచర్యలు

లండను, డిసెంబరు 12:—

నిన్నరాత్రి బ్రిటిషుబాంబర్లు కలోను ప్రాంతంపై, పడమటి జర్మనీలో ఇతరచోట్లపైన దాడులు జరిపినవి. లూహ్రే, బ్రెస్టులోని డాకులపై బాంబులు వేయబడినవి. శత్రుసముద్రములలో మందుగనులు నాటబడినవి. మూడువిమానములు తిరిగిరాలేదు.

ఇవాళ పగలుకూడ వాయవ్యజర్మనీపై బ్రిటిషుబాంబర్లు దాడులు జరిపినవి. ఎమ్డెన్‌లో ఒక తైలశుద్ధి కర్మాగారము, బ్రెమెన్‌దగ్గర ఒకఫ్యాక్టరీ మొదలగు లక్ష్యములపై బాంబులు వేయబడెను. కెలే, న్యూపోర్టు ప్రాంతములపై పోరాటవిమానములు తిరిగినవి. ఒక బాంబరు ఒక పోరాటవిమానము తిరిగిరాలేదు. సోమవారంరాత్రి ఈ దేశము ఒక శత్రుబాంబరును నాశనంచేసినట్లు గ్రహింపబడినది అని బ్రిటిషు విమానమంత్రి వర్గంవారు ప్రకటించిరి.

సత్యాగ్రహము

ఎర్వాడా చెరసాలనుండి విడుదలలు

పూనా, డిసెంబరు 12:—

శిక్షాకాలము పూర్తికాకముందే నిన్న సాయంత్రము 5 గురు 'సి' తరగతి సత్యాగ్రహఖైదీలు ఎర్వాడా చెరసాలనుండి విడుదల చేయబడిరి. (అ. ప్రె.)

సత్యాగ్రహిని అరెస్టుచేయలేదు

న్యూఢిల్లీ, డిసెంబరు 12:—

ఇందూరు వాస్తవ్యుడగు శ్రీ పురుషోత్తమదాసు విజయగారు కాలినడకన 450 మైళ్లు వచ్చి ఢిల్లీలో చాలస్థలములయందు సత్యాగ్రహముచేసెను. కాని పోలీసు లతని అరెస్టు చేయలేదు.

పంజాబు నాయకుని శిక్ష తగ్గింపు

లాహోరు, డిశంబర్ 12:—

అక్షేపణీయమగు ఉపన్యాసము గావించినందులకు పంజాబు రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘ మాజీ కార్యదర్శికి 1 సం॥ కఠిన శిక్ష విధించియుండిరి. కాని లాహోరు హైకోర్టు న్యాయమూర్తి ఖైదీగారు నేడు కేసును విచారించి, అనుభవించిన శిక్ష చాలునని చెప్పి, ఖైదీని విడుదలచేసెను. (అ. ప్రె.)

క్రిమినల్ లా ఎమెండుమెంటు ఆక్టుక్రింద కేసు

హైకోర్టువారు శిక్షను రద్దుచేయుట

కలకత్తా, డిసెంబరు 12:—

కలకత్తా కార్పొరేషను విద్యాశాఖలో పనిచేయుచున్న శ్రీ నేపాలచంద్రరాయ్ యింటిలో కొన్ని కాగితములు దొరికియుండెను. అందుపై రాయ్‌గారు కమ్యూనిస్టు పార్టికి సహాయముచేసెనని కేసు పెట్టి క్రిమినల్ లా ఎమెండుమెంటు ఆక్టుక్రింద శిక్షవిధించియుండిరి. హైకోర్టువారి కేసును పునర్విచారించి, దొరికినకాగితముల నాధారం చేసుకొని క్రిమినల్ లా ఎమెండుమెంటు ఆక్టుక్రింద శిక్షవిధించుటకు వీలులేదని తలచి, ముద్దాయాని విడుదలచేసిరి. (అ. ప్రె.)

బెజవాడ

డిసెంబరు 10:—బెజవాడ గవర్నరుపేటలో బిసెంటురోడ్డునందు మనుకోటి రంగనాయకులంగారు సీతారామఖాదినిలయమను పేరుతో ఒక ఖాదీనిలయమును స్థాపించిరి. దానికి డాక్టరు ఘంటసాల సీతారామశర్మగారు ప్రారంభోత్సవముచేసిరి. (స్వ. వి.)

ఒకసెలకుమాత్రమే తగ్గింపు ఖరీదు.
100కార్డులుగల సెట్టు 1-కి ఖరీదు రు5-12-0

కార్డు పటములు

భార్యాభర్తలయొక్క కేళీవినోదములకు సంబంధించిన రహస్య స్థితులను చూపునట్టి అందమైన, వివిధ రీతుల గల అపూర్వమైన సెట్టు. తపాలఖర్చుతో సహా 100 కార్డులు గల సెట్టు 1 కి రు 5-12-0 వీనిలో ఏర్పరచిన 25 కార్డులుగల సెట్టు 1 కి తపాలఖర్చుతో సహా రు 2-10-0; 25 కార్డులకు తక్కు వగపంపబడదు.

AMERICAN CORPORATION.,
K. C. (A. Pt, M.) AMRITSAR. 6 (2-146

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ప్రస్తుత యుద్ధకారణమున యేర్పడిన పరిస్థితులవల్ల, మామూలుగా క్రిస్టమస్, నూతన సంవత్సరము శెలవుల కొసంగబడుచుండు తగ్గింపురేట్లు ఈసంవత్సర మిచ్చుటకు వీలులేదని తెలుపవలసివచ్చినందులకు కంపెనీవారు చింతిల్లుచున్నారు.

మద్రాసు, 1—12—41. } టి. స్టీఫెన్‌సన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

BE READY FROM NOW

To face the most uncomfortable question

What Next - What Next ?

Which will undoutedly trouble you on the very day

When You will be declared Successful in your Examination

Please take us into confidence and we shall show you the surest possible way to be Carefree.

Successful Insurance Agents Earn a Lot.

All that is needed is

HONESTY
PERSEVERANCE
CAREFUL STUDY
READY-WIT
SOCIAL APTITUDE.

On the merits of this Capital alone, you can be a most successful Agent. Please come and see us personally or write to the following address.

Western India Life
INSURANCE CO., LTD. SATARA.

MESSRS KOMMA REDDY BROS.,
Chief Organisers,
Municipal Buildings Road, Ellore.

చిందుతొక్కుటగురించి ఆత్మకూరులో వివాదము

28 మంది వద్దనుండి జామీను పుచ్చుకోబడుట

కర్నూలు, డిసెంబరు 8:—

కర్నూలుజిల్లాఆత్మకూరులో మాలమాదిగ కులస్థులలో చిందుతొక్కే సాంప్రదాయమున్నది. ఈవిషయమై ఏర్పడిన మనస్పర్థలను ఆధారముగ గైకొని గ్రామమునందలి కాపుకులస్థులు మాదిగలపక్షమునను, బలిజ సమ్మరకులస్థులు మాల ల పక్షమునను చేరి ప్రజాశాంతికి భంగకరముగవిధమున ప్రవర్తించుచున్నారని తెలుపుచు ఆత్మకూరు గ్రామమాజిస్ట్రేటు శ్రీ రఘుపతిరెడ్డిగారి మీదను మరి 38 మందిమీదను పోలీసువారు జామీను సెక్షనులక్రింద కేసుపెట్టిరి. ఈ సందర్భమున ప్రతిసంవత్సరము అల్లరులు జరుగుచున్నవనియు, ఇందుచే లోగడ రెండు పర్యాయములు 144 వ సెక్షను అమలుపరచవలసివచ్చెననియు ప్రాసిక్యూషను తరపున తెలుపబడెను.

కర్నూలు సబ్‌డివిజనలు మాజిస్ట్రేటుగారికేసును విచారించి 11 మందిని విడుదలచేసి మిగత 28 మంది శాంతికి భంగముకలుగకుండునట్లు ప్రవర్తించువిధమున జామీను ఇవ్వవలెనని చెప్పి జామీను మొత్తములను నిర్ణయించుమ తీర్పుచెప్పిరి. (స్వ. వి.)

భారత అసెంబ్లీ సభలు

కార్యక్రమం వివరాలు

ఢిల్లీ, డిశంబరు 10:—

భారత అసెంబ్లీ బడ్జెటు సమావేశాలలో కార్యక్రమం యీ రీతిగా నిర్ణయించబడెను.

అనధికారుల బిల్లు:— 1942 ఫిబ్రవరి 2, మార్చి 24, ఏప్రిలు 2.

తీర్మానాలు:— 1942 ఫిబ్రవరి 12,19 తేదీలు, ఏప్రిలు నెల 1 తేది.

రైల్వేబడ్జెటు:— ఫిబ్రవరి 18, 23, 25, 26 తేదీలు.

జనరల్ బడ్జెటు:— ఫిబ్రవరి 28 మార్చి 4, 6, 7, 10 తేదీలు.

ఫిబ్రవరి 28 వ తేదీ సాయంకాలము 5 గంటలకు జనరలు బడ్జెట్ ఉపపాదించబడును.

ప్రభుత్వంవారి బిల్లులువగైరా:—ఫిబ్రవరి 11 మొదలు మార్చి 31 వరకు మిగతా తేదీలు. (యు. ప్రె.)

గంటల పంచాంగం

శ్రీ వృష సం॥ మార్గశిర బ॥ ఏకాదశి 1941 సం॥ డిసంబరు 14 ఆదివారం

ఆ॥ ఏ రా 1-26 చి సా 5-42 వర్జ్యం రా 10-58 మొ 12-28 కు.

బ॥ద్వాదశి డిసంబరు 15 సోమవారం

సో॥ ద్వా రా 11-14 స్వా సా 4-15 వర్జ్యం రా 9-30 మొ 11-0 కు.

ఆంధ్రపత్రిక

1941 సం॥ డిసంబరు 13-వ తేది శనివారము

అహింసా—ఆత్మరక్షణ

సాధారణముగ విశ్వవిద్యాలయ పట్టప్రదానసభలందు స్నాతకులకు రాజ్యాంగ విషయములను గురించి యుపన్యసించుట వాడుక కాదు. ఐనప్పటికిని, లక్నో విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసమునందు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు యుద్ధము భారతస్వాతంత్ర్యము, హింస, అహింసలనుగూర్చి విపులముగ చర్చించుట అప్రస్తుత మెంతమాత్రమును కాదు. భారతదేశమునకు రెండువైపులను యుద్ధము తలుపు తట్టుచుండ నాయకుల దృష్టి దేశ స్వాతంత్ర్యము, ఆత్మరక్షణములవైపునకు మరలుట సహజమే కదా! జపాను రణరంగమున ప్రవేశించుటతో యుద్ధము భారతదేశమునకు మరింత సామీప్యములోనికి వచ్చుటయేగాక ఈ సంగ్రామముయొక్క స్వరూప, స్వభావములందే మార్పు ఏర్పడినది. ఒకవైపున అక్షరాజ్యము లనుపేరుతో జర్మనీ, ఇటలీ, జపానులు నాజీ, ఫాసిస్టు తత్వములను నగ్నస్వరూపముతో ప్రత్యక్షము చేయుచున్నవి. ఈ నాజీ, ఫాసిస్టు తత్వమునకును, భారత ప్రజాశయములకును సామ్యమేకోశమున గాని లేదు. వేరొక వైపున బ్రిటను, అమెరికాలతో రష్యా చైనాదేశములు చేతులు కలిపి అక్షరాజ్యముల నెదుర్కొనుచున్నవి. భారతీయులకు మొదటనుండియు రష్యా, చైనాలపట్ల సానుభూతి కలదు. బ్రిటను ఇంట ప్రజాస్వామ్యమునే పాటించినప్పటికిని, భారతదేశ పరిపాలనా విషయమున మాత్రము సామ్రాజ్యతత్వమునే అవలంబించుచున్నది. రెంటికిని భేదమేమైనను, భారతీయులకు, నాజీ ఫాసిజము లెంత శత్రువులో, బ్రిటిషు సామ్రాజ్యవాదము కూడ అంతకు తక్కువ కాదు. ఐనప్పటికిని, భారతదేశ మిప్పట్టున సత్వర స్వపరిపాలనను వాంఛించుచున్నదనిన ఆత్మరక్షణతోబాటు, ప్రపంచమున ప్రజాస్వామ్యసిద్ధాంతమునను సంరక్షించుటకు కూడ సంసిద్ధముగ నున్నటుల గ్రహించవలెను. సంపూర్ణ స్వాతంత్ర్యమును బడసిన పిమ్మటనైనను భారతదేశము పండిత జవహర్‌లాల్‌గారనినట్లు తక్కిన ప్రపంచముతో సంబంధమును తెగత్రెంపులు చేసికొనజాలదు.

ఆత్మసంరక్షణకు గాని, ప్రజాస్వామ్యసిద్ధాంతముకొరకు పోరాడు దేశములకు సాయపడుటకు గాని, భారత ప్రభుత్వము బ్రిటిషు హస్తములనుండి తొలగి దేశీయులపరము కావలెనను విషయమున కాంగ్రెసువాదులందే గాక, దేశమందలి ఇతర రాజకీయపక్షములలో కూడ ఎట్టి భేదాభిప్రాయమును లేదు. కాని, స్వపరిపాలనానంతరము కాంగ్రెసు దేశరక్షణ విషయమై సంపూర్ణ అహింసావిధానమునే అవలంబించవలెనా లేక సమయానుకూలముగను, సందర్భోచితముగను ఆలక్ష్యమును కొంత మార్చుకొనవచ్చునా అను విషయమై సత్యాగ్రహోద్యమ నాయకుడగు గాంధిమహాత్మునకును, శ్రీ రాజగోపాలచారి మొదలగు కాంగ్రెసులోని మరికొందరు నాయకులకును అభిప్రాయభేదము లున్నవని ఈవరకు పూనా తీర్మానము వల్లనే విదితమాయెను. పూనా తీర్మానమును బలపరచిన కాంగ్రెసు నాయకులు అహింసాప్రభావమును గుర్తించనివారు గాని, హింసావిధానమునందు పూర్తిగ నమ్మకమున్నవారుగాని కారు. వ్యక్తికిగాని, సంఘమునకుగాని, జాతికిగాని అహింసయే సర్వసాధారణమైన ధర్మముగ నుండవలెను. కాని, ప్రపంచ మంతయు అహింసావలంబనమునకు సుముఖము కానంతవరకు జాతీయ అంతర్జాతీయరంగములందొక్కొకప్పుడు సంపూర్ణ అహింస యనెడియున్నత శిఖరమునుండి దిగి రావలసివచ్చునని వీరి యభిమతము. భారతదేశ సంరక్షణ విషయములో సంపూర్ణ మగు అహింసాలక్ష్యము నెంతవరకు పాటించగలమని యోచించుట అప్రస్తుతము కాదు. రాజప్రతినిధి ఓరియంటు క్లబ్బు ఉపన్యాసమునకు సమాధాన పూర్వకముగ చేసిన ప్రకటనలో గాంధి మహాత్ముడు 1940 సంవత్సరము ఫిబ్రవరి 6-వ తేదిన భారతస్వాతంత్ర్యమును గురించి ఇటులనెను:

"ఆత్మసంరక్షణ విషయములో నిరాయుధమును, శాంతియుతమునగు భారతదేశము సర్వప్రపంచము యొక్క సానుభూతిపై ఆధారపడియుండును. కాని, ప్రస్తుతము మాత్రము ఇది పగటి స్వప్నముగనే నేను భావించుచున్నాను." గాంధి మహాత్ముడు కాంగ్రెసునాయకత్వము వహించినది మొదలు గడచిన రెండు దశాబ్దములనుండి అహింసావలంబనమునవలన భారతస్వాతంత్ర్యోద్యమము నిరవధికమైన బలమును గడించుకొని ప్రపంచ సానుభూతిని బడసెననుట నిర్వివాదము. స్వాతంత్ర్య సంపాదనకు సాధనమైన అహింసావిధానము ఆస్వాతంత్ర్యరక్షణకు కూడ ఉపకరించివచ్చును నని గాంధిమహాత్ముని విశ్వాసము కావచ్చును. నిఖిల ప్రపంచమునకును తన అహింసాసందేశమును చాటుటకిదియే తగిన యవకాశమని కూడ మహాత్ముడు భావించి యుండవచ్చును. గాంధిజీకి సత్యము, అహింస రెండును సాధనములే కాదు లక్ష్యములు కూడను. కాంగ్రెసులోని తదితర నాయకులకును, ప్రజాబాహుళ్యమునకును సత్యము, అహింసలను నవి ఎప్పటికైన సిద్ధించదగు లక్ష్యములే యైనను ప్రస్తుతాదర్శము మాత్రము భారత స్వాతంత్ర్యము; తద్రక్షణమును. లండన్‌లోని 'డెయిలీ హెరాల్డు' పత్రికకు సందేశమొసంగుచు పండిత జవహర్‌లాల్ నెహ్రూ కొంచె మించుమించు ఈ యభిప్రాయముతో నేకీభవించెను.

ఇంతకును భారతదేశము ఈ ప్రపంచ యుద్ధమున పాల్గొనునా, పాల్గొనదా యనువిషయము బ్రిటిషు ప్రభుత్వముయొక్క వైఖరిపై నాధారపడియున్నది. భారతప్రభుత్వము ప్రజల యధీనము కానంతవరకు ఆత్మరక్షణసమస్య ఉదయించనే ఉదయించదు. కావున స్వాధీన భారతవర్షముయొక్క సహాయసానుభూతులను బడయనెంచినచో గ్రేటు బ్రిటను యానదధికారమును భారతీయుల హస్తగతముచేయక తప్పదు. తరుణము మించకుండ బ్రిటిషువారి యందట్టి చిత్తసంస్కారము, అట్టి హృదయపరివర్తనము కలుగునాయని యే మా అనుమానము.

భారతప్రజల స్వపరిపాలనాశయము నిర్నిరోధమనియు, బుద్ధిపూర్వకముగ కానిచో బలవత్తరములగు కారణాంతరములచే నైనను గ్రేటుబ్రిటను భారతదేశమునకు అచిరకాలములోనే స్వపరిపాలనము అప్పగించక తప్పదనియు వర్తమాన ప్రపంచపరిస్థితులను గమనించినవారెవ్వరికైనను తోచకపోదు. ఆగౌరవ ప్రతిష్ఠలను బ్రిటను దక్కించుకొనవలెనని మేము గాఢముగ కాంక్షించుచున్నాము.

మద్రాసునగరం ప్రత్యేకరాష్ట్రంగా యేర్పడవలెను; బొంబాయీ అంతే

ఇదే ఉత్తమమైన పరిష్కారం

(కోలవెన్ను రామకోటీశ్వరరావు)

విశాఖపట్టణంలో ఆంధ్రమహాసభ జరిగినప్పటి నుండి, రాజధాని విషయమై చర్చలు మళ్ళీ బయలుదేరినవి. శ్రీ రాధాకృష్ణన్‌గారి అధ్యక్షతక్రింద చెన్నపట్టణంలో సమావేశమైన మహాసభలో ఆంధ్రులంతా ఏకగ్రీవంగా చెన్నపట్టణమే ఆంధ్రరాష్ట్రానికి ప్రధాన నగరంగా ఉండాలన్నారు. "ఈ పద్ధతి రాయలసీమవారికి కూడా అంగీకారమే గదా? ఇంతటితో ఈ చిక్కు తీరిపోయింది. విశ్వకళాపరిషత్తును వాల్తేరులో నిర్మించినందువల్ల రాయలసీమకు కలిగిన అసంతృప్తికి తగిన పరిహారం ఈనాటికి చేయగలిగినాము" అని సర్కారులవారనుకున్నారు. దీనికితోడు మంత్రివర్గసభలో సాక్షాత్తు గవర్నరుగారే చెన్నపట్టణం రెండు రాష్ట్రాలకూ సమానంగా రాజధాని కావచ్చునని సూచన చేసినట్టు కర్ణాకర్ణిగా విని అంతా సంతోషించారు. కాని పర్యవసానం వేరువిధంగా అయిపోయింది. ఈరాజధానీ నిర్ణయమే రాష్ట్రప్రాప్తికి ఆటంకమైనట్టు అనేక సంకేతాల వల్ల తెలుసుకోవచ్చును.

ఆంధ్రరాష్ట్రం-గవర్నరు

శాసనసభలు రాష్ట్రతీర్మానం ఆమోదించిన తరువాత ఆతీర్మానము, దానిపైన మంత్రులు ఉభయశాసనసభల సభ్యులూ కావించిన ఉపన్యాసాలు, ఇండియా కార్యదర్శికి మన కాంగ్రెసు మంత్రివర్గం పంపే ఉంటారు. ఆపంపడంలో మంత్రులంతా ఏకీభవించి ఒక నివేదిక సిద్ధపరచినామనీ, గవర్నరు సూచనలతోపాటు ఈ నివేదిక లండనుచేరి ఉంటుందనీ శ్రీ ప్రకాశంగారి విశాఖపట్టణ ఉపన్యాసం వల్ల స్పష్టమైనది. కాని శ్రీ ప్రకాశంపంతులుగారైనా మంత్రుల నివేదికలోని సంగతులను బాగా యెరుగుదురుగాని, గవర్నరు ఉత్తరం చూడలేదు. కొంతకాలానికి, ఇండియా కార్యదర్శికి పరిచితులైన ఒక భారతీయ ప్రముఖునివల్ల, గవర్నరు వ్రాసినసంగతులు కొన్ని తెలిసినవి. ఆ ప్రముఖుడు చూచాయగా కొన్ని వాక్యాలు తెలియచేసినాడేకాని, లేఖలోని వివరాలన్నీ చెప్పలేదు. మొత్తంమీద గవర్నరు వ్యతిరేక భావాన్నే వెలిబుచ్చినాడన్న సంగతి నమ్మవచ్చును. లేకపోతే, ఏకగ్రీవంగా శాసనసభలూ, మంత్రివర్గమూ బలపరచిన రాష్ట్రవాంఛ విఫలం కావడమేమి?

రాజగోపాలాచారిగారిని ఇంకా అనుమానించరాదు

ఎవరో శక్తిసంపన్నులు గవర్నరు మతి నిరిచి, రహస్యంగా యిటువంటి అభ్యాన్నపు లేఖ వ్రాయించి ఉంటారని ఊహలు బయలుపడినవి. ఆ ధీశాలి ఒకవేళ శ్రీ రాజగోపాలాచార్యులుగారేమో అన్న అనుమానం గుంటూరు ఆంధ్రసభలనాటికే చాలామందికి కలిగింది. కాని, తరువాత కొద్దికాలంలోనే మంత్రులు రాజీనామా లివ్వడంవల్ల ఈ వివాదం బహిరంగసభలకూ, బజారులకూ, ఎక్కలేదు. శ్రీ ప్రకాశంగారి ఉపన్యాసంతో శ్రీ ఆచార్యులవారిమీది అనుమానాలు మరింత వృద్ధిఅయినవి. "నాకు ఋజువులేదు. అనుమానం మాత్రమే", అంటున్నారు శ్రీ ప్రకాశంగారు. "నేను ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకంగా పనిచేయలేదు. ఇతరులను అట్లు చేయుమని ప్రోత్సహించలేదు" అని శ్రీ రాజగోపాలాచార్యులుగారు ఘంటాపథంగా చెప్పుతున్నారు. "మంత్రిసభలో గవర్నరు సమక్షంలోనే, ఒకేవిధంగా మాటలాడి, తరువాత రహస్యంగా ఇది ఒకవిధంగా గవర్నరుచేత వ్రాయించడం చాలా అవకతవకపని. నే నెన్నడూ అట్లా చేయను," అని అంటున్నారు. ఈ విషయంలో తాను నిర్దోషినని ఎలుగెత్తి చెప్పుతూ ఉంటే "కాదు. మీరే తప్పక ఈపనిచేసి ఉంటారు" అని తర్కించడం వివేకమూ కాదు. మర్యాదాకాదు. ఇంతచారుణమైన అసత్యం ఆడవలసిన అవసరం శ్రీ ఆచార్యులవారికి లేదు. వారుగాని, వారి మంత్రివర్గంలో ఉండిన ఇతర పెద్దలుగాని, ఇందులో జోక్యం కలిగించుకోలేదని, ఆంధ్రులు విశ్వసించవచ్చును.

ఉద్యోగులు వెడసలహా లిచ్చారేమో!

మంత్రివర్గానికి బయట ఉన్నవారి సెవరినైనా శ్రీ ఆచార్యులుగారే కీలుబొమ్మగా ఉపయోగించారను కోడానికీ వీలులేదు. "పరోక్షంగానైనా" నేను వ్యతిరేక ప్రచారం చేయలేదని వారు అంటున్నారు. పేచీ పెట్టినవారు సివిల్ సర్వీసులో గొప్పఉద్యోగస్థులైతే కావచ్చును. ఇంకెవరైనా కావచ్చును. ఒరిస్సా రాష్ట్రమూ, సింధురాష్ట్రమూ నిర్మాణమైనప్పుడు ఈ 2 కూడా బ్రిటిషు ప్రభుత్వానికే దోసిలొగ్గి, కాంగ్రెసు త్రోసిరాజు చేయగలవని ఇండియా ఇంగ్లండు ప్రభుత్వములూ, వారి ఉద్యోగులూ ఆశపడినారు. ముఖ్యంగా ఒరిస్సావారు సైమన్‌కమీషనుకు తోడ్పడినారు. ఆంధ్రులవలె బహిష్కరించలేదు. కాబట్టి 'ఒరిస్సాకాంగ్రెసేతర' మవుతుందనుకున్నారు. కాని, ఒరిస్సాకూడా నూతన రాజ్యాంగంలో కాంగ్రెసు రాష్ట్రమైపోయింది. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలు ప్రబలంగా కాంగ్రెసుమయమే. త్రోత్తగా కాంగ్రెసు రాష్ట్రాలను నిర్మించడం ఆధికారులకు ఇష్టము కాకపోయి ఉండవచ్చును. ఆకారణంవల్ల, ఎర్పిన్‌కు ప్రభువుకు ఇక్కడి ఉద్యోగులు పెడసలహా ఇచ్చినారేమో!

గవర్నరే అభిప్రాయం మార్చుకొని వుండరాదూ!

ఇంకొక ప్రధానమైన ఊహకు కూడా అవకాశం ఉన్నది. కాంగ్రెసు మంత్రివర్గమంతా ఆంధ్రరాష్ట్రనిర్మాణానికిసుముఖమే అయినా, గవర్నరు చెన్నపట్టణాన్ని గురించి చేసిన సూచనవిషయమై కొంత అభిప్రాయభేదం ఉండవచ్చును. గవర్నరు సమక్షంలో ఆ భేదాలు వెంటనే వెల్లడిచేయకపోయినా, క్రమేణా ఆంధ్రులకూ అరవలకూ రాజధానిగురించి చెలరేగిన వితండ వివాదాలవల్ల, మంత్రులలోనే కొందరికి గవర్నరుచేసిన పరిష్కారం రుచించకపోయిందేమో! రెండు రాజధానులూ ఒకేపట్టణంలో ఉండడం, ఉద్రేకానికి కలహానికి కారణంకావచ్చుననే అభిప్రాయం గవర్నరుకుకూడా కలిగిందేమో!

చెన్నపట్నం రాజధానేమిటి!

కాబట్టి రాజధానిసమస్య క్లిష్టమైనదనీ, చెన్నపట్టణంకాకుండా ఆంధ్రదేశమధ్యంలో వేరే రాజధానిని నిర్మించడం వ్యయప్రయాసలకు కారణమవుతుందనీ, ఒకవేళ నిర్మించకలిగినా, ఆంధ్రులు చెన్నపట్టణంమీద హక్కు వదులుకోరనీ, ప్రస్తుతం ఈ రాష్ట్రవిభజన ఆపుదలచేసి మున్ముందు రానున్న రాజ్యాంగ విధానంలో దీనినిగురించి ఆలోచించవచ్చుననీ, గవర్నరు అనుకున్నాడేమో! అప్పుడైనా, తాను వ్రాసే ఉత్తరాన్ని తన మంత్రివర్గానికి చూపించితే సమంజసంగా ఉండేది. అట్లా చూపించితీరవలెనన్న నిర్బంధము లేదేమో! ఈ వివరాలన్నీ ఎన్నటికోగాని మనకు తెలియవు. చెన్నపట్టణం పంపిణీ చేయడంలోనే గొప్పచిక్కువచ్చినట్టు, నిర్ధారణగా కాకపోయినా చాలావరకు నమ్మవచ్చును.

చిక్కువిడదీయడం యెట్లా?

అయితే, ఈచిక్కు విడతీయడం ఎట్లా? ఇటువంటి చిక్కు మద్రాసుకు వున్నట్టే, బొంబాయికికూడా వున్నది. ఎప్పటికైనా మహారాష్ట్రము, గుజరాతు, భాషలనుపట్టి విడతీయవలసివుంటుంది. అప్పుడుబొంబాయి నగరం మాకే రావలెనని మహారాష్ట్రులూ, మాకే రావలెనని గుజరాతీలూ, తగాదాపడగలరు. నిజానికి మహారాష్ట్రదేశానికి పూనానగరమే చరిత్రప్రసిద్ధమైన రాజధాని; గుజరాతుకు అహమ్మదాబాదుకూడా అంతే. బొంబాయినగరం పూర్తిగా ఒక్కరికే వదిలివేయడానికి ఉభయులలో ఎవ్వరూ ఒప్పరు. రెండు రాజధానులూ బొంబాయిలోనే వుంచడం భావ్యంకాదు. మొదటినుంచీ భాషాప్రయుక్తరాష్ట్రాలు కావాలని ఆందోళన ఎందుకు బయలుదేరింది? ఉద్యోగాల పక్షపాతమూ, డబ్బు పక్షపాతమూ అంతప్రధానంకాదు. భారతజాతీయ జీవనం సౌష్టవంగానూ, సుసంపన్నంగానూ, ఉండాలంటే రాష్ట్రవిభజన కొన్ని మూలసూత్రాలమీద ఆధారపడవలసి ఉంటుంది. చరిత్ర, భాష, సంప్రదాయము,—ఇవన్నీ ఐక్యతకు తోడ్పడగలవు. ఆంధ్రులు, మహారాష్ట్రులు, కన్నడులు, భారతజాతిలోని ఉపజాతులే. ఈ ఉపజాతులు భారతజాతీయతకు భంగం కలుగకుండా, తమ ప్రత్యేకవ్యక్తిత్వాన్ని వికసింపచేసుకుంటే ఇంద్రధనస్సులోని రంగులవలె శోభగాఉండగలరు. భారతజాతికి సంపూర్ణతా, సౌందర్యమూ, ఇందువల్ల, ఏర్పడుతుంది. ఆంధ్రోద్యమం ప్రారంభమైన 1913, 1914 సంవత్సరాలలో ఈ సూత్రాలనే మనవారు చక్కగా విశదపరచినారు. శ్రీ పట్టాభి సీతారామయ్య, శ్రీ కొండవేంకటప్పయ్యగార్ల అప్పటి వ్రాతలుగాని, ఉపన్యాసాలుగాని చదివితే, ఆంధ్రోద్యమ స్థాపకుల ఉన్నతాశయములు బోధపడకపోవు. ఈ విధంగా భారతజాతి కళ్యాణానికి త్రోత్త పద్ధతిగా రాష్ట్రాలు నిర్మించాలని కోరుతూ ఉన్నప్పుడు, ఆయా భాషలు ప్రచారములో ఉన్న ప్రాంతాలలో, జీవకళ ఉట్టిపడే ప్రధాన నగరాలలో రాజధానులుండవలెనే కాని, ఏ మారు మూలనో, ఇతర భాషలకు కూడా నెలవులైన వైభాషిక నగరాలలో రాజధానులుండి ప్రయోజనము లేదు. మహారాష్ట్రులకు పూనా ఆయువుపట్టు, బొంబాయి కాదు. ఆంధ్రులకూ, అరవలకూ బెజవాడో లేక అనంతపురమో, మధురో లేక తిరుచునాపల్లో, ఆయువుపట్టు అయినట్టు చెన్నపట్టణము ఎన్నటికీ కాదు. "ఇంకొకరికి, మూనూదూస్తూ, ఈ మహానగరం వదలిపెట్టగలమా! దాదాపు సగము జనసంఖ్యమనదే అయినప్పుడు, మన సోదరులను మన రాష్ట్రంలో కలుపుకోకుండా పరాయివాళ్లకు వప్పచెప్పడమేనా!" అనే పట్టుదలవల్ల, ఈ ద్వైభాషిక నగరాల విషయంలో కలహం బయలుదేరకతప్పదు. బొంబాయి, చెన్నపట్టణం, తప్ప మరి ఏ ఇతర భారతీయ నగరానికీ ఈచిక్కులేదు. కాబట్టి పెద్దలంతా ఆలోచించి, వీటికి ప్రత్యేకమైన ఏర్పాటు చేయవలెను.

మదరాసు ప్రత్యేకరాష్ట్రంగా వుండాలి

ఢిల్లీవలెనే, బొంబాయి, చెన్నపటణం నగరాలు ప్రత్యేకరాష్ట్రాలుగా ఉండవలెననినా మనవి. నగరమూ, కొంత పరిసర ప్రాంతమూ ఈ రాష్ట్రములో చేరవలెను. వీటిలో రెండు భాషలూ సమానంగా చలామణి కావలెను. అనగా, న్యాయస్థానాలలోనూ, కళాశాలలలోనూ శాసనసభలోనూ రెండు భాషలకూ ప్రాముఖ్యత ఉండాలి. పిల్లలంతా మాతృభాషలో విద్య నభ్యసించినా, విధిగా రెండవ భాష వ్రాయును, చదువును నేర్చుకోవలెను. కనడా శాసనసభలో ఫ్రెంచి ఇంగ్లీషుభాషలు సమానంగా వాడినట్టే, దక్షిణాఫ్రికాలో డచ్చి, ఇంగ్లీషు, ఆఫ్రికన్సుభాషలువాడినట్టే ఈనగరరాష్ట్రాల శాసనసభలు గుజరాతీ మహారాష్ట్రము, తెలుగు, అరవము వాడవలెను. వర్తక కేంద్రములుగా, విద్యాకేంద్రములుగా ఈ నగరములు ప్రఖ్యాతి పొందగలవు. వీటి పరిపాలనము తెగినంత ఆదాయములేని సందర్భంలో ఇండియాప్రభుత్వము వీరికి ఆర్థికసహాయము, చేయవలసి ఉంటుంది. లేదా, విడిపోయిన రెండు రాష్ట్రాలవారు చెరి సమానంగా ఆలోటును భర్తీచేయవలెను. తక్కువదేశంతో ఒక గవర్నరూ, ముగ్గురు మంత్రులూ ఉంటే పరిపాలన చక్కగా జరుగుతుంది. ఇప్పటిభవనాలు కొన్ని అమ్మవచ్చును.

తాత్కాలికంగా రెండు రాజధానులూ ఒకేనగరంలో ఉండటానికి మనం అంగీకరించినా, మూడు నాలుగు సంవత్సరాలలో తప్పక నూతన రాష్ట్రనిర్మాణంలో, నూతన రాజధానులు ఏర్పడి తీరవలెను.

శ్రీబాగు ఒడంబడికకు వ్యతిరేకం కాదు

ఇటువంటి పరిష్కారము శ్రీబాగు ఒడంబడికకు వ్యతిరేకంకాదు. రాజధాని ఉత్తరసర్కారులలోఉంటే, ప్రధానన్యాయస్థానము రాయలసీమలో ఉండాలి రాజధాని రాయలసీమలోఉంటే, ప్రధాన న్యాయస్థానం ఉత్తరసర్కారులలో ఉండాలి. ఇందులో ఏది తమకుకావలెనో ముందుగా కోరుకునే అధికారం రాయలసీమవారిదే. శ్రీబాగు ఒడంబడికలో విధానమింతే. విశ్వకళాపరిషత్తు వాల్తేరునుండి మార్చడానికి అవకాశం లేదు కాబట్టి, అనంతపురం రెండవ కేంద్రంగా అంగీకరించి ఉత్తమ తరగతులు (అనర్సు, పోస్టుగ్రాడ్యుయేటు కోర్సు) అక్కడ కూడా స్థాపించవలెను. ఇకముందు నిర్మించే వ్యాయామశాల, వ్యవసాయశాల, స్త్రీలకళాశాల అనంతపురంలోనే ఉండవలెను. రాయలసీమ వెంటనే విశ్వకళాపరిషత్తులో చేరేటట్టు శాసనమును మార్పించడానికి అంతా పూనుకోవాలి. శ్రీ సర్ విజయానంద మహారాజకుమారులు రాయలసీమలో సంచారంజరిపి, సౌహార్దమునూ, సఖ్యమునూ, పెంపొందించెదమని వాగ్దానం చేయడము ఎంతో గొప్పసంగతి.

చివరిమాట

చివరిమాట; రాష్ట్రోద్యమం జాతీయోద్యమానికి ఉపాంగమన్నమాట. ఎన్నటికీ మరవరాదు. చీటికీమాటికీ, అయినదానికీ కానిదానికీ, తమిళులనూ, వారిపెద్దలనూ, తూలనాడుతూ, వారిపై ఆంధ్రుల అసూయా, క్రోధమూ రగుల్కొలపడం శుద్ధతెలివిమాలిన పని. విశాఖపట్టణంలో ఆంధ్రమహాసభ వేదికపుండి కొందరు యువకులు ఇచ్చిన ఉపన్యాసాలువింటే, "పాతికేళ్లవాడు మన ఆంధ్రోద్యమ నాయకులు ఔదార్యమూ, సౌహార్దమూ, నిమ్మళ్లమనమైన జాతీయాభిమానమూ, చెల్లిచిరిసేటట్టు ఉపన్యసించేవారే! ఈనాడు ఆంధ్రోద్యమానికి ఎంతో హైన్యస్థితి వచ్చినదో!" అనిపించింది. వీరు పవిత్రమైన ఉద్యమాన్ని కలుషితం చేస్తున్నారనడానికి ఏమీ సందేహంలేదు.

కావలసినది కార్యదీక్ష; ఉద్రేకంకాదు-సామరస్యంవల్ల జరిగేపని, అసూయవల్ల విఫలమవుతుంది. స్వరాజ్య సంపాదనలో ఆంగ్లేయులయెడ ద్వేషము విసర్జించవలెనని కదా శ్రీ గాంధీగారంటున్నారు? అదే విధంగా ఆంధ్రరాష్ట్ర సంపాదనోద్యమంలో తమిళులను ద్వేషించకపోవడమే కాదు, మనసారా ప్రేమించవలెను. ప్రేమితోకూడిన పూనిక, పట్టుదల, త్యాగము, మనలను గమ్యస్థానానికి అతిశీఘ్రంగా చేర్చగలవు. శుభమస్తు.

(అ. ప్రె.)

"భారతీయులను త్వరగా సమాధానపరచండి"

"బ్రిటిష్‌వారి కిది గొప్పతరుణం

బహుశః ఇదే ఆఖరుతరుణం"

డెయిలీ హెరాల్డు పత్రిక హెచ్చరిక

లండను, డిసెంబరు 18:—

గత శనివారంనాడు ఇంగ్లాండులోని డెయిలీహెరాల్డు పత్రిక ఈక్రిందిరీతిగా సంపాదకీయ వ్యాసములో వ్రాసెను:—

భారతదేశ విషయములో ఇప్పుడొక గొప్ప తరుణం వచ్చినది. బహుశః ఇదే కడపటి తరుణం కావచ్చును. ఈతరుణమును సద్వినియోగం చేసితే రెండు విధములుగా లాభకరం మనయుద్ధ ప్రయత్నాలకు ఎక్కువ సహాయం బలం భారతదేశంవల్ల లభించగలదు. మన బ్రిటిషు సామ్రాజ్యానికి సంబంధించిన గొప్ప రాజ్యాంగ సమస్యను పరిష్కరించినట్లుగును. ఈతరుణమును నిర్లక్ష్యముచేసి నట్లయితే, మనబుద్ధి లోపమునకు చాలా గొప్ప ప్రాయశ్చిత్తం అనుభవించవలసును. మన బ్రిటిషు సామ్రాజ్యంలో చేరిన రాజ్యములన్నియు మనస్ఫూర్తిగా తోడ్పడవలసిన ఈ సమయంలో మన సామ్రాజ్యంలోనే అల్లకల్లోలమును పుట్టించినవారమగుదుము.

జపాను సాగించిన దండయాత్రవల్ల భారతదేశమంతటను సంచలనం కలిగింది. భారతీయులు మిత్రమండలి యెడలనే అభిమానం వహించి యున్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యంలోని యితర రాజ్యములతోబాటు భారతదేశంకూడా ఎక్కువగా తోడ్పడవలసినదనే సంకల్పం భారతీయులకు పూర్తిగా కలిగింది.

కాని, ఒక్కపని జరుగవలసియున్నది.

బ్రిటిష్ సామ్రాజ్యంలోని అధినివేశ రాజ్యములన్నియు ఏవిధంగా తమ స్వాతంత్ర్య రక్షణకోసం ఇంగ్లాండుకు తోడ్పడిపోరాడుచున్నవో ఆదేవిధముగా, భారతదేశముకూడా పోరాడదలచి యున్నది. కాని, ఇదివరలో బ్రిటిషువారు చేసిన వాగ్దాన భంగములవల్లను, అపభ్రంశములవల్లను బ్రిటిషువారి సంకల్ప శుద్ధిని భారతీయ నాయకులు అనుమానించుచున్నారు. కాని, యీ అనుమానముల నన్నింటిని పోగొట్టుటకు వీలున్నది. భారతీయులకు స్వాతంత్ర్య వాగ్దానం చేసి అభయహస్త మివ్వవలెను. ఈ డెయిలీ హెరాల్డుపత్రిక యొక్క బొంబాయి విలేఖరి ఒక పరిష్కారపద్ధతిని సూచించుచున్నాడు. ఈ పద్ధతిగా చేసితే భారతదేశములోని వివిధ పక్షములవారు, మత సంఘములవారు తప్పక ఆమోదించగలరని అతడు వ్రాయుచున్నాడు ఈ విధంగా చేసితే భారతజాతీ యైకమత్యమును, భారతజాతీయ స్వాతంత్ర్యమును ఒక్కమారుగా సిద్ధించగలవు. అన్ని పార్టీల వారి తరపునను, వైస్రాయి తన కార్యవర్గములో సభ్యులను నియమించవలెను. ఈ విషయమును శ్రద్ధగా ఆలోచించడం శ్రేయస్కరం. ఈపద్ధతి కాకపోతే మరొక పద్ధతినైనా ఆలోచించి నిర్ణయించాలి. కాలహరణం మాత్రము చేయరాదు. కాలహరణం చేయడం ముప్పును గమనింపక నిర్లక్ష్యంగా వ్యవహరించడమగును.

గుంటూరు జిల్లాబోర్డు రద్దు నోటీసు

ప్రస్తుత సభ్యులు సరిగా వ్యవహరించలేదన సూచన

మదరాసు, డిశంబరు 18:—

గుంటూరు జిల్లాబోర్డు ప్రస్తుత మున్న స్థితిలో సరిగా వ్యవహరింప లేకున్నదను కారణమున, ఎందుకు 8 సం॥ల వరకు రద్దు చేయరాదో సంజాయిషీ, డిశంబరు 10 వ తేదీనుండి నెల రోజుల లోగా, తెలుపవలసినదిగా ప్రభుత్వమువారు ఉత్తరువులు పంపిరి. సూచింపబడిన లోపము లేవన:—

1. ఆదాయంకన్న వ్యయం ఎక్కువచేసి 1939-40 సంవత్సరంలో వుండిన రూ 2 లక్షల మిగులును 1940-41 సం॥అంతంసరికి సుమారు రూ 2 లక్షలు లోటుగా మార్చెను.

బడ్జెటులు తయారు చేయుటయందు నిర్లక్ష్యంగానుండి, ఉన్న సర్వీసులను విస్తారం చేసెను.

3. ప్రాంత అధ్యక్షులగు కె. చంద్రమౌళిగారు తమ స్వగ్రామమగు మోపర్రు లోనే రెండేండ్లలో రూ 63,000 ఖర్చు చేయుటకవకాశమిచ్చెను.

బాయి విలేఖరి ఒక పరిష్కారపద్ధతిని సూచించుచున్నాడు. ఈ పద్ధతిగా చేసితే భారతదేశములోని వివిధ పక్షములవారు, మత సంఘములవారు తప్పక ఆమోదించగలరని అతడు వ్రాయుచున్నాడు ఈ విధంగా చేసితే భారతజాతీ యైకమత్యమును, భారతజాతీయ స్వాతంత్ర్యమును ఒక్కమారుగా సిద్ధించగలవు. అన్ని పార్టీల వారి తరపునను, వైస్రాయి తన కార్యవర్గములో సభ్యులను నియమించవలెను. ఈ విషయమును శ్రద్ధగా ఆలోచించడం శ్రేయస్కరం. ఈపద్ధతి కాకపోతే మరొక పద్ధతినైనా ఆలోచించి నిర్ణయించాలి. కాలహరణం మాత్రము చేయరాదు. కాలహరణం చేయడం ముప్పును గమనింపక నిర్లక్ష్యంగా వ్యవహరించడమగును.

ఆసాం మంత్రివర్గం రాజీనామా

సదుల్లా కొబినెటులో అవిశ్వాసము

షిలాంగు, డిశంబరు 13:—

ఆసాం అసెంబ్లీ నేడు సదుల్లా కాబినెటులో విశ్వాసములేదను తీర్మానమును ప్రతిఘటనము లేకుండ అంగీకరించెను,

షిలాంగు, డిసెంబరు 18:—

సదుల్లామంత్రివర్గము రాజీనామా నిచ్చెను

షిలాంగు, డిసెంబరు 18:—

డిశెంబరు 9 వ తేదీని విద్యాశాఖమంత్రి రోహిణికుమార చౌదరిగారు రాజీనామా నిచ్చిన తరువాత ఆరోజే అసెంబ్లీలో సదుల్లాగారు గవర్నరు షిలాంగుకు తిరిగిరాగానే వెంటనే మంత్రివర్గం రాజీనామా నిచ్చునట్లు ప్రకటించెను.

ఈ ఉదయం అసెంబ్లీ సమావేశం కాగానే సదుల్లాగారు తమ మంత్రివర్గము రాజీనామా నిచ్చినటుల ప్రకటించిరి. గవర్నరుగారు లేనందువల్ల రాజీనామాను నిన్న ప్రధాన కార్యదర్శికి పంపివట్లు చెప్పిరి.

(అ. ప్రె.)

కాంగ్రెస్ అధ్యక్షునితో సంభాషణ

కలకత్తా, డిశంబరు 12:—

ఆసాము రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడగు ఎమ్. తయాబుల్లాగారు షిలాంగునుండి నే డిచ్చటికివచ్చి కాంగ్రెస్ మహాసభాధ్యక్షునితో మాట్లాడెను.

మలయాపై జపాను దండయాత్ర

కేడాప్రదేశమున ప్రచండయుద్ధం

సింగోరాపై విమానదాడి

పెనాంగుపై బాంబులు

సింగపూరు, డిసెంబరు 12:—

నేడు వెలువడిన బ్రిటిషు ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

"మలయా సరిహద్దులో తాయిలాండులోనున్న సింగోరాపై మిత్రమండలి విమానములు బాంబులవర్షము కురిసించి సురక్షితముగా తిరిగి వచ్చినవి. ఎక్కువగా మంచు కప్పియుండుటచేత ఎంతనష్టము కలిగినదో గుర్తించుటకు వీలు కలుగలేదు.

మలయాలో అంతటను బ్రిటిషు విమానములు కలయ పరికించెను.

ఈ సరిహద్దువద్ద మలయాలోనున్న కేడాప్రదేశములో నేటిరోజంతయు ఉభయసేనలును పోరాటము సాగించెను. సంకుల సమరము జరుగుచున్నది. జపానుసైనికులు కొన్నిచోట్ల కొంచెము ముందుకు త్రోసికొని వచ్చిరి. జపానుసేన తాయిలాండు సరిహద్దుమీదుగా మలయా ప్రవేశించుటకు యత్నము జరుగుచున్నది.

పెనాంగుపై బాంబులు

పెనాంగుపై మరల నేడు (శుక్రవారం) తీవ్రమగు దాడి జరిగినది.

గురువారం దాడులఫలితంగా నూరుమందికన్న ఎక్కువమంది మరణించలేదు. ఆస్తికి చాలానష్టము కలిగెను. 6 విమానములు వీథులలో మరఫిరంగి గుండ్లను ప్రయోగించెను. సైనికస్థావరముల కెక్కువగా దెబ్బ తగులలేదు.

సింగపూరు, డిసెంబరు 12:—

నిన్న మలయా పడమటి కోస్తాలో పెనాంగుపై పడిన బాంబుల ఫలితంగా పౌరుల ఆస్తికి విశేషమగు నష్టము కలిగినది.

ఉత్తర మలయాలో జపానుసైనికుల ప్రవేశం

మలయా ఈశాన్యభాగమున కొలదిమంది జపాను సైనికులు కనుపించిరి. కొలాట్రింగను డంగనుల లో జపాను సైనికులు దిగిన వార్త ధ్రువపడినది.

తాయిలాండు సరిహద్దుదాటి ఉత్తర మలయాలో కెడాలోనికి శత్రుసైనికులవచ్చుటవల్ల అచ్చటనున్న కొలదిమంది బ్రిటిషు సైనికులు కొంచెము వెనుకకు తగ్గిరి.

జపానువారు బోట్లను ఉపయోగించుట

మలయా తూర్పుకోస్తాలో కోటాబహ్రూ విమానాశ్రయము వద్దకు జపాను సైనికులను చేర్చు నావలపై బాంబులవేయుటకుగాను బ్రిటిషు విమానములు క్రిందకు దిగి సముద్ర మట్టమునకు 50 అడుగుల ఎత్తున ఎగిరెను. జపాను సైకుల నెక్కించుకొని కోస్తాను సమీపించుచున్న చిన్నబోట్లకు బ్రిటిషు ఆస్ట్రేలియను విమానములు భయము పుట్టించెను. చాలబోట్లు ధ్వంసమైనవి. జపానువారు ఉపయోగించిన బోట్లపైన ఉక్కు కవచములు బిగింపబడియుండెను. ఒక్కొక్కబోటులోను మరఫిరంగులుగలవు. బోటుకు సుమారు 80 మంది సైనికుల చొప్పునుండిరి. ఒక్క ఆస్ట్రేలియను విమానికుడు రెండు బోట్లను ముంచివేసెను. కోటాబహ్రూతీరమునద్ద సుమారు ఆరువదింటికి నిప్పంటుకొని మునిగిపోయినవి.

కేలంటనుయుద్ధంలో భారతీయసైనికుల ప్రతాపము

కోటాబహ్రూ విమానాశ్రయమున్న కేలంటను ప్రదేశములో పెద్ద జపానుసేన యుద్ధనావల విమానముల సహాయముతో దిగుటకు ప్రయత్నించుచున్నది. తాయిలాండు సరిహద్దువద్దనున్న సింగోరానుండి సముద్రతీరమీదుగా మరికొంతమంది సైనికులు వీరికి సహాయముగా వచ్చుచున్నారు. ఇట్టిపరిస్థితిలో ఇచ్చట జరుగు భీకరమగు యుద్ధమును బ్రిటిషు విమానముల సహాయముతో భారతీయసైనికదళములు నిర్వహించుచున్నవి.

పోరాటము ప్రారంభమైనరోజునజపాను యుద్ధనావలపై ఫిరంగులు ప్రేల్చినదియు, పెద్దజపానుసేనను తరలించినదియు సరిహద్దు రాష్ట్రమునుండిపోయిన భారతీయవీరులే. అప్పుడు జపానుసేన సముద్రతీరమువంక వద్దకు పారిపోయెను గాని తీరము దగ్గర పొదలు దట్టముగా నుండుటవల్ల వాటిలో దాగికొనుటకు వీలు కలిగెను.

తరువాత మరికొంత జపాను సేనను తీసికొని జపాను నావలు వచ్చెను. ఈ లేప ఈ నావలు భారతీయుల ఫిరంగులకు చెదరి దూరమున నున్న దీవుల వద్దనే సైనికులను దింపివేసెను. అచ్చటి నుండి బోట్లమీద జపాను సైనికులు కేలంటను తీరమును సమీపించిరి. వారికి బలమైన విమాన సమూహముతోడుగా వచ్చెను.

8 వ తేది తాయిలాండు లొంగిపోవుట తటస్థించెను. అంతవరకు ఇచ్చట విజృంభించుచున్న జపాను విమానములకు విమాన వాహక జావలే స్థావరముగా నుండెను. తాయిలాండు లొంగిపోయిన తర్వాత తాయిలాండులోని విమానాశ్రయముల నుండి ఆ విమానములు పనిచేయుటకు వీలు కలిగినది. ఆ విమానములు మరుసటి రోజు ఉదయమునకు కేలంటను చేరుకొనెను. అచ్చట జపాను సైనికులవచ్చి కేలంటనులో దిగిరి. భారతీయ సైనికదళమును చుట్టుకొని కొన్నిచోట్ల వారు ముందుకు వచ్చిరి. ఇచ్చట జరుగుచున్న పోరాటములో హైదరాబాదు పంజాబు బెలుచిస్థాన్ బొంబాయి సైనికదళములు పాల్గొనుచున్నవి. చాలామంది జపానువారు మరణించిరి.

తాయిలాండుపై దాడులు

భారతీయుల సాయుధ శకటముల దళములు జపాను ఆక్రమణములోనున్న తాయిలాండులోనికి చొచ్చుకొనిపోయి శత్రువుకు చాలా సైనికనష్టము కలిగించెను. ఒక ముఖ్యమగు శత్రు సైనిక స్థావరమును నాశనమొనరించెను.

ఇంకను దక్షిణమున కాంటానులో గార్వాలిస్ సిక్కుదళములు జపాను సైనికదళములను తరిమివేసినవి.

మలయాలో బ్రిటిషుసేనలు స్థిరపడినవి

రాయిటరు ప్రధానవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

"మలయా తూర్పుకోస్తాలో చాలాచోట్ల సైనికులనుదింపి, బ్రిటిషు సైనికపక్షులను దూసుకొని ముందుకుపోవుటకు శత్రువు ఆకస్మికముగా ప్రయత్నించుటవల్ల కొంచెము తారుమారైన బ్రిటిష్‌సేన లిప్పుడు స్థిమితపడి జపాను సైనికుల నెక్కడను సముద్రపు ఒడ్డును యెక్కనీయకుండ చేయగలుగుచున్నవి.

జపాను సైనికులచే చుట్టు ముట్టబడిన కొలదిమంది బ్రిటిషు సైనికులు తమ సేనలలో తిరిగి చేరుకొనిరి. వారు ఆయుధములను కోల్పోవలేదు.

బ్రిటిషు సైనికనష్టము అత్యల్పము

బ్రిటిషు సైనికులకును, వారి పక్షమున పోరుచున్న సైనికులకును కలిగిన నష్టము చాలాస్వల్పమని లెక్కవేయగా తేలినది. నలుప్రక్కలనున్న జపానుసైనికులను కన్నార్గించి బ్రిటిషుసైనికులు తిరిగి తమ సేనలను చేరుకొనుట చూచినచో మలయాలో జరుగుచున్న యుద్ధమంత ప్రమాదకరమైనదికాదని తెలిసికొనవచ్చును. మలయా అరణ్యప్రదేశములలో సేనను చుట్టివేయుట కష్టసాధ్యమైనపని. ముట్టడికిలోనైన సైనికులు అడవుల వెంబడి తప్పించుకొనివచ్చివేయుటకు వీలు కలదు. బ్రిటిషువారి సైనికనష్టమే గాక ఆయుధనష్టముకూడ చాలా కొద్ది.

మలయామధ్యభాగమున పోరాటము

ఉత్తరమలయాలోనేగాక మలయామధ్యభాగములో కాంటానులోగూడ పోరాటము సాగుచునేయున్నది. రెండురోజుల క్రిందట ఇచ్చట నావలపైదిగిన జపానుసైనికులను మట్టుపట్టుట పూర్తియైనదని చెప్పుటకు వీలు లేదు. వితే క్రొత్తగా జపాను సైనికులు మరికొంద రిచ్చటి కింకను రాలేదు. గనుక బ్రిటిషు సైనికుల కెక్కువ కార్యభారము గలుగలేదు.

తాయిలాండుసరిహద్దువద్ద పోరాటం

ఉత్తరమలయాఅగ్రమున కోడాబహ్రూ కింకను ఉత్తరమున కెడాప్రదేశములో బ్రిటిషువారినే పైచేయి గానున్నది. తాయిలాండుమలయా సరిహద్దులోనున్న ఈప్రదేశమును రక్షించుటకు జపానువారు గొప్పసేనను చేర్చిరి.

తాయిలాండు సరిహద్దుమీదుగా గొప్పసేన వచ్చునా?

తాయిలాండు సరిహద్దుమీదుగానుగాని, కోటాబహ్రూమీదుగాను మలయాలోనికి జపాను ఎంతసైన్యమును చేర్చగలుగుననుట చాలా ముఖ్యమైన ప్రశ్న.

తాయిలాండునుండి మలయాకువచ్చు మార్గములను తమవశము చేసికొనిన తర్వాతగాని జపాను ఈపని చేయదు. అదిగాక ఫిలిప్పైయిన్సులో విజయము సమకూరినచే, మలయాలో జపాను పెద్దఎత్తున సేనను ప్రవేశపెట్టుటకు పూనుకొనును.

విమానదాడులు తీవ్రతరమగును

అంతవరకు విమానాశ్రయముల పైనను పట్టణములపైనను బాంబులు వేసి మలయా లో విమానబలాధిక్యత సంపాదించుటకు జపాను ప్రయత్నములు చేయుచుండును. పెనాంగుపైన జరిగిన అతి తీవ్రమైన విమానదాడి యిందుకు ఉదాహరణము. అచ్చట ఆస్తికి ప్రాణమునకు చాలా గొప్పనష్టము కలిగినది.

సైనికులకు సప్లయిలను కొనిపోవు బ్రిటిష్ విమానములను యుద్ధములో పడగొట్టుటకు, ఫైటరు బాంబరు విమానములను నాశనము చేయుట, పౌరజనమును హడలగొట్టుట, ఇవియే మలయాలో జపాను విమానదళము యొక్క ప్రధానోద్దేశ్యము.

జపాను విమాననష్టము

జపానువారనుకొన్నప్రకారము జరుగుచున్నదనుకొనుట మాత్రము పొరపాటు. జపాను విమానములు నాశనమగుచున్నవి. తనకింతదూరముగానున్న మలయాలో ఎన్ని విమానములను నష్టపడుటకు జపాను ఒప్పుకొనగలదు?

పీనాంగుపై మరల తీవ్ర విమానదాడి

పీనాంగు, డిసెంబరు 12:—

పీనాంగుపై ఇవాళ (శుక్రవారము) మళ్ళీ తీవ్రముగా విమానదాడులు జరిగినవి. పట్నముపైన చుట్టు జిల్లాలపైన మూడు దాడులు వేర్వేరుగా జరిగినవి. ఆస్తి చాలా నష్టమైనది. కాని, పట్టణ దిగువ భాగముంతా ఖాళీ చేయబడినది. కాబట్టి జననష్టము లెక్క చేయదగినది కాదు.

ఇవాళ రాత్రి కూడా మంటలు లేగుచుండినవి. పెద్ద నీటి గొట్టములు బద్దలైనందున ఫైర్ బ్రిగేడు పని చాలా కష్టమైనది.

హాంకాంగుపై బాంబులు కరపత్రములు

టోకియో, డిశంబరు 12:—

జపాను సైన్య బాంబర్లు పెద్ద జట్లుగా వెళ్లి శుక్రవారం ఉదయం హాంకాంగుపై దాడిజరిపినవి. అవి బాంబులనేకాక కరపత్రములను కూడ పడవేసినవి.

బ్రిటిషుసేనలు కౌలూనుకు ఉపసంహరించుట

లండన్, డిసెంబర్ 12:—

కొన్ని బ్రిటిషు ముందరి స్థానములపై ఒత్తిడివల్ల, ముందు ఏర్పాటు ప్రకారం బ్రిటిషుసైనికులు అముందరి స్థానములనుండి కౌలూను వైపునకు ఉపసంహరించుచున్నవని ఇవాళ ఉదయం లండన్ అధికారబృందములవారు తెలిపిరి.

హాంకాంగు పరిస్థితి

హాంకాంగుకు బయటి ప్రపంచానికి మామూలుగా ఉండే సమాచార మార్గములు తెగిపోయినందున హాంకాంగు పరిస్థితి గురించి ఏమిన్ని సరిగా తెలియుటలేదు. అక్కడి లంకపైన, ఖండభాగములపైన తీవ్రంగా, తరుచుగా విమానదాడులు జరుగుచున్నవి. కాని "హాంకాంగు పరిస్థితిలో మార్పు యేమీలేదని" తూర్పు సైన్యాధికారులు తెలిపినది తప్ప వేరేవార్తలేదు.

హాంకాంగు-క్వాంటంగు సరిహద్దు సమీపమున వైనాసేన లున్నదని తెలియుచున్నది. కాని అవి యెక్కడ ఉన్నది సరిగా తెలియదు. బ్రిటిషు సేనలపై ఒత్తిడి తగ్గించుటకు అవి యేమైనా చేయగలుగునేమో తెలియదు.

ఫిలిప్పైనులమీద జపాను విమానాలదాడులు

లుజానుమీద ఎక్కువపోట్లు

అనేకవిమానాలు పాల్గొనెను

దక్షిణమందు జపానుసేనలు దిగెను

మనిలా, డిసంబరు 12.—

అధికసంఖ్యాక జపాను విమానాలు శుక్రవారం ఉదయమున ఫిలిప్పైనులమీద దాడి సలిపినవనియు 11 విమానాలు కూల్చబడెననియు దూరప్రాచ్య యుద్ధప్రకటన తెలుపుచున్నది.

వాషింగ్టన్, డిసెంబరు 13:—

సాయం 5 గంటలకు వెలువడిన సైనికశాఖ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

ఫిలిప్పైనురంగంలో జపాను విమానాలు యీరోజంతయు, మరుకుగా విహరిస్తూ మనీలా ప్రాంతముమీదను, మిండానో దీవిలోని డానోమీదను దాడులుసలిపెను. విగాన్‌కు దక్షిణమున సాన్‌ఫెనాండో ఉత్తరమునలుజాన్‌లో లింగాయనునందును దిగటానికి యత్నించిన జపానుసేనలు వ్రతిఘటింపబడెను.

లుజాన్ దీవికి ఉత్తరమున టుగూగరోలోను, ఈశాన్యమున ఇలిగాన్‌లోను జపాను ఆకాశఛత్రయోధులు దిగి వ్యవహరిస్తున్నట్లు తెలుపబడుచున్నవి. ఈ దీవికి అత్యంత దక్షిణమందు లెగాస్పి సమీపంగా శత్రుసేనలు దిగెను.

లుజాన్ పశ్చిమకోస్తాలో జాంబెల్ రాష్ట్రానికి పశ్చిమంగా శత్రునావలు చేరియున్నవని వెనుక అందినవార్తలు స్థిరపరచబడెను.

110 విమానాలకుపై పాల్గొన్నవి

మనిలా, డిసెంబరు 12:—

ఫిలిప్పైనులమీద శుక్రవారం ఉదయమున జరిగిన విమాన దాడులలో 113 జపాను విమానాలుపాల్గొన్నవని యొక సైనికోద్యోగి తెలిపెను. లుజాన్‌కు సైరుతి బంటాంగాస్ రాష్ట్రంమీద తీవ్రదాడి జరిగెనని ఆ అధికారి తెలిపెను. ఇక్కడ 6 మంది ఫిలిప్పైను వైమానికులు 27 జపాను విమానాలు కలిగిన రెండు దళాలతో పోరాడుట ప్రారంభించి రెండు జపానువిమానాలను పడగొట్టిరి. ఇంతలోగా జపాను విమానాలు చెదిరిపోయి మేఘాలలో దాగుకొన్నవి.

జపానీయులు నౌకాస్థావరాలను బాంబుచేయుట

మనిలా, డిశం 12:—

జపాను విమానాలు సుబిక్ ఘాతమున ఒలాంగపో నౌకాస్థావరమును ఉత్తర మనీలాలో క్లార్కుఫీల్డును బాంబుచేసినవనియొక సైనికోద్యోగి ప్రకటించెను.

క్యావిటే నౌకాస్థావరానికి విశేషనష్టం

మనిలా, డిసెంబర్ 12:—

బుధవారంనాడు క్యావిటే నౌకాస్థావరంమీద జపాను విమానాలు చేసిన దాడివల్ల విశేషనష్టం కలిగెననియు, కొన్ని చిన్నపడవలు చెడెననియు, అడ్మిరలు హార్టుగారు ప్రకటించిరి.

క్యావిటేనగరంలో విశేష జననష్టం కూడా జరిగెననియు, ముఖ్యంగా సివిలియనులు చాలా నష్టమైనట్లును, యీ సంఖ్యనివరాలు పూర్తిగా నిర్ణయం కాలేదనియు, అడ్మిరలు హార్టుగారు తెలిపిరి. జపానువారిదృష్టిప్రకారం యీదాడి జయప్రదమనియే యెంచవచ్చును.

20 విమానాలు హవాయిలో పడగొట్టబడెను

డిశంబరు 7 వ తేదీని హవాయిమీద దాడి సలిసిన జపానువిమానాలు పడగొట్టబడెనని కింగ్‌గారు తనకు పాయింటు డెక్స్టరు గవర్నరునుండి వార్త వచ్చినట్లు తెలిపిరి.

అమెరికా విమానాలకు స్వల్పనష్టం

మనిలా, డిసెంబరు 12:—

యుద్ధం ప్రారంభమైనప్పటినుండి అమెరికా నౌకాశాఖ మూడు విమానాలను మాత్రమే గోల్పోయినట్లు అడ్మిరలు హార్టుగారు చెప్పిరి. విమానాలకు చాలావరకు ఫిరంగి గుండ్లచే తూట్లు పడెనని చెప్పిరి. అమెరికాకు విమానాల నష్టం అతి స్వల్పంగానే నున్నది. అమెరికా విమానాల ఎక్కువగా శత్రువుపై దెబ్బతీస్తున్నవి.

ఉత్తర లూజానులో అప్పారిలో దిగియున్న జపానుసేనకు చెందిన రెండు విమానాలను అమెరికా వైమానికుడొకడు కూల్చెననియు, సేలమీద 12 విమానాలను మరఫిరంగులు ప్రేల్చి చెడగొట్టెననియు నౌకసైనికాధికారి తెలిపెను.

హవాయిలో జనచ్ఛేదం

వాషింగ్టన్, డిసెంబరు 12:—

హవాయిమీద ఆదివారంనాడు జరిగిన జపాను విమానాలదాడి ఫలితంగా యిప్పటివరకు మొత్తంమీద 158 ఆఫీసర్లు యితరులు చనిపోయినట్లు తెలుపబడుచున్నది. అపుడు మరణించిన మరి 37 మంది సోల్జర్ల పేరు యీవాళ ప్రకటింపబడెను.

ఓహూదీవి మీద ఆదివారం దాడి

49 సివిలియనులు మరణించిరి

హోనోలులూ, డిశంబరు 12:—

డిశంబరు 7 వ తేదీని దాదాపు 100 శత్రు విమానాలు ఓహూదీవి మీద 5 మారులు వేర్వేరు సమయమున దాడి సలిపినవని యిపుడు తెలుస్తున్నది. 49 సివిలియనులు మరణించిరి. 100 మంది గాయపడిరి.

తరువాత దాడిలేదు

ఆదివారం తరువాత ఓహూదీవి మీద యిప్పటివరకు మళ్లీ దాడి జరుగలేదు.

లుజాన్ మీద పోట్లు

వాషింగ్టన్, డిశంబరు 12:—

జపానీయులు లుజాన్‌ను తూర్పు పశ్చిమ కోస్తాల వైపునుండి పలుచోట్ల దాడి చేస్తున్నారని యుద్ధశాఖ ప్రకటిస్తున్నది.

లుజాన్ దీవిని జపానీయులు పలుచోట్ల బలిష్ఠమైన సేనలతోపోటు తగిలిస్తున్నారు. లెగాస్పి సమీపమునను క్యాంబెల్స్ పశ్చిమ కోస్తాలోను శత్రుసేనలు చేరియున్నవి. అప్పారి, లిగాన్‌వద్ద శత్రువు తన సేనలు పెంచుతున్నాడు.

హవాయిలో శత్రు చర్యలు లేవు.

పశ్చిమకోస్తాలో పరిస్థితి ఏమీ మారలేదు అని యుద్ధప్రకటన తెలుపుచున్నది.

లెగాస్పిలో శత్రుసేన దిగుట

మనీలా, డిశంబరు 12:—

చిన్నశత్రుసేనయొకటి లెగాస్పిలో దిగెనని వార్త తెలిసినట్లు అధికార ప్రకటన తెలుపుచున్నది.

ఉత్తర లుజాన్‌లో శత్రువు తన బలమును పెంచుకొనెను; గానిపరిస్థితిలో విశేష మార్పు కలుగలేదని ఒక సైనికోద్యోగి చెప్పెను.

దక్షిణ లుజాన్‌లో దిగినట్లు జపానీయులనుట

బర్లిన్, డిశంబరు 12—

ఫిలిప్పైనుల ప్రధాన దీవియైన లుజాన్‌దక్షిణమందు జపాను సైన్యము నౌకాశాఖము ప్రకారం ప్రాతఃకాలమున దిగినదనిజపాను సైనికశాఖ తెలిపినట్లు జర్మను అధికార వార్తాసంఘానికి టోకియో నుండి అందినవార్త తెలుపుచున్నది.

లుజాన్‌లోదిగే యత్నాలం ప్రతిఘటింపబడెను

వాషింగ్టన్, డిశంబరు 12:—

లుజాన్‌లో విగాన్ సాన్‌ఫెర్నాండో లింగాయన్ సమీపమున దిగటానికి యత్నించిన జపానుసేనలను అమెరికాసేనలు జయప్రదముగా వెనుకనెట్టెనని శుక్రవారం రాత్రి వెలువడిన యుద్ధశాఖ ప్రకటన తెలుపుచున్నది. లుజాన్ దీవికి ఉత్తరాన ఈశాన్యమున టుగూగరో ఇలిగాన్‌వద్ద శత్రు ఆకాశఛత్రయోధులు వ్యవహరిస్తున్నారు.

లిబియాలో బ్రిటిషు పురోగమనం

టొబ్రూకు పడమరనున్న గజలాకు చేరుట

361 వ జర్మను ఆఫ్రికా రెజిమెంటు నాశనమైనది

బ్రిటిషుసేనకు కొత్తసేనాని నియామకము

కెయిరో, డిసంబరు 12:—

టొబ్రూకునుండి న్యూజిలాండుసేనలు గజలాకు తూర్పుగానున్న ఒక చోటికి చేరరని అధికారరీత్యా తెలుపబడెను. ఇండియను బ్రిటిషుసేనలు గజలా దక్షిణమున దిబ్బవద్దకు చేరినవి. లిబియాలో ఇటీవల యుద్ధమందు 361 వ జర్మను ఆఫ్రికా రెజిమెంటు నాశన మొనర్పబడినదని తెలుపబడెను.

కైయిరో అధికారప్రకటన

మధ్యప్రాచ్య సైన్యాధికారులు ఇట్లు ప్రకటించిరి:—

వాతావరణస్థితి బాగాలేకున్నా, రెండు దినములనుండి గొప్ప గాలిదుమారములేకున్నా, మనసేనలు ప్రతిచోట శత్రువుకు ఒత్తిడికలిగించుచూ, వాయవ్యంగా ముందుకు సాగుచున్నవి. నిన్నటొబ్రూకునుండి న్యూజిలాండు సయినికులు గలాకుసరిగా తూర్పునున్న ఒకచోటికి చేరిరి. అగ్నేయమునుండి ఇండియను, బ్రిటిషుసేనలు గజలాదక్షిణమున ఒకదిబ్బవద్దకు చేరిరి. 500 మంది జర్మను ఇటాలియను ఖైదీలను పట్టుకొనిరి. గజలా పడమరవైపునకు సెట్టుకొని పోయి అక్కడ మరి 120 మంది ఖైదీలను పట్టుకొనిరి.

అక్రోమాప్రాంతము శత్రుశూన్యముగ జేయబడెను. 12 వ డిశంబరున ఆ ప్రదేశమునకు పడమర శత్రువాహినులపై దాడి జరుపబడెను. అనేక శత్రులారీలు నాశనమొనర్పబడెను. లేదా పాడుచేయబడెను. ఫిరంగులు, మోటారుబండ్లు, 800 మంది ఖైదీలు, విస్తారమైన సామగ్రి పట్టుబడెను.

వాతావరణం అమిత అధ్వాన్నంగా నున్నా, మన విమానములు యుద్ధప్రాంతమున తిరిగి శత్రు వాహినులపై బాంబులు వేసినవి. మెట్టసేనలకు చాలాసహాయంచేసినవి.

త్వరితగమనము

లండను, డిసెంబరు 12:—

గురువారంనాడు లిబియాలో బ్రిటిషు సైన్యపురోగమనము త్వరితంగా జరిగినదని ఇక్కడి సైనికబృందములు తెలుపుచున్నారు. గజలాలోనికి బ్రిటిషుసేనలు ప్రవేశించకపోయినా దానిని చుట్టివేసిరి. ఈ త్వరితగమనమువల్ల, ఇన్నాళ్లు టొబ్రూకువాయవ్యమూలన కాపలాఉండిన రెండు ఇటాలియను కాల్బలడివిజనులకు పోలిషుసేనల ఒత్తిడి తగులుచున్నది. ఇటాలియను లుగ్గీ పారిపోగలుగుటకు ముందే బ్రిటిష్‌బలములు గజలా దక్షిణమునకు చేరినవని అనుకొంటున్నారు. గజలా జర్మనులకు ముఖ్యసరఫరా కేంద్రముగా నున్నది. అక్కడనున్న జర్మను సామగ్రి కొట్లకు ప్రమాదం కలగడం ఈ గమనంవల్ల చేకూరిన మరొకఫలితము. ఆ సామగ్రి ఈ పరకే బ్రిటిషువారికి చిక్కియుండవచ్చును. ఈ గమనములో ఉభయసేనలు తలపడలేదు. బ్రిటిషు సంచారశతఘ్నులు పారిపోవుచున్న ఆక్సిసుబలములపై గుండ్లు గుప్పించినవి. వెనకబడిన జర్మనులను, ఇటాలియనులను ఇతర బ్రిటిషుదళములు ఖైదుచేసినవి.

361 వ జర్మను రెజిమెంటు నాశనము

కెయిరో, డిశంబరు 12:—

ఇటీవల లిబియాలో జరిగిన యుద్ధమందు 361 వ జర్మను ఆఫ్రికా రెజిమెంటు నాశన మొనర్పబడిన దని ఇవాళ బయలుపెట్టబడెను. అందులో మిగిలిన వారు తమకు విమానములనుండి టాంకులనుండి రక్షించుకొనుటకు సాధనములు లేకుండెనని చెప్పిరి. టాంకులు విమానములు లేవనిరి. నవంబరు 21 నుండి ఆహారము కరవగా నుండెనని చెప్పిరి.

ఆ రెజిమెంటులో ఎక్కువ రిజర్విస్టులుండిరి. 30-40 ఏండ్ల మధ్యవారు ఎక్కువగా నుండిరి. అనేక మంది ఫ్రెంచి విదేశీయులు లో పనిచేసిరి. వారిని ఆఫ్రికాలో పనికి చేర్చుకొనవలసినదని హిట్లరు ప్రత్యేక ఫర్మానా ఇచ్చినమీదటనే వారిని జర్మనుసేనలో చేర్చుకొనిరి. ఆ రెజిమెంటు నవంబరు ప్రారంభమున ఆఫ్రికాకు తొందరలో పంపబడెను. అందులో రాజకీయ అసంతృప్తి విస్తారంగా నున్నది. నవంబరు 28 న బ్రిటిషు టాంకుదాడిని ఆ రెజిమెంటు భరించి, చాలా నష్టపడినది. మిగిలిన వారిని న్యూజిలాండర్లు పట్టుకొనగా, జర్మను టాంకులు విడిపించి, మళ్లీ తగిన ఆయుధములు లేకున్నా యుద్ధమునకు డిసెంబరు 2 న దూకించిరి. వారు అమిత నష్టపడి, లొంగిపోయిరి.

టొబ్రూకు సేనాని

టొబ్రూకునుండి ఆస్ట్రేలియనులను పంపివేసిన తర్వాత టొబ్రూకుసేనలకు మోర్సుహెడ్ సేనాని తర్వాత మేజరు జెనరలు ఆర్. యం. స్కోబీనాయకుడుగా నుండెనని ఇప్పుడు తెలుపవచ్చును.

కొత్త బ్రిటిషుసేనాని

లండన్, డిశంబర్ 12:—

లిబియాలో 8 వ బ్రిటిషుసైన్య నాయకుడుగా జెనరల్ సర్ ఆలన్‌కనింగాంగారి బదులు నియమింపబడినట్లు చర్చిలుగారు కామన్సు సభలో తెలిపిన మేజర్ జనరల్ యన్. యమ్. రిచీ 44 ఏండ్లవాడు. 1914 డిసెంబర్‌లో అతడు బ్లాక్‌వాచ్ రెజిమెంటులో సెకండ్ లెఫ్టెనెంటు అయినాడు. గత సంగ్రామంలో గాయపడి, డి. ఎస్. ఓ. ఎమ్. సి. గౌరవము లందుకొంది నాడు. ఆ యుద్ధానంతరము అతడు స్టాఫ్‌కాలేజీలో పాసయి, యుద్ధకార్యాలయమున, ఇండియాలో ఉద్యోగములుచేసెను.

బర్మాపై శత్రువిమానములు

టెనాసరిం డివిజనులో విమానదాడి హెచ్చరిక

పౌరరక్షణశాఖ జాగ్రత్త

రంగూన్, డిసెంబరు 12:—

ఇవ్వాళ మధ్యాహ్నం టెనాసరిం డివిజనులో విమానదాడి హెచ్చరిక చేయబడినట్లు బర్మా సివిలియన్ డిఫెన్సుశాఖవారు ప్రకటించిరి. మధ్యాహ్నం 12-30 గంటలకు శత్రువిమానశ్రేణి టెనాసరిండివిజను దక్షిణభాగముమీదికి వచ్చెననియు, బాంబులేమియును వేయలేదనియు ఆప్రకటనలో గలదు. విమానదాడి హెచ్చరికచేసినను ప్రజలు శాంతముగనేయుండిరి. ఈ హెచ్చరిక చేయగానే ఆప్రదేశమున పౌరరక్షణశాఖ స్వచ్ఛందసేవకులు ముందుకువచ్చి పనిచేయసిద్ధమైరి. (ఆ. ప్రె)

వేక్, మిడ్వేదీవులు యింకా అమెరికనుల వశంలోనే యున్నవి

వాషింగ్టన్, డిసెంబరు 12:—

వేక్, మిడ్వేదీవులు యింకా అమెరికనుల వశంలోనే యున్నవని నౌకాశాఖ ప్రకటిస్తున్నది.

సహజ సౌందర్యము

'కామినియా' నూనె ప్రతిరోజూ వాడుట వల్ల వేలకొలది స్త్రీలు తమ కేశ సౌందర్యాన్ని పెంపొందించుకొంటున్నారు. దీనిని వాడిన పండ్రెండు కలు బాగా పెరిగి మెడదుకు చలవచేయును.

కామినియా నూనె
(రిజిస్టర్డు)

సీసా 1-కి రూ 1/- 3 సీసాలకు రూ 2/10. వి. పి. ఛార్జీలు వేరే. ఉచితమైన మోస్తరు సీసాకు మూడుకాసుల బిళ్లను పంపండి.

ఓటో దిల్‌బహార్
(రిజిస్టర్డు)

ప్రాదేశ విశిష్టతగల చక్కని సువాసన ద్రవ్యము. చాల పరిమాణము. ఎంతకాలమైనా వాసనపోకుండ నుండును.

½ ఔన్సు రూ 1/4- ఒక డ్రాము అ॥ 12/- వి. పి. ఛార్జీలు వేరే.

సువాసనగల, కార్డు 1 అణా. ఉచితమైన మోస్తరునకు 2 అణాల బిళ్లలు పంపండి.

సోల్ ఏజెంట్లు:
ANGLO-INDIAN DRUG & CHEMICAL CO., BOMBAY. 2

సౌందర్యము మిమ్ము బహూకరించును

ప్రతిస్త్రీయును తనసహాయము ప్రకృతికి కావలెనని తెలుసుకొన్నచో, అందమయిన ముఖవర్చస్సు పొందగలరు. ముఖవర్చస్సు మందముగనగు, అతుకులతుకులుగా నుండినప్పుడు దానిని పోగొట్టుటకుగాను, ప్రతి రాత్రియు మీ ముఖమునకు, మెడకు మెర్కొలైజ్డు వాక్సును రుద్దవలెను. మీరు నిద్రించునప్పుడు, యీ మెర్కొలైజ్డు వాక్సు మీకు తెలియకుండా, ఆ పేరుకొనిన పాతచర్మపు పొలుసులు, గాలికి పగిలినచర్మమును కరిగించి అడుగున కొత్త చర్మమును చేకూర్చును. జాగ్రత్తగా మెర్కొలైజ్డు వాక్సును తప్పక తెచ్చుకొనుడు (జంతువులకొవ్వు కలియనిది.) ఏలయన, దీనికివలె సహజమార్గమున మరొక క్షేమదియును చేయజాలదు. కెమిస్టులు, షాపులు, బజార్లలో దొరకును.

No. 3

Mercolized Wax

మీ ఊపిరిలో దుర్వాసన ఉండిన ఆరోగ్యము సరిగా ఉండదు

ప్రతిదినము మీకాలేయమునుండి 2 పింటుల పైత్యరసము పేగులలోనికి ప్రవహించుచుండనిపక్షమున మలబద్ధము ఏర్పడును. తిన్న ఆహారము సరిగా జీర్ణముకాక 28 అడుగుల పొడుగున్న పేగులలో క్రుళ్లుచుండును. ప్రతి 6 నిమిషములకు ఈ క్రుళ్లిన పదార్థములనుండి విషవాయువు శరీరమునకంతకు వ్యాపించుచుండును. అందుచే చిరాకుగాను, నిస్సత్తువగానుండి ఏపనిచేయలేకుండా ఉందుము. మన మిత్రులు మన నోటినుండి వెలువడుచుండు దుర్వాసనను గ్రహించుచుందురు. మలబద్ధమును తొలగించుటకు అనుకూలించునని నోరు కడుగుకొనుటకు ఉపయోగించు లోషనులు ఇందులకు కొంచెము తోడ్పడును. కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు సేవింపుడు. కీటివలన 2 పింటుల పైత్యరసము నిరాటంకముగా ప్రవహించుచుండును. మీరు ఉత్సాహముగా నుందురు. కొనేటప్పుడు కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలనే (Carter's Little Liver Pills) అడిగి దానినే కొనుడు. Carter 41

ఇరిగేషను డెయినేజి మరమ్మతులు

వలంటరీసెస్సు బిల్లు

మదరాసు ప్రభుత్వంవారు క్రొత్తచట్టం ప్రకటించుట

మదరాసు, డిశంబరు 11:—

మదరాసు ఇరిగేషను వలంటరీ సెస్సు బిల్లును ప్రభుత్వంవారు ప్రజాభిప్రాయము కొరకు 9 వ తేదీ ప్రకటించిరి. జనవరి 24 వ తేదీగా దాని వ్యవధి కార్యదర్శి పేరన ఆత్రేయపుర పంపుకోవలెను. అందలి కారణోద్దేశములు యిట్లు పేర్కొనబడెను:—

గవర్నమెంటు భూములందు ఇరిగేషను డ్రెయినేజి మరమ్మత్తు పనులు గ్రామస్థులందరి పనులు కృషి లేక ధనసహాయమువలన జరుగవలసియున్నది. దానినే కుడిమరమ్మత్తు అంటారు. దీనికి బదులు వలంటరీ సిస్టమనూలు చేయుటకు ప్రభుత్వంవారికి అధికార మొసంగుచు యీ చట్టము చేయదలచిరి. పెక్కు జిల్లాలలో రయితులు యీ దిగువ కుడిమరమ్మత్తు పనులు చేయవలసియుండును:—

1. వర్షపునీరు, పశువుల, వడగళ్లవలన చెరువుగట్లు కాలవగట్లపైన ఏర్పడు గోతులు గట్లలో పూడ్చుట.

2. గట్లపై బ్రహ్మజెముడు మున్నగు చినా కారమును డొంకలను నాశనంచేయుట.

3. ఎగ్జిక్యుటివు ఇంజనీరు కెడుగా నెంచు నట్టి డొంకలను చెరువుగట్లనుండి తొలగించుట.

4. చెరువులు, నదులు కాల్వలనుండి పొలములకుపోవు నీటిమార్గములందు బండు తీయుట.

5. చిన్నకాల్వలందు మట్టిపనిచేయించి, పొలములకు నీటిసరఫరాకు అడ్డులేకుండ చేయుట.

6. చెరువులకు పల్లపుకాల్వలన్నీ సరిగ నుంచుట.

7. వర్షాకాలమునందు అన్నిచెరువుల గట్లు కాపాడుట; నీటిచే తరిగిపోవుగట్లలో కట్టి మొలిపించుట, గట్లు తెగిపోకుండ యిటువంటి చిన్నపనులు చేయించుట

8. వ్యవసాయకాలమునందు అవసరమగు చోట్ల వలయపుగట్లనుకట్టి, గట్లు తెగిపోకుండ చూచుట; ప్రభుత్వంవారికిని రయితులకును ఉభయులకు అవసరమగు యిటువంటి రక్షణ కార్యములను అచ్చోటనుండు గ్రామస్థులే చేయగల్గుదురు కావున అవి సకాలమున చేయించి నష్టం రాకుండ శ్రద్ధవహించుట.

గ్రామస్థులను రయితులలో ఐకమత్యం లేకుండుటవల్లను, పార్టీ తగవులుండుటవలనను, భూస్వాములు గైరుహాజరగుచుండుటవలనను, యిట్టి పనులు సాధారణంగా అశ్రద్ధచేయబడుచుండును. కావున రయితులకు ప్రభుత్వంవారికిగూడ నష్టం కలుగుచున్నది.

మదరాసు కంపల్సరీ లేబరు ఆక్టు ప్రకారం కుడిమరమ్మత్తు పనికి సహాయం చేయవలసినవారు అట్టి పని కారణంలేకుండా మానివేసినచో తొలిదిగా ఉత్తరువు ప్రకారం గ్రామపెద్ద అడిగినపుడు పనిచేయ నిరాకరించునపుడు, ఆపని కూలికి రెండింతలు ద్రవ్యం అతడు యిచ్చుకొనవలసియుండును. కాని యిది అమలుజరిపే సాధనంమాత్రం చాల చిక్కులతో కూడుకొనియున్నది.

ఈవిషయం దష్టదఫాలఆలోచించి, రయితులలో అధికసంఖ్యాకులంగీకరించినచో కుడిమరమ్మత్తునకు ఒక పెసు (పన్ను) విధించుటమంచిదని అధికారులు అనధికారులు గూడ తలంచిరి. తిరుచునాపల్లి, సేలం, చంగల్పటు, మధుర జిల్లాలలో యీపన్ను విధించబడుచున్నది. దక్షిణ ఆర్కాటుజిల్లాలో గూడ యీపన్ను వసూలుకి అనుమతించబడెను.

ఈపన్ను కేవలం ఐచ్ఛికమయినది. యిష్టంలేని భూస్వాములపై బలవంతంచేయ కీలులేదు. ఈపెసువసూలునకు చట్టఅధికారమొసంగుటకును, ఏదేని రయిత్వారీగానాలో ఇరిగేషను లేక డ్రెయినేజి పనులు చేయించుటకు పెసు వసూలు చేయుటకును అవకాశం కలుగ జేయుటకును యీ చట్టము ఉద్దేశింపబడినది.

ఇరిగేషను లేక డ్రెయినేజి పని క్రింద నున్న భూముల రిజిస్టర్డు స్వంతదారులలో 2/3 మంది కోరినచో యీ పన్ను పాలీసా వసూలు చేయబడును. అపుడు రయితులు కుడిమరమ్మత్తు పనులు ఆచారం ప్రకారం చేయు నవసరంవుండదు. ఈ శిస్తు వసూలు నిధిలోకి ఇరిగేషను డ్రెయినేజి పనులు చెడిపోకుండ ఉంచబడును. 2/3 వంతు మంది భూస్వాములు వలదన్నచో పన్ను వసూలు రద్దుచేయబడును. పెసు కోరగానే యివ్వాలి, బాకీలు భూమిశిస్తు బాకీలపాలే వసూలు చేయబడును.

అమరసింగు అరెస్టు

లాహోరు, డిశంబరు 12:—

సర్దారు అమరసింగుగారు, ఈస్టరను పాసయిటీ కార్యదర్శి డిఫెన్సుకూలు 129 ప్రకారము అరెస్టు చేయబడిరి. వారి యిల్లు సోదా చేయబడి ఒక టైపు రైటరు, కొన్ని పుస్తకాలు తీసుకొనిరి. (అ. ప్రె.)

మధురలో పోలీసు కాల్పులు

నూలుధర పెరిగిన ఫలితం

మదరాసు, డిశంబరు 12:—

నూలుధర పెరిగినందున నేకగాండ్రు మంగళవారమునాడు తమ కష్టములను ప్రకటించుకొనుటకు ఊరేగింపు జరిపిరి. రాత్రి కొందరు దుకాణములకు లూటీ చేయడానికి ప్రయత్నించిరి. పోలీసు వచ్చి, చేదుమరుగు కూడా అట్లే గుంపులు గూడి ప్రజలనిలిచి వ్యాపారానికి విరోధం కలిగించుచుండగా చెదరగొట్టిరి. పోలీసు వారిపైరాళ్లుగుప్పబడెను. కొందరికి గాయములయ్యెను. కొందరు అరెస్టుచేయబడిరి.

నిన్న ఉదయం 200 మంది ఒక ధాన్యపు కొట్టును లూటీచేసి 30 బస్తాలు ఎత్తుకపోయిరి.

ఐదు గుర్రపు బళ్ళ ఎక్కువ మంది బయట తిరుగరాదని మేజస్ట్రేటుగారు ఉత్తరువు చేసిరి. నిన్న సంతలో కొంత గలాటా జరిగెను. పోలీసువారు గస్తీ తిరుగుచుండిరి.

మధ్యాహ్నం మండపోలీసుస్టేషన్ ఎదుటనే విశేషంగా జనసంఘము గుమిగూడి కోలాహలం చేయుచుండిరి. రాత్రి 8-15 గంటలకు పోలీసువారు తుర్పు మార్గంలో జనసంఘంపై పోలీసులు తుపాకులు కాల్చిరి. 6 గురు గాయపడిరి. ఒక దుకాణం కొల్లబడుటచే గుంపు యీ విధంగా చెదరగొట్టవలసివచ్చెను. గాయపడినవారిలో ఒకడు చనిపోయెను. పరిస్థితులు క్లిష్టముగనేయున్నవి.

కొందరు దుండగీండ్రు యీఅల్లరికి కారకులని మదరాసు ప్రభుత్వంవారికి రిపోర్టు వచ్చెను. సేలంలో యిచ్చినట్లు యిక్కడ చేతగాండ్రకు సానుభూతిగ్రాంటు యిచ్చు వుద్దేశము ఇప్పటికి లేదని తెలియుచున్నది.

ఆంధ్ర వ్యాయామక్రీడలు

కాస్‌మోపాలిటన్ క్లబ్బు టెన్నిసు ఆటలు

టి. ఏ. రామారావు-యన్. రామారావును వోడించుట

రాజమహేంద్రవరము, డిశంబరు 11:—

ది రాజమహేంద్రవరము కాస్‌మోపాలిటన్ క్లబ్బు టెన్నిసు ఆటలు 4 వ తేదీ ప్రారంభమైనవి. సెమిఫయినల్సు ఫలితములను యీ క్రింద పొందుపరచుచున్నాము.

సింగిల్సు:—టి. వెంకట్రావు-కె. వి. నారాయణను వోడించెను 7-5, 2-6, 6-1, టి. ఏ. రామారావు (సెన్సు రాజధానిలో రాంకు నెం 7) యన్. రామారావును (సెన్సు రాజధానిలో రాంకు నెం. 4) వోడించెను. 4-6, 6-4, 6-3.

మెన్సడబుల్సు:—టి. ఏ. రామారావు, పి. సీతారామయ్యలు నార్తుఈస్టు కట్టూరు కుమారరాజాను యన్. వెంకట్రావును వోడించిరి. 6-1, 6-1 యన్. రామారావు, దొరయ్యలు ఏ. రామారావు, జట్టు, యు. ఆర్. యన్. సత్యనారాయణలను వోడించిరి. 6-1, 6-3.

మిక్సడు డబుల్సు:—అనంతపతి, ఎస్. రామారావులు ఆప్పాచూపురారిని, యన్. వెంకట్రావును వోడించెను. 6-1, 6-1.

(స్వ. వి.)

కీ॥ శే॥ కాసరబాదా వెంకటచలపతిరావుగారు

రాజమహేంద్రవరము, డిసెంబరు 11:—

రిటైర్డు సబురిజిస్ట్రారును, ఓరియంటల్ ఇనస్పెక్టరుగారను శ్రీ కాసరబాదా నారాయణస్వామిగారి జనకులును శ్రీ కాసరబాదా వెంకటచలపతిరావుగారు, నిన్న శ్రీ నారాయణస్వామిగారి వసతిగృహమున, 73 వ సంవత్సరమున, గుండె ఆగిపోవుట వలన చనిపోయిరని తెల్పుటకెంతయు విచారించుచున్నాను.

చనిపోవుటకు మూడుగంటల పూర్వము వారు సన్యాసి ఆశ్రమమును స్వీకరించిరి. వారి కళేబరమును నిన్నరాత్రి, రాజమండ్రి, నడికోడావరిలో శాస్త్రోక్తముగా పడవేసిరి. (స్వ. వి.)

కీ॥ శే॥ యనమండ్ర దక్షిణామూర్తి శాస్త్రి

నిడదవోలు, డిసెంబరు 7:—

మంత్రశాస్త్ర ప్రవీణులున్నూ, శ్రీవిద్యోపాసకులున్నూ, పూర్వదీక్షితులైన శ్రీ యనమండ్ర దక్షిణామూర్తిశాస్త్రిగారు నిన్న సాయంకాలము నిడదవోలులోని ఎల్. ఎఫ్. ఆసుపత్రియందు నిర్యాణమొందిరని తెల్పుటకు చిక్కిలి విచారించుచున్నాను.

బోర్డు హైస్కూలులో ఉపాధ్యాయులుగా యుండిరి. వీరికి మన ఆంధ్రదేశములోనేగాక మహారాష్ట్రదేశములందు వందలకొలది శిష్యులు కలరు. (పి. వి.)

కీ॥ శే॥ రా. బ. వి. తిరువేంగడత్తాను చెట్టిగారు

మదరాసులో ఆర్యవైశ్య వర్తకప్రముఖులు. ఇంపీరియలు బ్యాంకు డైరెక్టరు. ఈ వారంలో మరణించిరి. పెరుమాలు చెట్టిగారు పెనీ యజమానులు. గొప్పదానాలు చేసేవారు.

కాంగ్రెసు వైఖరి, మారునా?

డాక్టరు పట్టాభి సమాధానం

(మా ప్రత్యేకవిలేఖరి)

బందరు, డిసెంబరు 10:—

జపానుదేశము కూడా యుద్ధము ప్రకటించిన తరువాత కాంగ్రెసువర్గము మన దేశరక్షణకు ప్రయత్నాలు చేయకుండా యుద్ధప్రయత్నములకు దూరముగా వుండుట మేలా? అని మా ప్రత్యేక విలేఖరి డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని ప్రశ్నించగా వారు యీ క్రిందివిధముగా సమాధానము నిచ్చిరి.

మీరు నాకొకస్వంతదేశమున్నదని భ్రమపడుచున్నారు. నాకటువంటి దింకాలేదు. నేను బానిసనైనప్పుడు నేను నివసించు దేశము నాదని తలంపను. హిందూదేశమే గనుక నా దేశము యిట్లయితే నేనుజాని రక్షణకర్తయని గుర్తింపబడాలి. నేను రక్షణకర్తనా? బ్రిటిషువారు ఇది నాస్వదేశమని గుర్తిస్తారా? అట్లా అయితే నన్ను నాదేశాన్ని స్వతంత్రులని ప్రకటించాలి. అలా ప్రకటింపబడిన తరువాత నన్ను ప్రస్తుత యుద్ధ ప్రయత్నములకు దోహదమిస్తారా అని అడుగవచ్చును. అప్పుడు నేను మా దేశస్థులు-స్వేచ్ఛగా-యెవరివత్తిడి లేకుండా-సమాన దేశమై యీ యుద్ధంలో చేరాలాలేదా అని నిర్ధారణ చేస్తాము. కనడా, ఆస్ట్రేలియా దేశములవలె స్వేచ్ఛగా, మనం అసెంబ్లీలో వోటుచేసి యుద్ధంలో చేరా మని నిశ్చయించినట్లయితే తప్పకుండా యుద్ధంచేసి దేశాన్ని రక్షించికొంటాము. లేక అయిర్లాండు దేశమువలె తటస్థంగా వుండవలెనని నిశ్చయించినట్లయితే యుద్ధంలో చేరకుండా వుండేహక్కు మనకు కలదు. ఈ విషమపరిస్థితులకున్న కిటుకే యిది.

మనం బ్రిటిష్ సింహాసనంతోక ఏ. బి. సి. డి. రాజ్యాలన్నిటికేకము కావచ్చును. బ్రిటను, హంగరీ, రుమేనియా, ఫిన్‌లాండు రాజ్యాలపైన యుద్ధము ప్రకటించవచ్చును జపానుదేశం అమెరికా బ్రిటనులపైన యుద్ధం ప్రకటించవచ్చును. మెక్సికో దక్షిణఅమెరికాలోని కొన్ని దేశాలు యీ యుద్ధసంఘంలో దూకవచ్చును. మన వైస్రాయిగారు మన చక్రవర్తిగారి ప్రభుత్వము జపానుపైన యుద్ధంప్రకటించిందని నిర్వచించవచ్చును. యిన్నీ మనకార్యక్రమాలకేమి ప్రయోజనకారులౌతాయి? మనలను మన దేశాన్ని బ్రిటిషు దేశసింహాసనంతోక్కనలె భావించినపుడు బ్రిటిషు సింహము జాలు ఆడిస్తే ఆతోక ఆడుతుంది. అంతే.

కార్యవర్గసమావేశ ప్రాముఖ్యము

ఇంత చెప్పినా అహింసా సిద్ధాంతం యొక్క నిజోద్దేశం ప్రాముఖ్యత ఉండనేఉంది. అహింసా తత్త్వమంటే నాకు మామూలుగా అందరు అనుకొనే ఆయుధ విసర్జనకారు. అంతర్జాతీయ వ్యవహారములందు హింసనే పూర్తిగా వర్జించాలి. ఈ తీవ్రమయినటువంటి ముఖ్యసమస్యనే కాంగ్రెసు లేవు చర్చిస్తుంది. ఈ సమస్య కాంగ్రెసుయొక్క నవీన నాయకత్వము గాంధిగారి చేతులలో వుండేది - అమెరికాగారి చేతులలోకి పోయేది తెలుస్తుంది. నేను మటుకు గాంధిగారి నాయకత్వమునే వాంఛిస్తాను. ఇక అమెరికాగారి మాటేమద్దు.

దక్షిణఆర్కాటుజిల్లాలో తుపాను వలన నష్టపోయినవారు తిరిగి గుడిసెలుకట్టుకోడానికి నగదుగ్రాంటులిచ్చుటకు ప్రభుత్వంవారు 10,000 గాంటువేసిరి. కలప తాటాకులు యివ్వడానికి ఉపయోగిస్తే ఇంకా కొలదిస్తే కలప కట్టుకకు ద్రవ్యము యివ్వదలచిరి.

భద్రతయే నిప్పులను జయమును చేకూర్చును



ఇండియానా పోలిస్ (యు. యస్. ఎ.)లో జరుపు 500 మైళ్ళ మోటారు పందెములో 22 ఏండ్లుగా పందెమును గెలిచిన ప్రతి కారుకు ఫయర్‌స్టోన్ టయర్లు అమర్చబడి యుండెను. పరుగిడిన సరాసరి వేగము 1920 సం॥లో ఘంటకు 88 మైళ్ళుండి 1938 సం॥లో 117 మైళ్ళవరకు హెచ్చినది. అయినప్పటికి కారును నడుపు నతనికి ఎట్టి అపాయము కలుగకుండెను. ఛాంపియన్ టయర్లు బిగించిన కారుయొక్క డ్రైవర్లు ఇతరులవలె అపాయమునకు లోనుగారు. కారు వేగమును హెచ్చించుటకు వీరి అనుకూలమునకు తగినట్లు ఈ క్రింద కనుబరచిన భాగముల సమర్థతను వృద్ధిపరచబడినది. 4 చక్రములబ్రేకులు, డ్రైవింగ్ అద్దము, క్షేమకరమైన గ్లాసు, స్ట్రీమ్ లైనింగ్, తేలికయైన పిస్టన్, మరియు ఫయర్‌స్టోన్ "డిలక్స్ ఛాంపియన్" టయర్లు.



గేర్ గ్రిప్ ట్రెడ్
క్రొత్త ఫయర్‌స్టోన్ ఛాంపియన్ టయర్లు గట్టిగా, లోతుగా వుండి నట్టుగల 6 భాగములుగా చేయబడినది. 12 అంగుళాలు 3456 ఖ పైగా కోణములుగలవి, ఇందువల్ల రోడ్డును గట్టిగా పట్టుకొనును. ఏటవాలులో జారదు. బ్రేకువేసిన తక్షణమే కారు ఆగిపోవును.



సేఫ్టీలాక్ ట్రాడు
ప్రతియొక్క ట్రాడులోని వారు, ఆనగా ప్రతియొక్క ట్రాడు ఫయర్‌స్టోన్ వారిచే ప్రత్యేకముగా కరయు చేయబడిన అంటులో బిగువుగా వాడబడినవి. అందువల్ల టయర్లు జట్టు విడిపడవు. బాలాలను త్వరగా చిరిగిపోవు. ఉపయోగపడును.

SERVE INDIA

Firestone TYRES

ఫయర్‌స్టోన్ టయర్లు ఒక్కరూపాయిలోపెక్కువ మైళ్లు పోవును

FIRESTONE TYRE & RUBBER CO., OF INDIA, LTD., HEAD OFFICE & FACTORY: BOMBAY.
District Offices: Bombay, Calcutta, Colombo, Delhi, Karachi, Lahore, Madras, Rangoon.

F 1565.

శ్రీ శరచ్చంద్రబోసు విడుదలకై ప్రస్తుత మంత్రివర్గమన్ని ప్రయత్నములు చేతురు

బెంగాలు కౌన్సిలులో వాగ్దానము

కలకత్తా, డిసెంబరు 12:—

నేటిమధ్యాహ్నం బెంగాల్ కౌన్సిలులో నొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు శ్రీ శరచ్చంద్రబోసుగారి విడుదలకై ప్రస్తుత మంత్రివర్గమువారు తమ శక్తికొలది ప్రయత్నింతురని గౌ॥ శ్యామప్రసాద ముఖర్జీగారు చెప్పిరి.

దక్షిణాసియా సభలో నుండెను.

బోసుగారిని అరెస్టు చేయించినది ప్రస్తుత మంత్రివర్గమా, పూర్వమంత్రివర్గమా యని ఫార్వర్డుబ్లాకు సభ్యుడగు లలితచంద్ర దాసుగారడిగిరి.

గౌ॥ ముఖర్జీగారిట్లు చెప్పిరి:—

క్రొత్త మంత్రివర్గమువారు ఉపయోగించే రాజకీయ ప్రమాణములను గైకొని రని గౌరవనీయ సభ్యులకు తెలిసియున్నది. అరెస్టు ఉత్తరువు నిన్న జారీచేయబడెను. కనుక ప్రస్తుత మంత్రివర్గమునకు బోసు అరెస్టువిషయమై ఏమియు తెలియదని స్పష్టమగుచున్నది. ఈ ఉత్తరువు స్వయముగా ఇండియా ప్రభుత్వమువారిచే గావింపబడెనని ప్రభుత్వ ప్రకటనమువలన తెలియుచున్నది. ప్రాత మంత్రివర్గమునకు ఈ ఉత్తరువుతో నేమైన సంబంధ మున్నదా లేదా యను విషయమై మేము చెప్పలేము. హమీదుల్ హక్ (లీగు):-బోసు విడుదలకై క్రొత్త మంత్రివర్గసభ్యు లేమైన చేయనున్నారా?

డా॥ ముఖర్జీ:- బోసుగారి విడుదలకై ప్రస్తుత మంత్రివర్గము తాము చేతు కలిగిన దంతయు చేతు మని ప్రధాని, డాక్టరు నవాబు, నా పక్షమున నేను సభవారికి వాగ్దానము చేయగలను.

హుమయూను కబీరు (కృషిక ప్రజా పార్టీ) సంగతులన్నియు తెలియగానే గౌరవనీయమంత్రులు ప్రకటన గావించి, శ్రీ బోసుగారి విడుదలకై తామేమి చేసిరో సభవారికి తెలియజెప్పెదరా?

డా. ముఖర్జీ:-మంత్రివర్గ మింకను సమావేశము కాలేదు. నేను తెలుపునది నాస్వకీయాభిప్రాయము మాత్రమే ఐనను, ఈ విషయము మంత్రివర్గమువారు విచారించి ఇందువిషయమై ప్రభుత్వమువా రేమి చేసిరో సభవారికి నివేదింతురని చెప్పగలను.

ఏమంత్రి కేభాగ మిచ్చవలెనో యికను నిర్ణయింపలేదు. కనుక సభను కొన్నాళ్లకుకడ ఆపుచేయుట సమంజసముగా నుంటుదని డా॥ ముఖర్జీగారు సూచించిరి.

సభ డిసెంబరు 17 తేదీ వరకు ఆపుచేయబడెను. (అ. ప్రె.)

శ్వాసకోశపు, రొమ్ము బాధలకు

వేసికో

సిరోలిన్ రోచ్ ఇవ్వండి

స్వల్పతాత్సారము చేసినను తీవ్రరోగలకు లోనగును సిరోలిన్ నిరపాయకరమైన లంగ్‌టానిక్ పిన్న పెద్ద లందరికి.

ఆంధ్ర సిండికేటు ఎన్నిక

ఆంధ్ర సిండికేటు సభ్యులుగ ఎన్నుకొనబడిన యల్. సుబ్బరాజుగారిని, ఛాన్సలరుగారు ఆదే సభకు నామినేటు చేసినందున, ఎన్నిక సభ్యత్వమునకు రాజీనామా నిచ్చిరి. వారి స్థానే పెనేటు సభ్యులు పేరొకరిని ఎన్నుకొనుటకై డిశంబరు 19 వ తేదీలోగా నామినేషను పేపర్లు పంపవలెనని విశ్వవిద్యాలయాధికారులు ప్రకటించిరి.

సంపూర్ణమైన రసాయనికపరీక్షలతో తయారు చేసిన సొనామిల్ బిళ్లలు వాడి మలేరియాను పోగొట్టుకొనుడు. మునిసిపాలిటీలచే వాడబడుచున్నవి.
ఇల 25 బిళ్లలు రూ.1-4-0 50 బిళ్లలు రూ.2-4-0
స్టాకిస్టులు:- అబ్బాస్ అండ్ కో మద్రాసు.
COPALTRA & CO., LTD.
34, New Bhatwadi St., Bombay 4.

సొనామిల్ బిళ్లలు.

మీ గొంతును చూచుకొనుడు !

అది మీశరీరములో భయంకర వ్యాధులను పుట్టించు పలురకముల క్రిములు మీలో ప్రవేశించుటకు ముఖద్వారము.

వెంటనే త్వరపడి, యీ ద్వారము గుండా క్రిములు లోపల ప్రవేశింపకుండా కాపాడుకొనుడు.

పుమిలెట్

రుచికరమైన బిళ్ళలు వ్యాధులను నివారించి, రక్షించును. అనాసపండు గుణమిందుగలదు. గొంతు, ఊపిరితిత్తులలోని క్రిముల చంపునది.

బెంగాల్ కెమికల్‌వారి ప్రొడక్టు

మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయి, గౌండర్ అండ్ కో.,
41, బండర్ వీధి.

బిడ్డలకు రక్షణ

బిడ్డలకు కడుపులో గుడగుడమనుబాధ, కూల, పేగులు పట్టుకొనిపోవుటకలిగి బాధచే ఏడ్చునప్పుడు చాలామంది తల్లులకు ఏమియు తోచక ఆందోళనపడుదురు. కానీ ఆందోళన కవుసరమేమి? డాక్టర్లు చెప్పునట్లుగా బిడ్డలకు కలిగేసాధారణపు జబ్బు లన్నింటికి దివ్యౌషధమయిన ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia వాడి బిడ్డ కడుపులో పేరుకొని కలిగించుచున్న బాధనుపోయి ఆమ్లము(Acid) తనవిరించి కడుపు శుభ్రపరిచి సురక్షితముగా బాధ శాంతపరిచి వెంటనే తొలగింపవచ్చును!

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia బిడ్డ యొక్క పేగులను మెల్లగా కదిపి సకాలవిరేచనములతో కడుపును శుభ్రపరిచి నూతనమైన ఆరోగ్యమును ప్రసాదించును.

ఈ సారి బిడ్డ బాధచే పోరుపెట్టి యేడ్చిన ఒకటి లేక రెండు టీస్పూనుల ఫిలిప్సుమిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia యిమ్ము. వెంటనే యెంతటి లోబాధయైనను తీరి హాయిగా ఆడుకొనుచుండుటకోచూడుము.

అన్ని మందుదుకాణములలోను కిమిస్టుల వద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాల లోను ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia దొరకును. బిడ్డలకును పెద్దవారికిని అనేక విధములుగా ఉపయోగపడును. ప్రతిసీసాలోను పూర్తి వివరములు సంపబడును. నేడే ఒకబాటిలునుకొని ఇంటిలో వుంచుకొనుడు.

M. 32 V.

ఆంధ్రుల నాంధ్రులు ప్రోత్సహింపక మరెవరు ?

నూతన విద్యుచ్ఛక్తి యంత్రముచే శాస్త్రోక్తపద్ధతిని శ్రేష్ఠమైన ముక్కుద్దములు తయారుచేసి ప్రజామోదము బడసిన రాధాబ్రదర్సు ఆంధ్రులు గాక మరెవరు?

RADHA BROS.
2/174 Broadway, MDARAS.

లండను మార్కెట్టు

(యూ. పి. కేబుల్)

లండను, డిసంబరు 12

స్టాక్ ఎక్స్ఛేంజిలో యీవారం వ్యాపారం కొంత ఉత్సాహకరంగా నుండి జేరంవల్ల ముఖ్యంగా పారాకు సారాబస్తీల వెలలు కొంత పెరిగెను. గిల్టు ఎడ్జీలు, రైలు పట్టాలు, నూనెలు, పారిశ్రామిక వాటాలు కాస్త ఖర్చు వజ్రాలు కొద్దిగా అభివృద్ధిగానెను. వాస్ట్రీటు వ్యాపారం నిలకడతో నుండెను.

విదేశధరలు

(మీటరు ప్రత్యేకపర్వీస్)

లండను వెండి బంగారు

లండను, డిసంబరు 12 —

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
కొన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, డిసంబరు 12 —

	కడపటిధర	నేటిధర
యూపాయిపత్రములు 3½% పౌ	69½	69½
కాన్సోల్సు 2½%	81⅞	81 5/8
కన్వర్షనులోను 3½%	106-9/16	106-5/8
యుద్ధపత్రములు 3½	104-1/2	104-5/8
వెండింగులోన్ 4%	114-3/8	114-3/8
విక్టరీబాండ్లు 4%	114/-	114/-
చార్టర్డుబ్యాం॥ ఐ. ఎ. & సి.	8-1/2	8-1/2
తూర్పరను బ్యాంకు పౌ	4¾	4¾
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు	65/-	71/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	35½	35½

న్యూయార్కు దూది

న్యూయార్కు, డిసంబరు 12

	గురువారము క్లోజింగు	శుక్రవారము క్లోజింగు
డిసంబరు	16 43/16.43	16.42/16.42
జనవరి 1942	16.57/16.57	16.56/16.56
మార్చి	16.82/16.85	16 88/16.90
మే	16 97/16.97	17.03/17.04
జూలై	17.02/17.03	17.07/17.10
అక్టోబరు	17.08/17.08	17.15/17.15
మధ్యరకము హాజరు	...	18.03

March (Highest) 17.08 at 10.12
,, (Lowest) 16 84 at 13 24

న్యూయార్కు మారకం

న్యూయార్కు, డిసంబరు 12:—
చెనుకటి ముగింపు నేటి ముగింపు
సి. టి. న్యూయార్కు లండనుమీద 4.03¾ 4.03¾

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, డిసంబరు 12:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు మంతంగానే నుండెను. దూది, నారమరలు, బొగ్గులు, తేయాకులు, మిశ్రమ వాటాలవెలలు కొంత తక్కువగా నుండెను. ఇంజనీరింగు వాటాలు నిన్నటి కంటె కొద్దిగా హెచ్చెను. గవర్నమెంటు సెక్యూరిటీలు మందంగా నుండెను.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిశంబరు 12:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు నిలకడతో నుండెను. వ్యాపారం జాగ్రత్తతో జరిగెను. తాతాస్టీల్ వాటాలందు అతి కొద్దిమార్పు కనపడెను. మిల్లు వాటాలుమార్పు లేకుండెను. 3½% జి. పి. మందంగా నుండెను.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, డిసంబరు 12 —

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్(క్రొత్త ఏప్రిల్-మే 1942)	228-0-0
ఉప్రా (డిసంబరు-జనవరి)	192-4-0
,, (మార్చి-1942)	177-8-0
,, మే	178-8-0
బెంగాల్ (డిసంబరు-జనవరి)	142-12-0
,, (మార్చి-1942)	142 8 0
,, మే	142-12-0
బ్రోచ్ ఏప్రిల్-మే అత్యధికధర	228 0-0
,, ,, అత్యల్పధర	222-8-0

దూదిధరలు నిలకడతో ప్రారంభమై కొద్దిగాతగ్గి ముగింపువేళకు తక్కువగానే నుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, డిసంబరు 12:—

గోధుమలు	(మే)	రూ	7-3 1
ఆవిశెగింజలు	(మే)	రూ	8 14 3
వేరుసెనగలు	(స్పేబ్)	రూ	44-1-0

(ఆ. ప్రె.)

కట్టెలధర కంట్రోలు

మదరాసు, 12—

మదరాసులో వంటచరకు ధర కంట్రోలు వెయుటచే సరకులేక కలుగుచున్నయి బ్బంది నిగూర్చి నేడు అడ్వైజరు హుడుగారి కచేరీలో కార్యదర్శి కరుణాకరమేనను, కలెక్టరులు విశ్వనాథరావు, ఎస్. కె. చెట్టూర్‌గార్లు చర్చించిరి. చంగల్పటు జిల్లాకుగూడ కంట్రోలు అమలుజరుపనిశ్చయించిరి. పానికకట్టెలవర్తకులతో సంప్రదింపనిశ్చయించిరని తెలియుచున్నది.

మదరాసుతీరపు దీపాలార్పుట

మదరాసులో ఆపదయారునుండి తండియారుపేటవరకు సముద్రతీరమంతయు నిన్న రాత్రి చీకటిచేసిరి. హైకోర్టు లైటుమాత్రం వెలుగుచుండెను. హైకోర్టు సముద్రతీరం, తిరువళిక్కేణి సముద్రతీరములందలి రేడియో యంత్రాలు చీకటిపడ్డాక నిలిపివేసిరి.

నగరంలో యితర భాగాలందు దీపాలు కూడ తగ్గించిరి. మవుంటురోడు, బాడిగార్డు రోడు, జనరలు ఆస్పత్రిరోడు, రటనుజజారు, చీనాబజారు, ఎస్ప్లనేడు, పూనమల్లి హైరోడు, పరసువాకం, తిరువళిక్కేణి హైరోడ్లలో దీపంవిడచి దీపం వెలిగించిరి లట్టీకు గడియారాలన్ని మూసివేయబడెను.

కొలంబో రబ్బరు

కొలంబో, డిసంబరు 12:—

నేడు రబ్బరువెల చాప 56 సెంట్లు.

క్రేప్ 57½ ,,

నిన్నటి ముగింపువెలలు అవే

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 89/25
కొబ్బెరనూనె తెల్లది (యఫ్. ఓ. బి. టన్ను 1-కి) రూ. 860/00 (గామకం)

(ఆ. ప్రె.)

మదరాసు మార్కెటు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, డిసంబరు 13:—

జపాను పట్టువలె కనబడునూలు

	(5 పౌనుల కట్ట) రు. అ. పై.
34/2 నిప్పాన్ చలవరకం	16-12-0
34/2 కనుగ చలవరకం	16-10-0
34/2 నిప్పాన్ చలవరకం	20-0-0
34/2 ఫూజి 18/8 (10 పౌనుల కట్ట)	150 (ఏ)
ఫూజి 32-8-0 (150 నెం. 1)	లోతి 31-8-0
300 (ఏ) ఫూజి 120 (ఎ) ఫూజిస్టాకు	లేదు

జపాను రెయాన్ నూలు (డబుల్సు)

(10 పౌనులకట్ట) 2/150 స్టార్	35-0-0
ఎలిఫెంటు 34-8-0 2/150 హోట్	ఎలిఫెంటు
38-0-0 2/150 సోహో	2/120 నెమలి
45/0 2/120 సోహో	

మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు స్టాకులేదు

40 నెం. (5 పౌకట్ట)	9-4-0
40 నెం (5పౌనులు) బూడిదరంగు	13-6-0
40 నెం (5 పౌనులు) (రోయంబత్తూరు మిల్లునూలు)	
40 నెం (10 పౌ) రంగవిలాస్	15-14-0
40 నెం (10 పౌ) కామధేను	16-0-0
40 నెం (10 పౌ) రోయంబత్తూరు	16-2-0
ఉడుమాలపేట యితర రకాలు	
40 నెం. వయనీరు (5 పౌనులు)	13-2-0
కొతారి (5 పౌనులు)	13-0-0
30 నెం. యితరమిల్లులు(5పౌనులు)	12-12-0
,, ,,	13-0-0

ఇత్తడి రాగిరేకుల ధరలు

మదరాసు, డిసెంబరు 13:—

ఎల్లో షీట్ షీట్స్ ఇ. సి. సి.	20 × 40
,, ,, (బారువ)	615-0-0 635-0-0
రాగిరేకులు	20 × 40 (బారువ) 590-0-0
,, ,,	610-0-0

కర్పూరం (100 పౌనులపెట్టె)

శనివారంనుండి కర్పూరం ధర అతిచురుకుగా రూ 50 ఎక్కువైనది. ఇంకా ధర హెచ్చుతూనె యున్నది.

(రెడి) రు. 614 (వాయి) రు. 617

వేరుసెనగలు

చెన్నపురి, డిసంబరు 13

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషిన్‌పప్పు ఆఫీసురకం	80-0-0 80-4-0
స్థానిక రకం	
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	70/-
ఎక్స్‌పెల్లర్	71-0-0 71-8-0
వేంకాయనూనె కాండి పెహాంగ్ 500 పౌ గలది వెల కొలంబో	96-0-0 97-0-0
అముదము (మిల్ డిలివరీ) ఎక్స్‌పెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	80-0-0 81-0-0

చక్కెర ధరలు

పార్టీ		స్టాకులేదు
కాన్పూరు	34-0-9	34-4-9
ఉయ్యూరు		స్టాకులేదు
సామర్లకోట	34-0-9	34-4-9

మదరాసు రేడియో

(14-12-1941)

మదరాసు స్టేషను

(వి. యఫ్. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. గ్రామఫోను రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీమతి యస్. పి. చంద్రవదన (గాత్రం) 9-0 గం. బాలన్ (మళయాళంటాకీ) 10-0 గం. యూరోపియను సంగీతం. 10-0 ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నము: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. 2-0 గం. తమిళమునవార్తలు. 2-5గం. తెలుగులో వార్తలు. 2-10 గం. పిల్లలకై ప్రసారం (తెలుగు) 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. గ్రామఫోను రికార్డులు. 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ వి. గోపాలశర్మ (ఫిడేలు) 5-45 గం. కుమారి చూడామణి రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రీమతి కే. వి. భాగ్యలక్ష్మి (గాత్రం) 6-35 గం. శ్రీ వి. వి. గోపాలశర్మ (ఫిడేలు) 7-0 గం. జార్జి వాషింగ్టన్ (తెలుగువాటిక) 7-10 గం. శ్రీ టి. ఆర్. రామనాథన్ (గాత్రం) 7-30 గం. తెలుగువార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. అమృతసురభి (తమిళ నాటకం) 9-0 గం. వార్తావిమర్శ (యఫ్. పి. క్రాస్) 9-15 గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు, 9-45 గం. యుద్ధవార్తల విమర్శ. (బి. బి. సి. ప్రసారం.)10-0 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 10-30 గం. ముగింపు.

(60-98 మీటర్లు.) సాయం: 4 0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు) సా. 6-0 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 7-45 గం. దేవతటాకీ రికార్డులు. 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. శ్రీమతి యస్. పి. చంద్రవదన (గాత్రం) 10-0 గం. శ్రీ టి. ఆర్. రామనాథన్ (గాత్రం) 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లిస్టేషను

1- ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం: 7-30 గం. గ్రామఫోను రికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. క్రైస్తవాలయ సేవ. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా: 12.0 గం. గ్రామఫోను రికార్డులు. 12 30 గం. ఆకాశవాణి కార్యక్రమం. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ టి. యస్. వెంకటాచలంపిళ్లై (ఫిడేలు) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. శ్రీ టి. కే. బాలకృష్ణపిళ్లై (గాత్రం) 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. శ్రీమతి యం. కే. కనకాంబుజం (గాత్రం) 5-45 గం. రేడియోవాద్యగోష్ఠి. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. శ్రీ టి. కే. బాలకృష్ణపిళ్లై (గాత్రం) 7-15 గం. తమిళప్రసంగం 7-30 గం. ప్రకటనలు, గ్రామఫోనురికార్డులు లేదా వర్తమాన విషయాలప్రసంగం. 7-45గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీమతి యం. కే. కనకాంబుజం (గాత్రం) 8-45గం. శ్రీ టి. యస్. వెంకటాచలంపిళ్లై (ఫిడేలు) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తలవిమర్శ. (బి. బి. సి. ప్రసారం. 10-0 గం. ముగింపు.

కజిన్సుగారు బిరుదు విసర్జన

జపానుచర్యలకు అనమ్మతి

మదరాసు, డిసెంబరు 12—

జె. హెచ్. కజిన్సుగారికి జపాను ప్రభుత్వంవారు కొంతకాలంక్రిందట డాక్టరు పట్టము నొసగిరి. జపాను ప్రారంభించిన దురాక్రమణచర్యలకు అసమ్మతిపూర్వకంగా సదరుపట్టమును విసర్జించుప్రకటన గావించిరి.

మదరాసులో టెస్టు హెచ్చరిక

మదరాసు, డిసెంబరు 12:—

ఈనెల 16 వ తేదీ అర్ధరాత్రినుండి 17 వ తేదీ అర్ధరాత్రిలోగా ఏదో ఒక గంట మదరాసు ఫోర్టుట్రెసు ఏరియాలో విమానదాడి ప్రాక్టిసు హెచ్చరికచేయబడును. అపుడు రోడ్లమీద ఎవ్వరు నడువరాదు, బండ్లుతిరుగరాదు. రాత్రయితే దీపాలు ఆర్పివేయాలి. ఎ. ఆర్. పి. దళం ఉత్తరువులను ప్రజలనుపరించాలని అధికారులు ప్రకటించిరి.

రాజమహేంద్రవరములో కో ఆపరేటివు రిజిస్ట్రారుగారు

గోదావరి సెంట్రలు కో ఆపరేటివు స్టోర్సు ప్రారంభోత్సవము జరుపుట

రాజమహేంద్రవరము, డిశెంబరు 9:—

జిల్లా కమర్షియల్ మ్యూజియమునకు జిందిన సేల్సు ఎంపోరియమును తెరచినపిమ్మట కో ఆపరేటివు రిజిస్ట్రారుగారు దోసకాయల పల్లిగ్రామము వెళ్లిరి. దోసకాయల పల్లిగ్రామ పరిషత్ సంఘసభ్యులతో ముచ్చటించిరి. పండ్లసంఘమును ప్రారంభించు విషయమై అచ్చటి నాయకులతో సంప్రదించిరి.

మధ్యాహ్నము 3 గంటలకు రామదాసు కో ఆపరేటివు ట్రయినింగు పాఠశాలకు విచ్చేసిరి. ఆ పాఠశాల విద్యార్థులు స్వాగతపత్రము నొసంగిరి.

సాయంకాలము 4 గంటలకు ది ఇన్నీసు పేట కో ఆపరేటివు అర్బనుబ్యాంకు అధ్యక్షులను డాక్టరు రెబ్బాప్రగడ సుబ్బరామయ్యగారు రిజిస్ట్రారుగారికి బ్యాంకులో అల్పాహారవిందు నొసంగిరి.

తరువాత సెంట్రలుబ్యాంకు ఆవరణలో శ్రీ వెంకట్రామన్ గారు గోదావరి సెంట్రలు కో ఆపరేటివుస్టోర్సు ప్రారంభోత్సవమును జరిపిరి.

శ్రీ మిత్తింటి నరసింహమూర్తిగారును, తదితరులును సభలో ముచ్చటించిరి.

డాక్టరు పాలకోడేటి సురమూర్తిగారును, తదితరులును సంస్థ జయప్రదముగా జరుగవలె నని కోరుచు ఉత్తరములను పంపిరి.

ఈ సభకు కపిశేశ్వరపురము జమీందారు గారు అధ్యక్షతవహించిరి.

సహకార నాటక ప్రదర్శనముతో సభ ముగిసెను.

శ్రీ కపిశేశ్వరపురము జమీందారీగారును, రావుసాహేబు తలారి గోపాలరావునాయుడుగారు, రావు సాహేబు చుక్కా అప్పల స్వామిగారు, మల్లెంపూడి అప్పారావుగారు, సుర్రాల కృష్ణారావుగారు, కంతమణి వెంకటనారాయణగారు, డాక్టరు ఆర్. జయరామస్వామిగారు, మీర్ అక్రమాలిసాహేబుగారు, డాక్టరు పి. బ్రహ్మానందంగారు, డాక్టరు రెబ్బాప్రగడ సుబ్బరామయ్యగారు, పెద్దాడ సుందరశివరావుగారు, నిడమర్తి నరసింహంగారు, కంచుమర్తి పార్థసారథిగారు, ముత్యాల సీతారామయ్యగారు, బద్దిరెడ్డి రామయ్యగారు కమిటీగా ఏర్పాటు అయి శ్రీ రిజిస్ట్రారుగారికి నవభారత గుడుసులంలో నిన్న రాత్రి విందునొసంగిరి.

(స్వ. వి.)

గుంటూరు యువకునివై కేసు

ముద్దాయి రోగముచే చనిపోవుట

గుంటూరు, డిశంబరు 9:—

శ్రీ కే. యల్. నరసింహము, బి. కామ్, అను యువకుడు గడచిన నెల 6 వ తేదీ తాను నివసించుగృహములో మహాలక్ష్మమ్మ అను ఆమె బంగారు సొమ్ములు 2000 రూపాయలు ఖరీదుచేయు నగలు అపహరించెను. పోలీసువారు తక్షణమే ముద్దాయిని అరెస్టు చేసిరి. ముద్దాయి ఒప్పుదలమీద అపహరించినసొమ్ము పాలకోలు గ్రామమునందు పత్తా చేయబడెను. యీ ముద్దాయి నారింజకాయ బుట్టలో సొమ్ములనుపెట్టి పార్సలుచేసినట్లు తెలియుచున్నది.

నిన్న కడుపునొప్పితో బాధపడగానే సబుజైలునుండి ఆస్పత్రికి తీసుకపోబడెను. మార్గమధ్యమున నరసింహము మరణించెను. అతడు 'అప్పెన్ డిసైటిసు' రోగముచే చనిపోయెనని తెలియుచున్నది. (స్వ. వి.)

శ్రీ నల్లపాటి హనుమంతరావుగారికి బహూకరణము

హరిజననాయకుల విజ్ఞప్తి

బెజవాడ, డిసెంబరు 10:—

హరిజనోద్ధారకులు శ్రీ నల్లపాటి హనుమంతరావుగారిని బహూకరించుట అవసరమనియు ఉచితమనియు ఇటీవల దేశభక్తకొండ వెంకటప్పయ్యపంతులుగారి విజ్ఞప్తిని బలపరచుచు హరిజననాయకులు మంగళగిరి పతపస్తుదాసు, తాళ్లూరి జియ్యరుదాసు, డా॥ సన్నిధి రాఘవదాసు, వేముల కూర్మయ్య, వేముల రామానుజయ్య ఒక విజ్ఞప్తిని గావించుచున్నారు.

పార్వతీపురం సత్యాగ్రహి విడుదల

మద్రాసు, డిశంబరు 11:—

పార్వతీపురం వాస్తవ్యులు శ్రీ గాంధీదాసు శాళ్లకూరి కృష్ణమూర్తిగారు సత్యాగ్రహ మొనర్చినందులకు తిరుచినాపల్లి జైయిలులో ఎ. తరగతిలో 18 నెలలు శిక్ష నుభవించి నిన్న విడుదలయై నేడిచటికివచ్చిరి. తిరుచినాపల్లి జైయిలులో సత్యాగ్రహం ఖైదీలు ఇంకను 10 మందిమాత్రమే యున్నారనియు, వీరు కూడ త్వరలో నేవిడుదల చేయబడనున్నారనియు వీరు తెలుపుచున్నారు.

తిరుపతి మునిసిపలుభవనంలో దేశోద్ధారకుని ఛాయాపటము

14 వ తేదిన శ్రీ కాళేశ్వరరావుగారు బహిర్గత మొనర్చెదరు

తిరుపతి, డిసంబర్ 10:—

తిరుపతి పురపాలకసంఘసభ నేటిదినం సాయంకాలం ఛేర్మన్ శ్రీ యం. శ్రీనివాసాచార్ల అధ్యక్షతన జరిగినది. శ్రీ యం. శ్రీనివాసాచార్ల ప్రేరేపణపై కీర్తిశేషులైన శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి ఛాయాపటమును తిరుపతి పురపాలకసంఘ హాలులో నుంచుటకు సభవారు అంగీకరించిరి. ఈ ఛాయాపటమును శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు 14-12-41 తేది బహిర్గత మొనర్చెదరు శ్రీ కాళేశ్వరరావుగారికి సన్మానపత్రమున్నూ సమర్పింపబడును.

(స్వ. వి.)

బెజవాడ మునిసిపాలిటీ

హెడ్ మాస్టరుకన్నరుమేపనుగురించి చర్చ

బెజవాడ, డిశంబరు 10:—

నిన్న సాయంత్రం బెజవాడ మునిసిపల్ కౌన్సిలు ప్రత్యేకసమావేశము కొందరు కౌన్సిలర్లయొక్క రిక్విజిషనునిమిత్త సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను జరిగెను. బెజవాడ మునిసిపల్ హైస్కూలు హెడ్ మాస్టరుగారి కన్నరుమేపనునురించి చర్చ జరిగెను. ఈ హెడ్ మాస్టరు సి. నరసింహాంజనాయుడుగారు రెండుసంవత్సరములక్రిందట చిత్తూరుజిల్లానుండి బెజవాడకురప్పింపబడిరి. 2 సంవత్సరముల ప్రాబేషనరీ పీరియడు అయిపోవుచుండెను. అందునిమిత్తం ఈ చర్చ వచ్చెను.

మీటింగు ప్రారంభమునందు కౌన్సిలరు తుర్లపాటి వెంకటేశ్వరరావుగారు అసలు కన్నరుపేపను విషయమై చర్చించుటకు ఈ కౌన్సిలువారికి అధికారంలేదనియు ఆ అధికారము అప్పాయింటుమెంటు కమిటీకి కలదనియు అందువల్ల ఈవిషయమై చర్చించ వీలులేదని పాయింటు ఆఫ్ ఆర్డరు తెచ్చిరి. దానిని సుబ్బారావు ఆలీ బేగ్ సాహెబుగారు బలపరచిరి. కొంత చర్చ జరిగినపిమ్మట తీర్మానము ఇచ్చట చర్చించరాదని తాను తూలికనుఇచ్చు చున్నట్లు ఛైర్మన్ గారు చెప్పి సభ ముగించిరి.

(స్వ. వి.)

జీవితభీమా అవసరము లన్నిటికీ

హిందుస్థాన్ మ్యూచుయల్

ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ప్రధాన కార్యాలయము: మచిలీపట్టణము

వారికి వ్రాయండి.

ఏజెంట్లకు, పట్టాదార్లకు కూడా తృప్తికరమైన సౌకర్యములు కలవు.

బందరు, 10—11—41. } తల్లాప్రగడ రామారావు, జనరల్ మేనేజరు.

ట్రావెన్కూరు స్టేట్ యుద్ధ కార్యముల లాటరీ

(గవర్నమెంటువారిచే శాంక్షను చేయబడినది)

రు. 3,50,000/-ల విలువగల 3,666 బహుమతులు.

1-వ బహుమతి రు. 50,000/-ఇతర బహుమతులు రు. 10,000/-లు మొదలుకొని రు. 10/-లు వరకు గలవు.

1,000,000 టిక్కెట్లు అమ్మబడుచున్నవి.

1941 సం॥ డిశెంబరు 31-వ తేదీతో అమ్మకము ముగింపబడును.

డ్రాయింగు తేదీ 1942 సం॥ ఫిబ్రవరి 2-వ తేదీ

ఒక టిక్కెట్టు రు. 1/— విశేషముగా అమ్మబడుచున్నవి.

ఒక్క టిక్కెట్టునకు రు. 1-2-0 యం. ఒ. ద్వారా పంపుకొనుడు.

11 టిక్కెట్లు గల పుస్తకము రు. 10/-లకు అమ్మబడును.

(పోస్టేజి అణాలు 6/- అధికము)

వెంటనే ఒక టిక్కెట్టు కొని యుద్ధ ప్రయత్నమునకు తోడ్పడుడు.

ఇతర వివరములకు స్టాంపులతో వ్రాసి తెలిసికొనుడు:—

The Secretary,
The Travancore War Purposes Lottery Committee,
TRIVANDRUM.

THE PIONEER RUBBER MILLS

(Branch of The Pioneer Sports Ltd.)

Largest Manufacturers of Motor Rubber Accessories Unvulcanized Compounds, Football Bladders, Cycle Pump tubes and etc., etc.

Springbok and Atropo Horn bulbs and Motor Pump Connections are our Specialities.

The above goods are available from all leading Motor Dealers and Sports Dealers.

Trade Pricelist will be sent to approved dealers on application to:—

THE PIONEER RUBBER MILLS,
SIALKOT CITY, PUNJAB.

పాలకొల్లు పురపాలకసంఘ సమావేశము

పాలకొల్లు, డిసెంబరు 9:—

పాలకొల్లు పురపాలకసంఘ సాధారణ సమావేశము నిన్న సాయంత్రం అద్దేపల్లిసత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను సమావేశమయి యీ దిగువకార్యక్రమము జరుపబడెను.

1941-42 సం॥రములలో రోడ్డుపనులు పూర్తిచేయుటకు బాదాపు 19 వేల రూపాయిలు విలువగల పనులకు 5 గ్రూపులుగా టెండర్లు పిలువబడెను.

1, 5 గ్రూపులు రమారమి 7 వేలరూపాయిల పనులు చేయుటకు శ్రీ గాదె వెంకట్రామయ్యగారి టెండరున్ను, 2, 3 గ్రూపులు బాదాపు రూ 8000/-లు విలువ కలవి శ్రీ తోటబ్రహ్మణ్యంగారి టెండరున్ను, 4 వ గ్రూపు బాదాపు రూ 4000/-లు విలువగలపనులు చేయుటకు శ్రీ రామాయణపు సుబ్బారావు, బంగారు మాణిక్యాలరావుగార్ల టెండర్లున్ను ఖాయపర్చబడెను.

(స్వ వి.)

శ్రీ వేదాంతం శేషయ్య శాస్త్రులుగారికి వీడ్కోలు

విజయనగరం డిశంబరు 9:—

విజయనగరం మహారాజావారి సంస్కృత కళాశాలలో 23 సం. నుండి న్యాయశాస్త్రోపన్యాసకులుగనుండి, ఉద్యోగమునుండి విరమించుకొనిన బ్రహ్మశ్రీ వేదాంతం శేషయ్య శాస్త్రిగారికి నిన్న సాయంకాలము సంస్కృతకళాశాలా వరణందు వీడ్కోలుపుటుత్సవము శ్రీమాన్ పరవస్తు రామానుజస్వామి ఎం. ఏ, ప్రిన్సిపాలు) గారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీ శాస్త్రిగారి శిష్యులు శ్రీమతి అనసరాల వేదవల్లి గారు శాస్త్రిగారికి కృతజ్ఞతా పూర్వకముగ సమర్పించిన రూ 116 లను, శాలువను అధ్యక్షులు శ్రీ శాస్త్రిగారి కర్పించిరి. పలువురు శాస్త్రిగారిని ప్రశంసించుచు ఉపన్యసించిరి.

ఇరాకునకు తింతివార్తలు ప్రభుత్వంవారివి, పూర్తి పార్టీ కట్టివని బొంబాయిమీదుగ పంపబడును. ఇతరతంతివార్తలు కరాచీమీదుగ ఆలస్యంగా చేరును అని అధికారులు ప్రకటించిరి.

మాస్కో రంగమున రష్యనుల అఖండ విజయము

ఉత్తర, దక్షిణ, నైఋతిప్రాంతముల అనేక పట్టణములను పట్టుకొనిరి

క్లిన్ పట్టణమును సోవియటుసేనలు చుట్టివేసినవి

జర్మనులు అపారనైన్యనష్టముతో వెనుకకు వెళ్లిపోయిరి

మాస్కో, డిసెంబరు 12:—

పశ్చిమరంగ మధ్యభాగమున సోవియటుసేనలకు అఖండవిజయములు కొత్తగా చేకూరినవని సోవియటు ప్రచారసంస్థ ప్రత్యేక ప్రకటనలో తెలిపినది. రష్యనుసేనలు జరిపిన బదులుపోటులో రోగచేవు, సోల్నెచ్నోగోర్స్కు, కిస్త్రా, స్టాలినోగోర్స్కు, వించ్యేవు, మికలావు మొదలగు పట్టణములను తిరిగి పట్టుకొన్నవి. క్లిన్‌ను చుట్టివేసినవి.

వివరములు

మాస్కో, డిసెంబరు 12:—

సోవియటు ప్రత్యేకప్రకటన ఇట్లు తెలిపినది:—

మాస్కోను చుట్టివేసిన పట్టుకొనుటకు జర్మనులు వేసిన యెత్తులన్నీ భగ్నమైపోయినవి. నగర సమీపమునందు జర్మను సేనలు పరాజయమందినవి.

నవంబరు 16 న జర్మనులు పడమటి రంగము లోనికి మూడు టాంకు, 31 కాల్బలపు, 5 మోటారు కాల్బల డివిజనులను దూకివేసినారు. అవి మాస్కోపై రెండవ పెద్దపోరు ప్రారంభించినవి. మాస్కోను చుట్టివేసి వెనకనుండి పొచ్చుకొని, ఆ నగరమును పట్టుకొనవలెనని జర్మనుల ఉద్దేశము. అందుకుగాను, దక్షిణమునటులా, కాషీరు, ర్యాజను, కలోమ్నాను, ఉత్తరము నక్లిన్, సోల్నెచ్నో, గోర్స్కు, రోగచేవు, యూక్రోనా, డిమిట్రావు, పట్టణములను పట్టుకొని, మూసాపై పులపై దెబ్బతీసి మాస్కోనగరమును ఆక్రమించవలసి యుండెను.

అందుకుగాను, మాసపిప్రక్కన క్లిన్, సోల్నెచ్నిగోర్స్కు, డిమిట్రావు వైపుల శత్రువు జెనరలు బేలిక్ ఘోమ్మరు నాయకత్వమున నున్న 3, 4 వ టాంకు జట్లను, 1, 2, 5, 6, 7, 36, 14 వ డివిజనుల మోటారుసేనను, 23, 106, 35 వ కాల్బలడివిజనులను కేంద్రీకరించెను.

మాసపిప్రక్కన టులా, కాషిర్, ర్యాజన్ వైపుల జెనరల్ గుడేరియను యొక్క రెండవ యంత్రసైన్యమును దూకించెను. అందులో 3, 4, 7, 18 వ టాంకుడివిజనులు, 10, 25 వ మోటారు కాల్బల డివిజనులు, 167 కాల్బల డివిజను ఉండినవి.

మధ్యభాగమున 7, 9, 12, 13, 20, 43 వ ఆర్మీకోరు, 19, 20 వ టాంకుడివిజనులను కేంద్రీకరించెను.

డిసెంబరు 6 వరకు శత్రుపక్కపోటులను నిలబెట్టుచూ, మా సేనలు అతి భీకరముగా రక్షణయుద్ధములు సాగించినవి. ఇస్త్రా, క్రెస్టీగరాడు, నారఫిమిన్స్కు వైపుల పిల్లపోట్లులను తరుముగొట్టినవి. ఈ యుద్ధములలో శత్రువుకు అపారనష్టం కలిగింది.

శత్రు నష్టములు

నవంబరు 16, డిసెంబరు 6 మధ్య అసంపూర్ణమైన భోగట్టాబట్టి మా సేనలు 77 శత్రు టాంకులను, 534 లారీలను, 178 శతఘ్నులను 119 కందకఫిరంగులను, 221 మరఫిరంగులను పట్టుకొన్నవి లేదా నాశనంచేసినవి. ఇందులో రష్యన్ విమానములు నాశనంచేసినవాటి సంఖ్య చేర్చలేదు. శత్రుసైనికులు 55,170 మంది హతులైరి.

బదులుపోటు

డిసెంబర్ 6 మా సేన తమ ప్రక్కలనుండిన శత్రుబలములపై బదులు పోటు ప్రారంభించినవి. అందువల్ల, 2 ప్రక్కల శత్రుసేనలు పూర్తిగా ఓడి, చాలా నష్టపడి విస్తారమైన సామగ్రినివదలి, త్వరగా పారిపోవుచున్నవి.

డిసెంబరు 11 న స్థితి

డిసెంబర్ 11 న స్థితి ఈ క్రిందివిధముగా నుండెను:—

(ఏ) లిల్యూషెంకో సేనలు 1 టాంకు, 14, 36 వ మోటారు సైనిక డివిజనులను తునుమాడుచూ, రోగచెవును పట్టుకొని, క్లిన్‌ను చుట్టివేసినవి.

(బి) కుజ్నెట్సావు సేనాని బలములు యూక్రోణ పట్టణమును పట్టుకొని, పారిపోవుచున్న 6, 7 వ టాంకు, 23 వ జర్మను కాల్బలడివిజనులను తరుముచూ క్లిన్‌కు వైఋతివైపునకు చేరినవి.

(సి) బ్లాసావు సేనాని బలములు 2 వ టాంకు, 106 వ జర్మను కాల్బలడివిజనులను తరుముచూ సోల్నెచ్నెగోర్స్కు పట్టణమును పట్టుకున్నవి.

(డి) రాకసోవస్కీ సేనాని బలములు 5, 10, 11 వ జర్మను టాంకు డివిజనులను, ఒక యస్. యస్. డివిజనును, 36 వ కాల్బల డివిజనును తరుచూ కిస్త్రా పట్టణమును పట్టుకొన్నవి.

(ఇ) గావరావు సేనాని బలములు 2, 2, 87, 78, 268 వ జర్మనుకాల్బల డివిజనుల రక్షణలను ఛేదించుకొనిపోయి, కులిబ్యాకిన్ లాకోట్నా స్టేషన్లలను ఆక్రమించినవి.

(యఫ్) బోల్డిన్ సేనాని బలములు టులా వైపు యమున 3 వ, 4 వ టాంకుడివిజనులను, జర్మనియూనిజను కు చెందిన ఒక యస్. యస్. రెజిమెంటును పూర్తిగా ఓడించి, తమ విజయమును పెంపొందించుచూ, ముందుకు నెట్టుకొని 293 వ జర్మను కాల్బల డివిజనును చుట్టివేసినవి.

(జి):—జెనరల్ డేలావుయొక్క గార్డు అశ్విక సేన 17 వ టాంకు, 29 వ జర్మను మోటారు కాల్బల డివిజనులను, 167 వ కాల్బల డివిజనును పూర్తిగా ఓడించి, చిన్నాభిన్నమేయు, వాలినగోర్స్కు పట్టణములను పట్టుకొనెను.

(హెచ్) గోలికావు సేనాని బలములు వైఋతి వైపున 18 వ టాంకు, 10 వ జర్మను మోటారు కాల్బల డివిజనులను వెనకకు నెట్టుచూ, మిఖైలావు, యెటిపాను పట్టణములను ఆక్రమించినవి.

అయిదు దినాలలో శత్రునష్టము

రష్యను విజృంభణ ప్రారంభమైనది మొదలు డిసెంబరు 6-10 తేదీలనుగల్గు రష్యను సేనలు 400 ప్రజావాస ప్రదేశములను పట్టుకొని, వాటిని జర్మను అధీనంలోనుండి విడిపించినవి. డిసెంబరు 6-10 మధ్య మా సేనలు 386 శత్రుటాంకులను, 4817 లారీలను, 604 మోటారు సైకిళ్లను, 305 ఫిరంగులను, 109 కందకఫిరంగులను, 715 మరఫిరంగులను, 546 ఆటమాటిక్ తుపాకులను పట్టుకొన్నవి. ఆదేకాలమున మా సేనలు 71 శత్రుటాంకులను, 665 లారీలను, 92 శతఘ్నులను, 119 కందకఫిరంగులను, 131 మరఫిరంగులను నాశనం చేసినవి. విమానచర్యలవల్ల నాశనంచేయబడిన శత్రుసామగ్రి ఇందులో చేర్చబడలేదు. ఇవిగాక ఇతర ఆయుధములు చెప్పవలసినగానన్ని పట్టుకొనబడినవి. మందుగుండుసామగ్రి, సరఫరాలు, దుస్తులు, ఇతరవస్తువులు విస్తారంగా పట్టుకొనబడెను. 30 వేల మంకికైగా జర్మను సైనికులు యుద్ధభూమిలో హతులైరి.

మొత్తం శత్రునష్టములు

నవంబరు 16 మొదలు డిసెంబరు 10 వరకు కలిగిన మొత్తఫలితములు, (విమానదాడులలో శత్రువుకు కలిగించబడిన నష్టంగాక) 1434 శత్రుటాంకులు, 8416 లారీలు, 675 ఫిరంగులు, 839 మరఫిరంగులు నాశనమొనర్చబడెను. లేదా పట్టుకొనబడినవి. పైన తెలుపబడిన జర్మనుసేనలలో ఈ కాలమున మాత్రమే 85 వేలకుపైగా సైనికులు హతులైరి. ఈ లెక్కలు సంపూర్ణమైనవిగావు. ఈప్రాంతములలో ఇంకా యుద్ధం జరుగుచునేయున్నది. కాబట్టిన్నీ పట్టుకొన్నవాటినన్నిటినీ లెక్కపెట్టడం సాధ్యంకాదు కాబట్టిన్నీ ఈలెక్కలు తొలిలెక్కలని భావించవలెను.

ముఖ్య యుద్ధవార్తలను మరొకప్రాంతమునకు మార్చుటకు స్టాలిన్ యత్నించినా మాస్కో తమ్ముముఖ్యలక్ష్యముగా జర్మను కమాండువారు భావిస్తున్నారని జర్మకి ప్రచారసంస్థ తెలిపియుండెను. మంచి బైనాకులర్లద్వారా నగర పరిసరములను చూడగలంతముందుకు జర్మను సేనలు సాగియుండెనని జర్మనులు చెప్పుచుండిరి. ఇప్పుడు మాస్కోను చుట్టివేసి, పట్టుకొనుటకు వేసిన ఈదాడులు యత్నమంతా కూలిపోయిన దని స్పష్టమైనది. జర్మను లిక్కడ పరాజయ మందినట్ట స్పష్టము. మాస్కోను పట్టుకొన లేనందుకు వారు శీతాకాలమును నిందించుచున్నారు. కాని మాస్కో దగ్గర ఇంతవరకు నిజమైన శీతాకాలము ప్రారంభము కాలేదు. ఇప్పటికే శీతాకాలము గురించి జర్మనులు సణుగుటవల్ల వారు శీతాకాల యుద్ధమునకు సిద్ధమని గొప్పగా తెలుపుచుండినా, తమ సేనలకు శీతాకాల దుస్తులు ఇవ్వలేదని తేలుచున్నది. శీతకాలములో పునర్నేదండయాత్ర ముగించగలమని అనుకొనుచు వారు తమ సేనలకు శీతకాల దుస్తులు ఇవ్వలేదు. జర్మనుల ఆశలు సఫలంకాలేదు.

రష్యనులు తిరిగి పట్టుకొన్న పట్టణములు

లండన్, డిశెంబరు 12:—

రష్యనులు తిరిగి పట్టుకొన్న పట్టణములు ఉత్తర, నైఋతి, దక్షిణవైపుల నున్నవి. ఉత్తరమున క్లిన్ ప్రాంతమున క్లిన్‌ను చుట్టివేసిరి. రోగచేవు, యూక్రోనా, సోల్నెచ్నిగోర్స్కును తిరిగి పట్టుకొనిరి. రోగచేవు, యూక్రోనా డిమిట్రావు - సోల్నెచ్నిగోర్స్కు మధ్యనున్నవి. నైఋతిన నారఫిమిన్స్కు ప్రాంతమున కిస్త్రా, కులిబ్యాకిన్, లాకోట్నా స్టేషన్లలను రష్యనులు తిరిగి పట్టుకొనిరి. టులారంగమున విస్తారమైన ప్రాంతములు రష్యనులు తిరిగి, స్వాధీనపరుచుకొని, వెన్చియేవు, స్టాలినోగోర్స్కు, మికలావు, యెపిటాను పట్టణములను తిరిగి పట్టుకొనిరి.

సోవియటు అధికారప్రకటనలు

మాస్కో, డిశెంబరు 12:—

సోవియటు రాత్రి ప్రకటన యిట్లు తెలిపినది:—

"12 వ డిసెంబరున మా సేనలు అన్ని రంగములలో శత్రువుతో పోరాడినవి. పశ్చిమ నైఋతి రంగములలో అనేక ప్రాంతాలందు మా సేనలు శత్రువుతో భీకరంగా పోరాడుచూ, ముందుకు సాగుచు నేయున్నవి. డిసెంబర్ 11 న జర్మను విమానములు 11 నాశనమొనర్చబడినవి. డిసెంబర్ 12 మాస్కోసమీపమున ఆకాశయుద్ధములందు 5 జర్మన్ విమానములు కూల్చబడినవి"

డిసెంబర్ 11 రాత్రి అంతా అన్ని రంగములందు యుద్ధం జరిగినట్లు సోవియటు మిట్టమధ్యాహ్న ప్రకటన తెలిపినది.

జర్మను ప్రకటన

లండన్, డిసెంబర్ 12:—

నిన్న తూర్పురంగమున స్థానికచర్యలు జరిగినవని మాత్రం జర్మను ప్రకటన తెలుపుచున్నది.

ఓరెలు రంగము

మాస్కో, డిసెంబర్ 12:—

మాస్కో యుద్ధక్షేత్రమార్గమున ఓరెలుకుతూర్పుగా ముఖ్య రైలు కేంద్రమైన ఎలెట్సును రష్యనులు తిరిగి పట్టుకొని గొప్ప విజయంపొందినమీదట, ఇంకా ముందుకుసాగుచున్నారు. నిన్న (గురువారం) సోవియటు అశ్వికదళము మరొక జర్మను రెజిమెంటును ఓడించి, 20 శతఘ్నులను పట్టుకొని "యస్"నదివద్దకుచేరిన దని ప్రవ్దాపత్రిక తెలుపుచున్నది. ఎలెట్సు విజేత కౌంటెంకోసేనాని రోతుదళము నూరుమందల గ్రామాలున్న ప్రాంతమును తిరిగి పట్టుకొనెను. ఒక జర్మన్ పటాలము పూర్తిగా నాశనమైనది.



దక్షిణరంగము

క్యూబిషేవు, డిసెంబరు 13:—

టాగన్‌రోగు నగర మార్గములందు భీకరముగా యుద్ధం చేయుచున్న సోవియటు సేనల ముందరి శ్రేణులకు టాగన్‌రోగు నగరము దూరమున మంచులో కనిపించుచున్నది. ఆనగరమార్గములందు జర్మను దిట్టమైన సైనికులను, చాలా సామగ్రిని కేంద్రీకరించియున్నారు. ఆనగర ఉత్తరమున మియూసునది కడిగట్టున బలిష్టమైన జర్మను రక్షణలను సోవియటు సైనికులు ఛేదించుకొని ముందుకుసాగి అనేక గ్రామాలను తిరిగి పట్టుకొనిరి.

గోరిల్లాల చర్యలు

దక్షిణరంగమున పారిపోవుచున్న జర్మను సేనలను గోరిల్లాలు అల్లరి పెట్టుచున్నారు. సోవియటు అనుబంధ ప్రకటన వారి చర్యలను ఇట్లు తెలిపినది:—

"ఆజావు సముద్రదగ్గర గోరిల్లాలు ఆవాపలపడవలను మందుగుండు సామగ్రి ఉన్న 37 లారీలను నాశనం చేసిరి. ఆ పడవలను జర్మను మందుగుండులను తీసుకొని పోవుటకు వాడుచుండిరి. "కే" గ్రామమున జర్మనుసైనికాధికార్లు స్థావరాలలోనికి గోరిల్లాలు రహస్యంగా చొరబడి, చేతిగుండ్లనువేసి, తుపాకులతో ఇద్దరు అధికార్లను, 33 మంది సైనికులను హతమొనర్చిరి. "యం" దగ్గర పొంచియుండి మందుగుండు సామగ్రినిండిన 45 జర్మను లారీలను వారు నాశనం చేసిరి. ఒక గ్రామం ప్రవేశించిన 19 జర్మను సైనికులు చంపివేయబడిరి. గల్‌గుల్ పట్టణంవద్ద జర్మను ఆయుధగారు పేల్చివేయబడెను. 15 ఫిరంగులు, 12 టాంకులు, 1000 తుపాకులు నాశనమొనర్చబడెను.

కిర్గిజ్, టాజికిస్తానులో యుద్ధకృషి

పెషావరు, డిసెంబరు 12:—

తూర్పురంగమున జర్మను పరాజయమువార్తలతోపాటు సోవియటు రష్యాలో కిర్గిజ్, టాజికిస్తాను రిపబ్లికుల ప్రజలు బ్రహ్మాండమైన యుద్ధకృషి చేయుచున్నవార్తలుకూడ వచ్చినవి. కాస్పియనుసముద్రం అవలవేయి పైళ్ల విస్తారంగల ఈ ప్రదేశములో లక్షలాదిగ వలంటీర్లుచేరియు, విస్తారంగా సామగ్రి ఉత్పత్తిచేసియు తోడ్పడుచున్నది. దూది, ధాన్యము, కాయధాన్యములు, ఎండినపండ్లు, కూరగాయలు, యుద్ధసామగ్రి యూరోపియను రష్యాకు పంపబడుచున్నవి.

మాస్కో రంగమున జర్మను సేనాని

పదవినుండి తొలగింపబడుట

వాషింగ్టన్, డిసెంబరు 12:—

మాస్కో రంగమున జర్మను - సైన్యాధిపతి యగు వాన్ బాక్ సేనాని, ఆ పదవినుండి తొలగింపబడినని, న్యూయార్కు టైమ్సు పత్రికకు కుయిబిషేవు (రష్యను రాజధాని) నుండి వార్త వచ్చెను.

శరచ్చంద్రబోసు అరెస్టు కసమ్మతి

బెంగాలు అసెంబ్లీ విడుదలకోరుట

కలకత్తా, డిసెంబరు 12:—

నేడు బెంగాల్ ఎసెంబ్లీవారు సమావేశమై శ్రీ శరచ్చంద్రబోసుగారి విడుదల విషయమై ఏకగ్రీవముగా తీర్మానము గావించి డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుక్రింద డిటెన్షనులో నుంచబడిన శ్రీ శరచ్చంద్రబోసుగారిని విడుదల చేయించుటకు బెంగాల్ ప్రభుత్వమువారు వెంటనే చర్య గైకొనవలెనని తీర్మానము కోరెను.

అధ్యక్షుని నిర్ణయము

అరెస్టు కారణములను గూర్చి విమర్శగాని, చర్చగాని పనికిరాదు. బోసు విడుదలకై అవసరమైన చర్యలు గైకొనవలెనా? మాత్రము సభవారు కోరదగునురు అని చర్చ ప్రారంభమగుటకు పూర్వము సభాధ్యక్షుడు చెప్పెను.

సంతోష్ బాబు ప్రతిపాదనము

బోసుపార్టీకి చెందిన సంతోష్ కుమార్ బాసూగారు ప్రతిపాదనము గావించుచు, హఠాత్తుగా బోసును అరెస్టుచేసికొని పోయినందుకు విస్మయము, దుఃఖము వెలిబుచ్చెను. బోసునిడుదలకై క్రొత్త ప్రభుత్వమువారు సర్వప్రయత్నములు చేయవలెనని కోరెను.

కిరణశంకరరాయ్‌గారి సమర్థనము

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడగు శ్రీ కిరణశంకరరాయ్‌గారు తీర్మానమును సమర్థించుచు, అరెస్టుకు విస్మయము, దుఃఖము వెలిబుచ్చెను. తాము మానవమాత్రులు. బోసుగారి వృద్ధిజనని సుభాష్‌బోసు వియోగముచే దుఃఖించుచుండ నిప్పుడు ఈపుత్రుని చెరసాలలో పెట్టిరి. బోసుగారి విడుదలకు ప్రభుత్వమువారు సర్వప్రయత్నములు చేయవలెను అని రాయ్‌గారనిరి.

సర్ నాజిముద్దీనుగారు

ముస్లిం లీగు పార్టీ నాయకుడగు సర్ నాజిముద్దీనుగారు తీర్మానమును హృదయపూర్వకముగా సమర్థించుచు యిట్లు చెప్పెను:—

ఏ సాక్ష్యముమీద బోసుగారిపై ఇంకా యీప్రభుత్వమువారుచర్యగైకొనరో తెలియవలెనని క్రొత్తప్రభుత్వమువారు ఇండియా ప్రభుత్వమువారిని కోరవలెను. భారతప్రభుత్వమువారు కాగితములను చూపెదరని తలపడుచున్నాను. ఆ కాగితములను చూచిన పిమ్మట ఇండియాప్రభుత్వమువారు చేసినపని న్యాయమని ప్రధానికిని, హోం మంత్రికిని తోచినని శరత్‌బోసు నాయకత్వమును విసర్జింపవలెనని శరత్‌బోసు పార్టీని కోరవలెను. వారట్లు చేయనిచో కొయలిషను పార్టీలో వారి నుంచరాదు. ఇండియా ప్రభుత్వ చర్యతమకు అసంతృప్తి కలిగించుచూ బోసుతో ఒడంబడిక చేసికొని యున్న కారణమున, ఆయనయెడల గౌరవము విశ్వాసము తెలుపుటకు ప్రభుత్వమువారు రాజీనామా నొసంగవలెను.

ఐరోపీయ పార్టీనాయకుడు

ఐరోపీయ పార్టీనాయకుడగు హాండ్రీగారీ క్రిందివిధముగా చెప్పిరి:—

ఈ సభలో సభ్యుడుగానుండిన పెద్దమనిషిపై గొప్ప ఆరోపణ చేయబడెను. ఏ సాక్ష్యములవల్ల యిట్లుచేసిరో తెలుపవలెనని బెంగాల్ ప్రభుత్వమువారు ఇండియా ప్రభుత్వమువారిని కోరవలెను. ఇందువిషయమై సభలో వాదోపవాదములు పనికిరావు. బోసుఅరెస్టుకుకారణములు తెలుపవలసినదని, ఏసాక్ష్యముపై బోసును డిటెన్షనులో నుంచిరని ప్రభుత్వమువారు ఇండియా ప్రభుత్వమువారిని అడగవలెను.

ప్రధాని ప్రత్యుత్తరము

ప్రధాని ప్రత్యుత్తర మొసంగుచు సర్ నాజిముద్దీన్ చెప్పినదానికి ప్రత్యుత్తర మొసగెను. "నేనింకను హోం మెంబరుకాలేదు. ఇట్టి సందర్భములలో సర్ నాజిముద్దీన్‌గారెట్టు వ్యవహరించుచుండో చూచి ఆ పద్ధతి ప్రకారము నేనుగూడ చేసెదను. అరెస్టు ఇండియా ప్రభుత్వమువారిచే జేయబడినది గనుక బెంగాల్ ప్రభుత్వమువారు బోసుగారి విడుదలకై సర్వప్రయత్నములు చేసెదరు. తీర్మానమును సభవారు ఏకగ్రీవముగా నామోదింపవలెనని కోరుచున్నాను. అని ఫజ్లుల్ హక్కుగారు చెప్పిరి. తీర్మానము ప్రతిఘటనలేకుండ నంగీకరించబడెను.

సభ రాబోవు మంగళవారమువరకు వాయిదా చేయబడెను.

సభలో పార్టీమార్పులు

నేడు సభ సమావేశమైనప్పుడు ఈ 43 మంది సభ్యులు ప్రతిపక్షవర్గమునందున్నవారు ప్రభుత్వపక్షమునకు వెళ్లిరి. వీరు పార్టీవారు ప్రతిపక్షవర్గములోనుండిరి. ప్రభుత్వమువారి కొయలిషనుపార్టీలో 68 మహమ్మదీయసభ్యులును, ప్రతిపక్షవర్గపార్టీలో 41 మహమ్మదీయసభ్యులు నుండిరి. (అ. ప్రె)

కలకత్తా, డిసెంబరు 12:—

కాంగ్రెసు మహాసభాధ్యక్షుడగు మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాదుగారు ఈక్రింద ప్రకటన గావించుచున్నారు:—

శ్రీ శరచ్చంద్రబోసుగారిని హఠాత్తుగా చెరసాలలో నుంచిరని నిన్న సాయంత్రము తెలిసినప్పుడు నాకు విస్మయము కలిగెను. హఠాత్తుగా ప్రభుత్వమువారిట్లు చేయుటకు కారణము ఏమో మనకు తెలియదు. ప్రభుత్వమువారు సద్దనేదైన సాక్ష్యమున్నచో వారాసాక్ష్యములు బయటపెట్టి ప్రతివాదముపెట్టుకొనుచు బోసుగారికి అవకాశముసంగవలెను. ఇట్లుచేయనిచో ప్రజలసానుభూతి బోసుగారిపై నుండును. ప్రభుత్వమువారి చర్య నెవ్వరు సమర్థింపరు. (అ. ప్రె.)

బెంగాలుకు శరత్‌బోసు సందేశము

కలకత్తా, డిసెంబరు 11:—

అరెస్టుకాకపూర్వము శ్రీ శరచ్చంద్రబోసుగారు బెంగాలులో క్రొత్తగా నేర్పడిన ప్రోగ్రెసివ్ కొయలిషను పార్టీ సభ్యులకీ క్రింది సందేశ మంపెను.

నేనీ ముఖ్యాన్నము వెళ్లుచున్నాను. ఎంత కాలము చెరసాలలో నుందునో తెలియదు. గతనవంబరు 27 తేదిన ప్రారంభింపబడిన మంచి పనిని మీరు కొనసాగించుచుండవలెనని నేను హృదయపూర్వకముగా కోరుచున్నాను. ప్రోగ్రెసివ్ కొయలిషను పార్టీ ఐకమత్యమును వృద్ధిచేసి, పార్టీ నాయకుడగు ఫజ్లుల్ హక్కుగారికి అండగా నుండుడు. గతమాసమునందియు హిందూముస్లిం మహమ్మదీయులను ఐకమత్యముతో నుండిరి. ముందుగూడ నిట్లే యుండుచో, యిక మంచిదేప్పుడును. అభివృద్ధి నిరోధకమగు మంత్రివర్గము బెంగాలులో నేర్పడదని నిశ్చయముగా చెప్పగలను. భగవంతుడు మిమ్ములను రక్షించుగాక! స్వార్థత్యాగముతో దేశసేవచేయుశక్తి మీకు భగవంతుడు ప్రసాదించుగాక!

బోసు విడుదలప్రయత్నము

కలకత్తా, డిసెంబరు 12:—

బెంగాల్ శాసనసభ, ఎసెంబ్లీవారు గానించిన తీర్మానానుసారము బోసుగారి విడుదలకుగాను బెంగాల్ మంత్రులగు ఫజ్లుల్ హక్కుగారును డా॥ శ్యామ ప్రసాద ముఖర్జీగారును కేంద్రప్రభుత్వంతో మాట్లాడబోవుచున్నారని తెలియుచున్నది. (అ. ప్రె.)

అందము, గట్టిదనము, పనులలో ప్రతివిషయమున సాటిలేనిది.



నిస్సందేహముగ మీకు శ్రేష్ఠమైన విలువగలది.

న్యూ క్యాలిబర్ "ఏ-2"
వెస్టెండ్ వాచ్ కంపెనీ యివ్వక్ బ్రైట్ క్లీర్ రు. 53
రోల్డ్‌గోల్డు 10 సంవత్సరాల క్యాలిటీ రు. 64
9 క్యా. సాలిడ్ గోల్డు రు. 115
18 క్యా. సాలిడ్ గోల్డు రు. 175

న్యూ క్యాలిబర్ "బి-2"
వెస్టెండ్ వాచ్ కంపెనీ యివ్వక్ బ్రైట్ క్లీర్ రు. 53
రోల్డ్‌గోల్డు 10 సంవత్సరాల క్యాలిటీ రు. 64
18 క్యా. సాలిడ్ గోల్డు రు. 155

అందరికి అనుకూలమగు ధరలలో వివిధ రకములను చూపు క్యాలెండరు గ్రాయుడు. ఉచితము.

న్యూ క్యాలిబర్ "బి-2"
రోల్డ్‌గోల్డు 10 సంవత్సరాల క్యాలిటీ రు. 64
18 క్యా. సాలిడ్ గోల్డు రు. 165

వెస్టెండ్ వాచ్ కంపెనీ, బొంబాయి - కలకత్తా.
WEST END WATCH Co
BOMBAY CALCUTTA

Acid Proof
"PARSI GOLD"
T.R & SON
Jewellery made of Parsi Gold are the best in the market and well-known for the standard colour. We got always stock in hand. Our Motto is to convince our customers. Catalogue free.
Particulars:— T. R. & SON.,
896, Nagarathpet, Bangalore City.

శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
10-12-41 బుధవారం
మొదలు
ప్రతిభావారి అపూర్వ విచిత్రచిత్రం
పార్వతీ కళ్యాణము
తెలుగుటాకీ
కాంతకుమారి, జి. రాధాకృష్ణయ్యగారు, జి. శేషాచలంగారు, మిస్. వెంకటగిరి.
ఇందులో ప్రస్తుతము జరుగు యుద్ధగీతములుకూడా తెలుగులో ప్రదర్శించబడును.

"విలాసవటి"
(నిగ్రహశక్తికి)
వృద్ధత్వమునుచేగాని, దురభ్యాసములచే గాని ధాతుపుష్టి తగ్గియున్నవారికి యీ మాత్రలు నిజముగా వరప్రసాదమే! రుంధ్రపోవుటకు ఒకసీసాకు రెండుగంటలకుముందు నీళ్లతో రెండుమాత్రలను పుచ్చుకొనినచో, ఉత్సాహము నతిశయించుటకు నిగ్రహశక్తి గలుగును.
అధైర్యమును పారద్రోలి యువకులు కండు.
20 మాత్రల డబ్బీ రూ. 1/8/-
శ్రీనివాస మెడికల్ స్టోర్సు,
పార్కురోడు, బెజవాడ.
ఆతంకనిగ్రహఫార్మసీ.
28, బ్రాడ్వే, మదరాసు.

వినుకొండ చందాదారులకు మనవి
వినుకొండలో మా ఆంధ్రదిన, సచిత్ర వార, భారతీ మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ వి. వెంకటేశ్వరరావు గారి స్థానే 13-12-1941 నుండి శ్రీరామచమడుగు కృష్ణమూర్తిగారిని మా యేజంటుగా నియమించినామని మా వినుకొండ చందాదారులు గమనింపగోరెదము.
మేనేజరు, ఆంధ్రపత్రిక

భగవద్గీత — బైబులు — కొరాను
1028 పుటలు క్యాలికోబైండు రు. 2/8
కృష్ణచైతన్యావతారం రు 2/- 520 పుటలు క్యాలికోబైండు మహాపురుషుల జీవితములు 690 పుటలు క్యాలికోబైండు రు. 2/-
3 ఒకేసారి కొంటే రు. 4/8 పోస్టుఖర్చు 1/6-
వి.వి. రత్నశర్మ, దుర్గాగ్రహారం, బెజవాడ.

మాబాలుర ఆరోగ్యముచు కాపాడునది
జండు లైవేనాల్
బాలురకు పాలు జీర్ణము కానప్పుడును, వాంతులు దగ్గు, సాధారణ బలహీనత వీటియందు అనుభవసిద్ధమైనదివ్యౌషధము
సోలు ఏజంటులు:
దామోదర్ అండుకంపెని
78, చైనాబజారు రోడ్డు
మద్రాసు

ఆసాం మంత్రివర్గం రాజీనామా

ఆంధ్రపత్రిక

మలయాలో ప్రచండయుద్ధము

అహింస—ఆత్మరక్షణ

'సంపూర్ణ అహింసాచరణ సాధ్యము కాదు'

గాంధిజీతో శ్రీ సి. రాజగోపాలాచారి భేదాభిప్రాయము

లక్నో విశ్వవిద్యాలయ పట్టప్రదానోపన్యాసము

లక్నో, డిసెంబరు 13:—

నేడు లక్నో విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభయందు ఉపన్యసించుచు మదరాసు మాజీప్రధాని శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు భారత స్వపరిపాలనమునుగురించియు, సంపూర్ణ అహింసావలంబనమునుయొక్క సాధ్యాసాధ్యములను గురించియు, ఆ విషయములో గాంధిమహాత్మునకును తమకును భేదాభిప్రాయమును గురించియు మాట్లాడిరి.

ఇప్పుడు ప్రతి విశ్వవిద్యాలయంలోను ప్రతి పట్టప్రదానసభలోను యెవరో వకరు ఉపన్యాసమిచ్చుట వకపద్ధతిగా యేర్పడ్డది. అందువల్ల యీ పద్ధతి పాతబడిపోయింది. ఎందరో ఉపన్యాసాలనిచ్చివున్నారు. అతి ముఖ్యమైన విషయములను గురించికూడా యిదివరకెవరో వకరు యెక్కడో వకచోట చెప్పినవిషయాలను మళ్లీ మళ్లీ చెప్పవలసివస్తూవుంది. కాబట్టి యీవుపన్యాసాలు యువజనులలో ఉపయుక్తములైన భావాలను కలిగించడంలేదు. మీరు విద్యాభ్యాసమును ప్రారంభించినది మొదలు నేడుడిగ్రీలను అందుకొనేవరకు హైస్కూలులలోను, కళాశాలలోను శ్రేష్ఠమైన అనేక ముఖ్య విషయములను చదివివుంటారు. వాటివల్ల మీ మనస్సులలో నూతన భావాలు కలుగికలిపోయినట్టయితే లేక మీరు చదివిన విషయాలు మీ మనస్సులలో బాగా నాటుకోకపోయినట్టయితే నేడు యీసభలో నేనుకొన్ని నిముసాలసేపు మాటలాడడంవల్ల యెటువంటి లాభమూ కలగజాలదు. నేడు డిగ్రీలను పడసిన వారికందరికీ తమ ప్రయత్నం సఫలమయిందన్న కారణంవల్ల అధికమైన ఆనందం కలగడం సహజమే. గనక నేడు ఉపదేశాలను వినడం వారికిష్టంగా వుండదు.

పట్టప్రదాన సభలలో ఉపన్యసించుటకు ఆహ్వానించబడినవారిలో ప్రముఖులైనవారు విద్యకు సంబంధించిన యేదోవకవిషయమును గురించి మాట్లాడడం మామూలుగా వుంది. విద్యావిషయంలో ప్రత్యేక పరిజ్ఞానంలేని నావంటివారు విద్యావిషయములను గురించి మాట్లాడితే విన్నవారి కది అసహ్యంగానే వుంటుంది. ఇప్పుడున్న విద్యావిధానం జాతీయ ఆవశ్యకతలకు వుపయోగపడడంలేదని నేనిప్పుడు చెపుదామంటే యీ విషయము నిదివరకెందరో యెన్నిసారులో చెప్పివున్నారు. గనక నే నిప్పుడు విద్యావిషయములను గురించి యేమీ చెప్పదలచుకోలేదు. నేనేవిషయాలలో పనిచేస్తున్నానో వాటిని గురించి మాత్రమే యీ సభలో నేను మాటలాడడమే నన్నాహ్వానించిన వారి అభిప్రాయముల నేను వూహిస్తున్నాను.

ఇండియాకు తగిన రాజ్యాంగవిధానమును సిద్ధపరచడమును గురించి గత నెలలోను యీ నెలలోను చాలామంది ప్రముఖులిదివరకే మాట్లాడివున్నారు. గనక నాకీ విషయంలో అనుభవం వున్నదనుకున్నాకూడా నేను దీనిని గురించి యిప్పుడు మాటలాడను. రాజ్యాంగవిధానమును సిద్ధపరచవలెను. స్వపరిపాలనా సమస్యలను పరిష్కరించవలెను అని యీ విశ్వవిద్యాలయం ప్రాభవసరలను నేను కోరవచ్చునేమోగాని విద్యార్థులను కోరగూడదు రాజకీయాలలో అత్యధికంగా పనిచేస్తున్న వారే స్వపరిపాలన సమస్యలను పరిష్కరించడానికి అర్హులు. రాజకీయాలలో యెక్కువగా పనిచేయకుండా వున్నవారెంతటి విద్యాధికులైనకూడా యీవిషయంలో వారికి అనుభవం వుండదు.

అహింసను గురించి అభిప్రాయభేదం

అహింసా సిద్ధాంతమును గురించిన్నీ, దానిని జాతీయపద్ధతిలో ఉపయోగించడమును గురించిన్నీ నాకున్నూ గాంధిమహాత్మునకున్నూ కలిగినదని మీ రిదివరకే వినివుంటారు. ఇప్పుడీవిషయం దేశీయులకందరికీ కూడా తెలిసింది. దీనిని గురించి సాకల్యంగా తెలుసుకోవలెనన్న కుతూహలం ప్రజలలో చాలా హెచ్చుగావుంది గనక అటువంటి కుతూహలం మీకు కూడా వుండడం సహజమే. కాంగ్రెసు కార్యక్రమమును గురించి మాలోమాకు గల అభిప్రాయభేదాలను నేను వెల్లడించగూడదు గాని యిటీవల యేర్పడిన పరిస్థితులవల్ల కలిగిన కొన్ని ప్రధానసమస్యలను గురించి నేనీ సభలో మాట్లాడడం ప్రస్తుతం కాజాలదు.

ఇండియా రాజకీయరంగంలో మహాత్ముని ప్రవేశం

గాంధిమహాత్ముడు 22 యేళ్లక్రితం ఇండియా రాజకీయరంగంలో ప్రవేశించాడు. భారత స్వరాజ్యమును గురించి చాలా సంవత్సరాలనుంచి దేశంలో ఆందోళనం జరుగుతూవున్నా ఫలితమేమీ కనపడలేదు. దారికనపడక కష్టపడుతున్న మాకు మహాత్ముడు దారిచూపించాడు.

అహింసావిధానం

సహాయనిరాకరణ సత్యాగ్రహం

ప్రజలకోరిక న్యాయమైనదిగా వుండినప్పుడున్నూ దానికోసం త్యాగంచేయడానికి ప్రజలు సిద్ధంగా వుండినప్పుడున్నూ ప్రతిపక్షులు న్యాయంగా పనిచేయడానికి అంగీకరించనప్పుడున్నూ దేశీయులకు దౌర్జన్యం తప్ప యితరమార్గాలేవీ కనబడనప్పుడున్నూ గాంధిమహాత్ముడు మార్గాంతరమును మాపించాడు. మహాత్ముడు అహింసాసిద్ధాంతంలోని సహాయనిరాకరణపద్ధతిని ప్రజలందరికీ బోధించాడు. కాంగ్రెసువారు వీటిని0 ఆచరణలో పెట్టారు. అందువల్ల గత 21 యేళ్ళలోను చాలా మంది ఫలితంకూడా కనబడ్డది. ప్రజలలో అక్షయమైన బల కూడా కలిగింది. దీనివల్ల అన్నిలోపాలు తొలగుతాయి. కార్యసాఫల్యం కలిగినవుపట్లా యిది ప్రజలను మిక్కిలి బాగాకాపాడుతుంది గనక అన్ని లాభాలకంటే యిదే మిక్కిలి గొప్పలాభం.

అచ్ఛేద్యమైన దుష్టచక్రం

కార్యాచరణల సిద్ధాంతములను కనిపెట్టినప్పుడు పరిస్థితుల ననుసరించిన మార్పులు జరుగక తప్పదు. తికమకలతోకూడిన ప్రపంచంలో సమాధాన పద్ధతి వుండకపోతే యీ సిద్ధాంతమూ కూడా పని చెయ్యదు ఇది ఎవరో కొద్దిమంది వ్యక్తులతో మాత్రమే సంబంధించినదికాదు. లక్షలకొలది స్త్రీలతోను, పురుషులతోను సంబంధించినది. దేశంలో పరిస్థితులిదివరకే యేర్పాటు చేయబడివున్నాయి. వాటివల్ల అచ్ఛేద్యమైన దుష్టచక్రం కూడా కలిగింది. అందువల్ల అన్నిసాధనాలు కూడా విఫలమవుతున్నాయి.

మనసుమారుతుందేగాని వ్యక్తిఅంతరించదు

దౌర్జన్యపద్ధతులలో ప్రతికూలంగా వున్న వ్యక్తులే అంతరించిపోతారు. ఆరీతిగా ప్రతిఘటనం తొలగిపోతుంది. అహింసాపద్ధతులలో ప్రతిపక్షులమనసులు మారుతాయేగాని వారికి స్వరూపనాశనం కలగదు. మనసులు మారడంవల్ల ప్రతిఘటనం తొలగిపోతుంది వీలైతే నచ్చజెప్పడంవల్లనే ప్రతిఘటనంతొలగించబడును అది సాధ్యంకాకపోతే అహింసా నిరతులు బుద్ధిపూర్వకంగా కష్టాలను తెచ్చిపెట్టుకొని వాటి ననుభవిస్తారు. అందువల్ల ప్రతికూలురలో యథార్థమైన మనః పరివర్తనం స్థిరంగా కలగుతుంది. ఇది మానవసహజమైన నియమములో ముఖ్యమైనది.

ప్రత్యర్థికి చిక్కులను కలిగించగూడదు

ప్రతికూలురైనవారు చాలా చిక్కు పరిస్థితులలో యిరుకుకునేలాగు చేసి వారిని బలహీనులు నొవరించి లొంగదీయడం సత్యాగ్రహం కానేరదు. ఇది దౌర్జన్యం లో ప్రత్యేక పద్ధతి అవుతుంది, నైతికతత్వముతోనే పోరాడుట సత్యాగ్రహం చేసేవారిలాగు చెయ్యరు. వారు ప్రతికూలుర నైతికతత్వముతో పోరాడు తారేగాని శారీరకతత్వంతో పోరాడరు. తాను చేసేది అక్రమము అని ప్రత్యర్థి తెలుసుకోగలగుతాడు. అందువల్ల అతనికి మనఃక్షోభ కలుగుతుంది. అప్పుడతడు తా నదివరకు చేసిన అక్రమమునకు పరిహారం కలిగిస్తాడు. దానివల్ల మళ్లీ మనశ్శాంతి కలుగుతుంది. ఈ నియమమును ఆచరణలో పెట్టవలెనంటే చాలా మినహాయింపు లుండకతప్పదు. వేరు వేరు పద్ధతులు కూడా వుండవలెను. అనగా దేశకాల పరిస్థితులను ప్రజలనుబట్టి పద్ధతులలో కొన్నిమార్పు లుండక తప్పదు.

అహింసా విధానంలోనే కొన్ని మార్పులు

ఈవారళ ప్రపంచంలో అన్ని దేశాలలోను దురాశలు, స్పర్థలు, యుద్ధాలుమొదలైనవన్నీ అంతరించిపోవాలంటే అది యెంతమాత్రం జరిగేపనికాదు. సంఘానికి శత్రువులైనవారివల్ల ప్రజల అర్థప్రాణాపాయ నష్టం కలగకుండా కాపాడడానికి యిటువైని కూడా దౌర్జన్యమును వుపయోగించక తప్పదని కూడా యిదివరకే అంగీకరించబడెను

సంపూర్ణమైన అహింస అనంభవం

ప్రపంచంలో సంపూర్ణమైన అహింస యెంతమాత్రం కొనసాగదు. ఆరోగ్య పారిశుధ్యాదుల నిమిత్తం హింసజరుపుతూనే వుండవలెను. ఈలాటి అనేక కారణాలవల్ల అహింసాసిద్ధాంతంలోకూడా కొన్ని మినహాయింపులు వుండి తీరవలసిందే. ఈలాగు అంగీకరించడం అహింసా సిద్ధాంతమును తిరస్కరించడమే అని యెవరూఅనగూడదు. వివేకముతో ప్రత్యక్ష పరిస్థితులను గమనించి వాటి కనుగుణంగా పనిచేయకపోతేనే అహింస అంతరించిపోతుంది. అహింస అంతరించిపోగూడదు. గనక అహింసానిరతులందరు అహింసనే మూలాధారంగాచేసుకొని ప్రత్యక్షపరిస్థితుల ననుసరించి పనిచేస్తూవుండవలెను.

దేశరక్షణం

యీ మినహాయింపులలో వకటి భారతదేశరక్షణ కార్యాలలో అహింసా నిరతులుకూడా సహాయం చేయవలెను. ఇది పైనితెలుపబడిన మినహాయింపులోనే చేరుతుంది అని అహింసానిరతులయిన కాంగ్రెసువారిలో మేము కొందరమి చెబుతున్నాము. ఇదివరకు యిది అంత స్పష్టంగా దేశంలో వెల్లడికాకపోయినా యిదికూడా మినహాయింపులలో చేరుతుందని చాలామంది అంగీకరించారు భారతీయులు యే యుద్ధంలోనూ కూడా పాలుగొనగూడదని గాంధిమహాత్ముడు నిష్కర్షగా తెలుపుతున్నాడు. కాని మేము దీని కంగీకరించజాలకుండావున్నాము. ఇప్పుడు ప్రపంచంలో తీవ్రమైన యుద్ధ, జరుగుతూవుంది. అది యిప్పుడు ఇండియాకు వెనుకటికంటే చాలా దగ్గరకుకూడావచ్చింది ఇండియాలో పూర్ణస్వరాజ్యమును యేర్పరచడం న్యాయమే అయినప్పటికి దీనికి బ్రిటను దౌరతనంవారంగీకరించడంలేదు. దేశరక్షణం జరగవలెను. దేశంలో స్వరాజ్యం యేర్పడవలెను, ఇవి రెండూ చాలా గొప్ప సమస్యలు మనం యుద్ధంలో సహాయం చెయ్యగూడదు ఇండియాలో బ్రిటిషువారి పరిపాలనం వుండగూడదు అని మనం అనేయెడల యిది జరిగేపని కాదు.

శత్రుదేశాలవారు మనకు స్వాతంత్ర్యము నియ్యరు

ఈయుద్ధంలో బ్రిటిషువారి శత్రువులు జయించినట్టయితే వారు ఇండియాలో స్వపరిపాలనం ఏర్పరుస్తారని మనదేశీయులెవరూ ఆశపడరు. బ్రిటిషువారే యిప్పుడు ఇండియాను పరిపాలిస్తున్నారు గనక వారిమనసులలో మార్పుకలిగేలాగు చేయడమే మనకిప్పుడు ముఖ్యకర్తవ్యంగా వుండవలెను. కనక మనం యేయుద్ధంలోను కూడా పాలుగొనకూడదనే సిద్ధాంతానికి మినహాయింపు వుండకతప్పదు.

మొదట స్వరాజ్యం యేర్పడవలెను

ప్రపంచంలో అన్ని దేశాలలోను న్యాయం కలుగవలెను. అందు నిమిత్తం యుద్ధాలు పూర్తిగా అంతరించవలెను, అనేది మిక్కిలి గొప్ప సమస్య. ముందుగా మనకు స్వరాజ్యం లభించవలెను. యిది చాలా చేరువకు వచ్చింది. అవాంతరాలు చాలా కొద్దిగానే వున్నాయి. వీటిని తొలగించడమే మన కిప్పుడు ముఖ్యకర్తవ్యమై వుంది. మనకు స్వరాజ్యం లభించిన తరువాత పైని తెలుపబడిన ప్రపంచ సమస్యనుగూర్చి మన మాలోచించవలెనుగాని దానికీ మన స్వరాజ్యానికి లంకెపెట్టగూడదు.

జాతీయ మిశ్రమ ప్రభుత్వం

దేశంలో వెంటనే యిప్పుడే యీయుద్ధ సమయంలోనే జాతీయ మిశ్రమ ప్రభుత్వం యేర్పడవలెను. పరిపాలనాధికారములు పూర్తిగా యిప్పుడే ప్రజలకు వశపరచవలెను. యుద్ధం జరుగుతూ వున్నది గనకనే యీపని వెంటనే జరుగవలెను. ఇప్పుడు సెంటరులోనూ చాలా రాష్ట్రాలలోనుకూడా పరిపాలనా విధానం ప్రజల ప్రభుత్వపద్ధతికిన్నీ, రాజ్యాంగ విధానానికిన్నీ కూడా పూర్తిగా విరుద్ధంగానే వుంది. అందువల్ల ప్రభుత్వ విధానం సరిగా పనిచేయడంలేదు. ఇది మిక్కిలి బలహీనమైన స్థితిలోవుంది. ఆపాయస్థితికలిగిన తక్షణమే యీవిధానం భగ్నమవుతుంది. భారతీయుల కోరికలు మిక్కిలి న్యాయమైనవి. పిటికి బ్రిటనుదౌరతనంవారంగీకరించని యెడల కాంగ్రెసువారున్నూ, ముస్లింలీగువారున్నూ యితరులున్నూకూడా దౌరతనంవారికి యుద్ధములో మనఃపూర్వకముగా సహాయము చెయ్యరు.

మనఃపూర్వకమైన సహాయం

ఇండియా దౌరతనమువారికి ప్రజలు యిప్పుడు బుద్ధిపూర్వకంగా సహాయం చెయ్యడంలేదు. నిర్బంధంవల్లనే ధనమును వస్తువులును ప్రజలను దౌరతనంవారు బడయగలగుతున్నారు. ఈ సమయంలో మాత్రం కాంగ్రెసుకూ ముస్లింలీగుకూ లేశమైనా అభిప్రాయభేదంలేదు. భారతీయులు మనఃపూర్వకంగా సహాయంచేస్తున్నారనిదౌరతనంవారంటే ప్రపంచంలో వివేకంగలవారెవరూ కూడా నమ్మరు. కాంగ్రెసుకూ ముస్లింలీగుకూ సమాధానం కుదరకపోవడానికి దీనికేమీ సంబంధంలేదు. బ్రిటిషువారు భారతీయుల మనఃపూర్వకమైన సహాయమును బడయడం ముఖ్యతమమైన సమస్య.

దౌరతనంవారు తిరస్కరించడంతోనే విరమించగూడదు

కొందరు దౌరతనంవారికి కొన్ని సూచనలను చేస్తారు. వాటిని దౌరతనంవారంగీకరించకపోతే అది గొప్ప అవమానంగా భావించి వారంతటితోనే తమ ప్రయత్నమును విరమిస్తారు ఇది సరియైనపద్ధతి కాదు. ఇప్పుడు ఇండియాలో బ్రిటిషువారి నిరంకుశ పరిపాలన జరుగుతూవుంది. తనవాదం సరియైనదన్న నమ్మకం అహింసానిరతులకు వున్నయెడల యెంతటివారు దానిని నిరాకరించినంతమాత్రంచేత అతడు తన ప్రయత్నమును మానగూడదు. అహింసాసిద్ధాంత ప్రధాన సూత్రము మనకు గట్టినమ్మకం వున్నట్టయితే మనకు ముఖ్యముగా కావలసిన దానిని మనం స్పష్టముగా కోరవలెను. ఎన్నిసారులు ఆశాభంగము కలిగినా మనం మనప్రయత్నమును మానగూడదు.

దేశములో సంక్షోభం కలిగించగూడదు

కొంత మంది కావలెనని దేశంలో సంక్షోభమును కలిగిస్తూ వుంటారు. ఈ విషయములో సర్వశక్తులను వినియోగిస్తారు. సంక్షోభము కలగకుండా చేయడానికి యితరులు ప్రయత్నిస్తే వారిని ప్రతిఘటిస్తారు. అప్రయత్నంగా దేశములో సంక్షోభము కలిగితే మనము దానిని సెదురుకొనవలెనేగాని దేశంలో సంక్షోభమును కలిగించుటకు యెవరూ ప్రయత్నించగూడదు.

ఇదే అభిప్రాయభేదం. నాకూ గాంధిమహాత్మునకు కలిగిన అభిప్రాయభేదమిదే. ప్రత్యక్ష రాజకీయాలు గురించి నేనీసభలో మాట్లాడగూడదు. గనక ఇంతకంటే హెచ్చు వివరాలను నేను మీకు తెలుపగలిగి వుండలేదు. గాంధిమహాత్ముని అనుసరించేవారిలో నేను కేవలం అనామకుడనుగా వుండలేదు. గత 22 యేళ్లనుంచిన్నీ నేను మహాత్మునితో కలిసి పనిచేస్తూనే వున్నాను. తన సిద్ధాంతాలను పద్ధతులను మహాత్ముడు ఆచరణలో పెట్టడంలో నేను అత్యధికంగా తోడ్పడగలిగినందుకు నిజంగా నేను గర్వపడుతూనేవున్నాను"

మహాత్మునితో యెడబాటు

నాకు మహాత్మునకు అనేక సన్నిహిత సంబంధాలున్నాయి. గనక నేను మహాత్ముని అభిప్రాయముతో యేకీభవించలేక పోవడం నాకు గొప్ప సంతాపకారణమే. దీనివల్ల మేమిద్దరమూ విడిపోవడం నాకెంతమాత్రం యిష్టంలేదు గాని అది తప్పని సరిగా జరిగే యెడల వినమ్రతతోను భగవత్ప్రార్థనతోను దానికి అంగీకరించక తప్పదు.

డా॥ షాసులేమానుగారు తెలిపినసంగతులు

రెండేళ్లక్రితం అనగా 1939 లోనే యీ యుద్ధం ప్రారంభమయింది. ఆసంవత్సరం జరిగిన యీ విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభలో డా॥ షాసులేమానుగారు వుపన్యసిస్తూ యీలాగు చెప్పారు. ఇదివరకే గొప్పప్రళయం. అయితే యిది లోకానికి వుపకారం చెయ్యడానికే వచ్చింది. ఇటువైని ప్రపంచంలో బలవంతులు బలహీనులపైని అధికారం చెలాయించడం వుండకూడదు. ఒక జాతికంటె మరివకజాతి గొప్పదనే అహంభావం యేజాతికి వుండగూడదు. దురాశయే యుద్ధాలకు కారణం. యుద్ధాలు జరగకూడదు. దౌర్జన్యం వుండగూడదు" యుద్ధం ప్రారంభమయి రెండేళ్లయింది. ఈ యుద్ధం ముగిసిన తరువాత ప్రపంచస్థితి యేలావుంటుందో యీ రెండేళ్లలోను మనకు కలిగిన అనుభవంవల్ల మనం వూహించవచ్చును.

భావిస్థితి కూడ దుస్సహంగానే వుంటుంది

యుద్ధం ముగిసిన తరువాత ప్రపంచంలో చాలా దేశాలలో కాటకములు దారుణవ్యాధులు చాలా అధికంగా వుంటాయి పశుబలంతోకూడినపాలనాపద్ధతి యెతమాత్రం అంతరించదు. 1918 లో ముగిసిన యుద్ధంవల్ల అది యెలాగు అంతరించలేదో ఆలాగే యీ యుద్ధం ముగిసినతరువాతకూడా అది అంతరించదని స్పష్టంగా తెలుస్తూనేవుంది. స్వజాతి దురభిమానం కూడా యేరోవకరూపంలో వుండనే వుంటుంది దురాశ అంతరించదు. దానికి సంతృప్తిగాని ఆత్మనిగ్రహంగాని కలగవు. ప్రపంచంలో చాలా గొప్ప మార్పులు జరుగుతాయిగాని మానవ సంఘంయొక్క కష్టాలు తొలగిపోవు. ఈ యుద్ధం యెప్పుడు ముగుస్తుందో యిప్పుడెవరూ చెప్పలేరు. దీనివల్ల పశ్చిమ దేశాలవారికి తూర్పుదేశాలవారికి కూడా లేశమైన లాభంకలగదు. భారతదేశ స్వాతంత్ర్యానికి దీనివల్లనే నిరోధం కలిగింది. అహింసాసిద్ధాంతానికికూడా దీనివల్ల ప్రతిబంధకం కలిగింది' పరదేశాక్రమణ పక్షంవారివల్లనూ స్వదేశరక్షణ పక్షంవారివల్లనూకూడా చాలామంది సిద్ధాంతాలు అంతరించి పోతాయి.

త్వరలో స్వపరిపాలనం యేర్పడుట - యువజనుల కర్తవ్యం

నేను డిగ్రీలను బడసిన మీరు రాజకీయరంగంలో ప్రవేశించడానికిపూర్వమే ఇండియాలో యేదో వకవిధమైన స్వపరిపాలనం యేర్పడుతుంది మీతరంవారైన స్త్రీలూ పురుషులూ గట్టి ప్రయత్నంచేసి యిది పూర్ణస్వరాజ్యంగా మారేలాగు చెయ్యవలెను.

అహింసా సిద్ధాంతం

మీ తరంవారు అహింసా సిద్ధాంతమును పూర్తిగా అమలుజరపవలెను. ఇండియాకు స్వరాజ్యం రాగానే అహింసాసిద్ధాంతం నశించిపోదు. అటుతరువాతనే మీరు అహింసా సిద్ధాంతమును ప్రపంచమందంతటా వ్యాపింపచేయడానికి మీకు యెక్కువ శక్తుల్యాలకలుగుతాయి. భారతీయులసౌభ్యాభివృద్ధి అహింసా సిద్ధాంతం యొక్క అభివృద్ధిని బట్టే జరుగుతూవుంటుంది. ఇదే మీతరంవారి ముఖ్యకర్తవ్యం. ప్రాథమిక పాఠశాలలలో బిడ్డలను బెత్తాలతో కొట్టడంకూడా దౌర్జన్యమే. బడులలోను కుటుంబాలలోను, క్రిమినలు లానిబంధనల నమలుజరపడంలోను, పరిశ్రమాలయాలలోను, సాంఘికములకు జాతీయములకు సంబంధించిన దేనిలోను కూడా దౌర్జన్యం వుండగూడదు.

అయిక మత్యము

దేశంలోని ప్రజలందరు అయికమత్యమును కలిగివుండడానికి మీరు గట్టి ప్రయత్నమును చెయ్యవలెను. ఇండియా నాది అని ప్రతి భారతీయుడు కూడా మనఃపూర్వకంగా చెప్పగలిగివుండవలెనని సర్ సాగా వెంకటచెప్పారు. దానినే నేను మళ్లీ చెబుతున్నాను. ప్రజలలో ఐకమత్యము సామరస్యము లేకపోతే యేపనీ కూడా జరగదు. విరోధాలకు రాజకీయాలే ముఖ్యకారణమని సర్ వాల్టరు స్కాటు తన డయిరీలో వ్రాశాడు. అవి యితర విషయాలలోకి ప్రవేశించగూడదు.

ఆసియాలో ఫెడరేషను

ఇండియాకు మళ్లీ మహోన్నత దశకలగుతుంది. ఆసియా ఖండంలోని దేశాలన్నీ వకఫెడరేషనుగా యేర్పడతాయి. దీనికేమీ సందేహం లేదు. పరాధీనతవల్ల ప్రస్తుతం దేశంలో యేర్పడిన స్థితివల్ల మీరు హతాశులు కాగూడదు.

నైతికబలం-పశుబలం

నైతికబలముకే అధికమైన గౌరవం ప్రపంచంలో కలుగుతుంది గాని పశుబలానకు కలుగదు. అని హోల్డేనుప్రభువు ఎడింబరో కళాశాల విద్యార్థులసభలో చెప్పాడు. "18 6 లో నెపోలియన్ యుద్ధంలో నెపోలియను జర్మనీని జయించాడు. జర్మనీ పశుబలానికి లొంగిపోయిందిగాని అటు తరువాత జర్మనీలో చాలామంది తత్వవేత్తలు కవులు పుట్టారు. అంతకు పూర్వం 2000 యేళ్లనుంచి కూడా యిటువంటి వారెవరూ యే దేశంలోనుకూడా పుట్టలేదు. స్వాతంత్ర్యతత్వంపోయి సార్వజనిక లాభపరత్వం కలగవలెను. ఇదేనిజమైన స్వాతంత్ర్యం. జర్మనతత్వశాస్త్రులు మహోన్నత సత్యమును దేశీయుల కందరికీ బోధించారు. స్వార్థత్యాగం, మానవసేవ, వినమ్రత, వీటినిసరించి వారు బోధించారు. అందువల్ల క్రమంగా జర్మనీ దేశమందంతటా సక్రమపద్ధతి యేర్పడ్డది సర్వతోముఖమైన అభివృద్ధికలిగింది. నాయకులు క్రమపడి 60యేళ్లలో జర్మనీలో సమగ్రమైన విద్యావిధానము నేర్పరిచారు. జర్మనీమళ్లీ తలయెత్తింది. రెండవసారి 1914లో ప్రారంభమైన యుద్ధములో జర్మనీ పూర్తిగా వోడిపోయిందిగాని మరి 20 యేళ్లకు మళ్లీ విజృంభించింది. అని హోల్డేను ప్రభువు చెప్పాడు. గనక మన దేశానికి ప్రస్తుతం కలిగిన పరాధీనతవల్ల మనకు ఆశాభంగం కలగగూడదు.

సి. రాజగోపాలాచారిగారికి స్వాగతం

సి. రాజగోపాలాచారిగారు యీ వారళ పొద్దున్న లక్నోవచ్చారు. లక్నో విశ్వవిద్యాలయాధికారులు రైలు స్టేషనువద్ద వీరికిస్వాగతమిచ్చారు.

సత్యాగ్రహుల విడుదల

నేడు ముగ్గురే

మదరాసు, డిసెంబరు 13:—

మదరాసుప్రభుత్వంవారు నేడు ముగ్గురు సత్యాగ్రహులను విడుదల చేయుటకు ఉత్తరువు చేసిరి. వీరితో మొత్తం 102 యిప్పటికి విడుదలైరి. ఇ తరవరకు 300 మంది విషయం విచారించిరి. తక్కినవారినిగూర్చి యింకను విచారించుచున్నారు.

వేలూరు, డిశంబరు 11:—

పి. వి. భయంకరాచారిగారు, డిటినూ్యఅనారోగ్యముగ నున్నందున నేడు సాయంకాలం విడుదల చేయబడిరి. వీరు కడుపులో నొప్పిచే బాధపడుచున్నారు. పూచీకత్తు కోరితే యివ్వనిరాకరించిరి. వీరు 18 నెలలు జైళ్లలోనుండి 32 పౌనులు బరువు తగ్గిరి.

నేడు సాయంకాలం యీదినువ సత్యాగ్రహులు యీవూరు జయిలునుండి ప్రభుత్వ ఉత్తరువు ప్రకారం విడుదల చేయబడిరి:—

సుబ్బారావుగారు (మదనపల్లి) వై. సోమయ్యగారు, సూర్యబాబుగారు (చిత్తూరు) శ్రీమతి లీలావతి రామసుబ్బమ్మ (మదరాసు) శ్రీమతి శోలింగర్ (బెజవాడ) వి. లక్ష్మీనరసమ్మ (సదీనాపు) మరి 3.

వేలూరు జయిలులో యింక సత్యాగ్రహ ఖైదీలు లేరు. (ఎ. బి.)

మదరాసులో వర్షం

మదరాసు, డిశంబరు 12:—

చెన్నపురిలో ఒకవారంరోజులుగా వర్షం లేకుండాయుండి నిన్నరాత్రి మళ్లీ కొంత తుంపరలు పడసాగెను. నిన్నంతయు ఆకాశం మబ్బువేసియుండి అపుడపుడు కొంచం వర్షించెను. రాత్రి 9 గంటలమీద వర్షం బాగాపడుట ప్రారంభించి ఉదయం 4½ గంటలలోగా 44 సెంటు కురిసియుండెను. ఉదయం మొదలు అతిజోరుగా వాన మధ్యాహ్నం 2 గంటల వరకు పడుతూనేయుండి తరువాతి తెగెను. మూడు పదునలకంటె ఎక్కువ వర్షించియుండవచ్చును. జానతో సహా గాలికూడా వీచుచుండెను.

కడుపునొప్పి

క్షణకాలములో తొలగిపోవును

కడుపులోని జబ్బులవల్ల కలుగు నొప్పిని, దాని అవస్థను, సత్తువనిచ్చు ఆహారము లోపించి నిర్బలమైన దేహమును, మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు అతి స్వల్ప కాలములో చక్కబెట్టును. కడుపునొప్పులబాధను అనుభవించిన వేలకొద్ది ప్రజలు దీని సామర్థ్యమును రుజువుపరచినారు. మీ రెందుకు నేడే పరీక్షించ కూడదు!

జఠర రసవ్యాధులను, ప్రేసులలో తాగుమాదులను ఈపొడి శ్రేష్ఠమైనదని వేలకొలది డాక్టర్లు దీనిని శ్లాఘించినారు. అజీర్తికి, కడుపులో గాలిచేరిన, పిత్తము, అపాయకరమైన జఠర రససంబంధమైన పుండ్లు,మరియు విధమైన బాధలే గాని ఒక స్పూను పొడిచే గుణమునను మాట మరువకుడు. ఇది మంచి గుణమును చూపుటకు కారణము దీనిలోని లవణములు అధికముగా ఏర్పడిన పులుపును ప్రతిహతి చేయును. కడుపుయొక్క లోభాగమును మృదుపరచును. హానికరమైన చెడ్డ పదార్థమును బయటికి త్రోయును.



4 జపాను నైనికనావలు ముంచబడెను

సింగపూరు, డిసెంబరు 13:—

నేలపై గొంపోవు 4 జపాను నావలు తాయిలాండుకు దక్షిణంగా ఉన్న సముద్రంలో పటానీ సమీపంలో దన్నివారి జలాంతర్గామిచే ముంచబడెను. ఈ జలాంతర్గామి బ్రిటిషు నౌకాదళాధికారుల ఉత్తరువుల ప్రకారం పనిచేయుచున్నది. ఈ సైనిక నావ భద్రతగా ఉన్నది.

గత 12 గంటలలోను ఉత్తరమలయాలో నిపరిస్థితిలో మార్పు ఏమిన్నీ లేదు.

ఫిలిప్పయిను దీవులపై బాంబులు

మనిల్లా, డిశంబరు 13:—

ఫిలిప్పయిను దీవులలోని కొన్ని ఫీల్డు మీద జపాను విమానాలు శనివారంఉదయం బాంబులు వేసెను. నేలమీట జరిగిన పోరాటం మేమియూ లేదు అని జనరలు మాక్ఆర్థరు గారు ప్రకటించిరి.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.

సునాయాస పజిల్సు, నెం. 5, రాజమండ్రి.

ప్రైజులు గ్యారంటీ! (నమ్మకమయిన తెలుగు పజిలు సంస్థ ఇదియే) ప్రైజులు గ్యారంటీ!!

గవర్నమెంటు ఆఫీసర్లు, గొప్పవ్యాపారస్థులు, భూస్వాములు, లక్షాధికారులైన 14 మంది డైరెక్టర్లు, 250 మంది మెంబర్లయొక్క పరిశీలనయందు సాగుచున్న ఈపజిలు సంస్థలో ప్రథమ డైరెక్టరు శ్రీపాద కామేశ్వరరావుగారు (ద్రాక్షారామ).

1-వ నెంబరు పోటీలో గ్యారంటీ ప్రత్యేక బహుమానాల మొత్తం రు. 860 లకు రాయలీసైకిళ్లును
2-వ ,, ,, ,, ,, ,, ,, ,, 1,800 లకు రాయలీసైకిళ్లు, నగదును
3-వ ,, ,, ,, ,, ,, ,, ,, 5,280 లు నగదును
4-వ ,, ,, ,, ,, ,, ,, ,, 17,050 లు నగదును - ఇచ్చుచున్నాము. } ఇవ్వడమైనది.

ఈ 5-వ పజిలునకు 400 మందికి రు 100 చొప్పునను, 100 మందికి రు 50 ల చొప్పున ప్రత్యేక బహుమానాలు ఇవ్వబోవుచున్నాము. (వివరములకు మా పెద్ద ప్రైజులిస్టును చూడుడు.) వెంటనే మీ రునుముసు పంపుకొని ప్రైజును పొందుడు.

గనుక మీకు కావలసిన ప్రత్యేక బహుమానము 1-కి రు 100 లు కావలసియుంటే రు 65 లును
,, ,, ,, ,, 1-కి రు 50 లు ,, రు 35 లును
,, ,, ,, ,, 1-కి రు 25 లు ,, రు 20 లును } గెలిచినను, లేకున్నను గ్యారంటీగా ఇవ్వబడును.

తక్షణం ముందుగా మాకు పంపుకొని, మీస్థానమును రిజిష్టరు నేడే మాపద్ద చేసుకొనుడు. మీకు అచ్చుకూపన్లు పంపబడును. వాటిని పూరించి 26-12-41 తేదీలోపుగా మాకు పంపవలెను. 26-1-42 తేదీనుండి 5-వ పజిలు బహుమానాలివ్వబడును.

ప్రొప్రైటరు:—సునాయాస పజిల్సు, (నమ్మకమైన సంస్థ) (ఏ. పి.) రాజమండ్రి.